RNI NO. TELTEL/2021/81092
Published from Jagtial
Email: prajamantalu@gmail.com

# ప్రజా మంటలు

తెలంగాణ జాతీయ దినపత్రిక

సంపుటి (Volume) : 3 పేజీలు - 8
సంచిక (Issue) : 230 వెల - రూ 5:00
ఎడిటర్ : సిహెచ్.వి. ప్రభాకర్ రావు
prajamantalu.com

శనివారం
24, డిసెంబర్ 2022

Published From Jagithyal, Circulated to Jagtial, Jangaon,Jayashankar Bhoopalpally, Jogulamba Gadwal, Kamareddy, Karimnagar, Khammam, Komaram Bheem Asifabad, Mahabubabad, Mahabubnagar, Mancherial, Medak, Medchal, Nagarkurnool, Nalgonda, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla,Rangareddy, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal (Rural), Warangal (Urban), Yadadri Bhuvanagiri,

## పరుగులు తీస్తున్న బంగారం ధరలు

### పెళ్లిళ్ల సీజన్ ముగిసినా ఆగని పెరుగుదల



**న్యూఢిల్లీ,డిసెంబర్23(ప్రజామంటలు):** బంగారం, వెండి ధరల్లో ప్రతిరోజూ మార్పులు చేర్పులు సర్వసాధారణమే అయినా ధరలు విపరీతంగా పెరుగుతున్నాయి. మధ్యతరగతి వారికి అందకుండా పోతున్నాయి. పేదైతే ఇటువైపు చూడకుండా వన్‌గ్రామ్ గోల్డ్‌వైపు పరుగులు తీస్తున్నారు. మొన్నటి వరకూ కాస్త తగ్గిన బంగారం ధర.. మళ్లీ పెరగడం ఆరంభమైంది.

మిగతా... 2లో

## రైతులపై ప్రేమ ఉంటే.. ఢిల్లీలో ధర్నాచేయండి

### రైతు సంక్షేమాన్ని విస్మరించిన బిఆర్ఎస్ ప్రభుత్వం

### ధర్నాలపై మండిపడ్డ ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి

**హైదరాబాద్,డిసెంబర్23(ప్రజామంటలు):** సీఎం కేసీఆర్‌కు ప్రచార ఆర్భాటం తప్ప రైతులకు చేసిందేమిటని ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి ప్రశ్నించారు.



కేంద్రప్రభుత్వం పై నిరసన తెలపాలి అనుకుంటే బీఆర్ఎస్ లీడర్లు ఢిల్లీ వెళ్లి జంతర్ మంతర్ వద్ద ధర్నా చేయాలని ఆయన చెప్పారు. వ్యవసాయ రంగాన్ని నిజంగా అభివృద్ధి

మిగతా... 2లో

## బీఆర్ఎస్‌కు అండగా... రైతన్నలు నిలవాలి


- తెలంగాణలో మారిన వ్యవసాయ ముఖచిత్రం
- రైతుబంధు, రైతుబీమా, ఉచిత విద్యుత్ ఎక్కడా లేవు
- ప్రభుత్వ ప్రోత్సాహంతో తెలంగాణ ధాన్యాగారంగా మారింది
- అన్నధాన్యాలు పండించే దిశగా రైతాంగం కృషి
- రైతులతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించిన మంత్రి కెటిఆర్
- ఇకముందూ అండగా నిలవాలని అన్నదాతలకు వినతి

**హైదరాబాద్, డిసెంబర్23 ప్రజామంటలు:** జాతీయ రైతు దినోత్సవం సందర్భంగా లక్షన్నర మంది రైతులతో బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కేటీఆర్ సంభాషించారు. రాజన్న సిరిసిల్ల జిల్లాలోని రైతులతో టెలి కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడిన కేటీఆర్, రైతన్నల కోసం, వ్యవసాయరంగం బలోపేతం కోసం తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాలను వివరించి, అన్నదాతల కోసం పనిచేస్తున్న తమ ప్రభుత్వానికి ఎప్పటిలాగానే అండగా ఉండాలని విజ్ఞప్తి చేశారు. కేసీఆర్ పట్టుదల, చిత్తశుద్ధితో సమైక్య రాష్ట్రంలో దండుగలా ఉన్న వ్యవసాయం తెలంగాణలో పండగగా మారిందన్నారు. విద్యుత్, సాగునీటి సౌకర్యాలు మెరుగు పరచడంతో లక్షలాది అదనపు ఎకరాలు సాగులోకి వచ్చి తాగు, సాగునీటికి కొరత లేకుండా కడుపునిండా నీళ్లు దొరుకుతున్నాయ న్నారు కేటీఆర్. 2014లో 68 లక్షల మెట్రిక్ టన్ను లుగా ఉన్న తిండి గింజల ఉత్పత్తి



ఇవాళ రికార్డ్ స్థాయిలో మూడున్నర కోట్ల మెట్రిక్ టన్నులకు పెరిగిందన్నారు. కేసీఆర్ నాయకత్వంలోని రైతు సర్కార్ కే ఈ ఘనత సాధ్యమైందన్నారు. పండించిన ధాన్యాన్ని కొనమని కేంద్రం మొండికేస్తే వేలాది కోట్ల రూపాయలతో పండిన ప్రతీ గింజను కొన్న రైతు పక్షపాతి ప్రభుత్వం తమదని కేటీఆర్ తెలిపారు.రైతులతో మాట్లాడిన సందర్భంగా తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన అనేక వ్యవసాయ కార్యక్రమాల గురించి కేటీఆర్ వివరించారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా రైతన్నల సంక్షేమం, వ్యవసాయ రంగ అభివృద్ధి కోసం వినూత్నమైన కార్యక్రమాలను ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో తీసుకువచ్చా మన్నారు. ఎద్దు ఏడ్చిన ఎవుసం, రైతు ఏడ్చిన రాజ్యం బాగుపడదని నమ్మే కేసీఆర్ దేశ చరిత్రలో ఏ రాజకీయ నాయకుడు ఊహించేందుకు కూడా సాహసించని రైతుబంధు కార్యక్రమాన్ని ప్రారంభించారని చెప్పారు. రైతుబంధుతో అన్నదాతకు ఆత్మబంధువుగా నిలుస్తూ ఎకరానికి ఏడాదికి రూ.10 వేల చొప్పున తెలంగాణ ప్రభుత్వం పెట్టుబడి

మిగతా... 2లో



## జగిత్యాల జిల్లా యువకుడిని వరించిన అదృష్టం

- ఉపాధికోసం దుబాయ్ వెళ్ళిన తుంగుర్ యువకుడు
- అక్కడ ఎమిరేట్స్ డ్రాలో 30 కోట్లు గెలుపు

**జగిత్యాల డిసెంబర్ 23 (ప్రజా మంటలు):** ఉన్న ఊరిలో ఉపాధి లేక దుబాయ్ వెళ్ళిన ఆ యువకుడిని అదృష్టం వరించింది. ఒకటి కాదు రెండు కాదు ఏకంగా రాత్రికి రాత్రి 30 కోట్లకు యజమానిని చేసింది. బీర్పూర్ మండలం తుంగుర్‌కు చెందిన ఓగుల దేవరాజం- ప్రమీలల కుమారుడు అజయ్ బతుకుదెరువు కోసం ఇటీవల దుబాయ్‌కి వలస వెళ్ళాడు. అక్కడ డ్రైవర్‌గా విధుల్లో చేరాడు. దుబాయ్‌లో అక్కడి 15 ధీరమ్స్ డబ్బులతో ఎమిరేట్స్ డ్రాలో పెట్టుబడి పెట్టి నంబర్ తీసుకున్నాడు. డ్రాలో అదఅష్టం తననే వరించిందన్న విషయం తెలుసుకున్న అజయ్ స్వగ్రామంలో కుటుంబ సభ్యులకు ఫోన్ చేసి సమాచారం ఇచ్చాడు. అజయ్‌కి 30 కోట్లు డ్రా గెలుచుకోవడం పట్ల అతని బంధువులు, మిత్రులు, గ్రామస్థులు సంతోషం వెలిబుచ్చారు.



## ఆరు రోజుల ముందే ముగింపు

### వాయిదాపడ్డ పార్లమెంట్ సమావేశాలు

**న్యూఢిల్లీ,డిసెంబర్23(ప్రజామంటలు):** పార్లమెంటు శీతాకాల సమావేశాలు శుక్రవారంతో ముగిశాయి. షెడ్యూల్ కన్నా ఆరు రోజుల ముందే ఉభయ సభలు వాయిదా పడ్డాయి. ఈసారి మొత్తం 13 రోజుల పాటు సభ కొనసాగగా... 97 శాతం మెరుగైన పనితీరు సాధించినట్లు లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా తన ముగింపు ప్రసంగంలో వెల్లడించారు. శీతాకాల సమావేశాల్లో భాగంగా మొత్తం

మిగతా... 2లో

## రైతులంటే బీజేపీకి ఎందుకంత వివక్ష..?

### రైతులకు మేలు చేయడానికి మనసు రాని బిజేపి కేంద్ర ప్రభుత్వం

### రైతు కల్లాలు కడితే ఎందుకు కడుపుమంట? రైతునాయకుల ప్రశ్న

### కేంద్ర ప్రభుత్వ వైఖరికి నీరసనగా భా.రా.స. ధర్నా

**జగిత్యాల డిసెంబర్ 23 (ప్రజా మంటలు):** తెలంగాణ రాష్ట్రంలో రైతుల కష్టాలు చూడలేక, పంటలు ఎండాపోసుకోవడానికి వీలుగా గ్రామాలలో రైతు కల్లాలు కడితే అలా కట్టడానికి వీలులేదని, దానికై ఉపయోగించుకొన్న ఉపాధి హామీ నిధులను 150 కోట్ల మేర వెనిక్కి ఇవ్వాలని కేంద్రంలోని బిజేపి ప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వానికి నోటీస్ ఇవ్వడం అంటే రాష్ట్రంలోని రైతులపట్ల సవతి ప్రేయమను ప్రదర్శించడమే నాని భారతీయ రాష్ట్ర సమితి నాయకులు విమర్శించారు. రాష్ట్ర నాయకుల ఆదేశాల మేరకు జిల్లా కలెక్టరేట్ ముందు భా. రా. స. జిల్లా అధ్యక్షులు కల్వకుంట్ల విద్యాసాగర్ రావు ఆధ్వర్యంలో ధర్నా చేశారు.

మిగతా... 2లో





## రాహుల్‌కు భయపడే కరోనా రూల్స్

### పార్లమెంట్‌ను ముందే ముగించారు

### పిసిసి చీఫ్ రేవంత్‌రెడ్డి విమర్శలు

**న్యూఢిల్లీ,డిసెంబర్23(ప్రజామంటలు):** ఇక ఇంటింటికి వెళ్లి కేంద్ర ప్రజా వ్యతిరేక నిర్ణయాలపై ప్రజలకు వివరిస్తామని పిసిసి చీఫ్ రేవంత్‌రెడ్డి అన్నారు. ఢిల్లీలో మల్లిఖార్జున ఖర్గే అధ్యక్షతన జరిగిన కాంగ్రెస్ నేతల సమావేశం ముగిసింది. తాజా రాజకీయ పరిస్థితులు, పార్టీ బలోపేతం పై సుదీర్ఘంగా చర్చించారు. ఆయా రాష్ట్రాల్లో చేపట్టాల్సిన కార్యక్రమాలపై ఖర్గే దిశానిర్దేశం చేశారని టీపీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి చెప్పారు. రాహుల్ గాంధీ భారత్ జోడో యాత్రను అడ్డుకోవడానికే కరోనా రూల్స్ పెట్టారని కేంద్రంపై మండిపడ్డారు. పార్లమెంట్ లో కరోనా రూల్స్ ఎందుకు అమలు చేయలేదన్నారు. ఢిల్లీలో రాహుల్ జోడో యాత్రను అడ్డుకునేందుకు ప్రధాని మోడీ కుట్ర పన్నారని రేవంత్ ఆరోపించారు. రాహుల్ యాత్రను చూసి మోడీ భయపడుతున్నారని విమర్శించారు. రాహుల్ పార్లమెంట్‌కు వచ్చి.. జోడో

మిగతా... 2లో

## 2వేలకు పైగా విమాన సర్వీసులు రద్దు

### అమెరికాలో పలుచోట్ల హిమపాతం


**వాషింగ్టన్,డిసెంబర్23(వెలుతురు):** క్రిస్మస్ సెలవులకు ముందు, భారీగా మంచు కురుస్తుండటంతో గురువారం సుమారు రెండు వేలకు పైగా విమాన



సర్వీసులు రద్దయ్యాయి. న్యూయార్క్‌తో పాటు పలు రాష్ట్రాల్లో భారీగా మంచు పడుతుంది. పశ్చిమ న్యూయార్క్‌లో దీని ప్రభావం అధికంగా కనిపిస్తుంది. కొన్నిచోట్ల ఆరు అడుగులకు పైగా మంచు పేరుకు పోయింది. చాలా ప్రాంతాల్లో రహదారులన్ని మంచుతో నిండిపోయాయి. భారీగా మంచు కురుస్తుండటంతోపాటు ఉష్ణోగ్రతలు మైనస్‌లోకి పడి పోవడంతో దేశ వ్యాప్తంగా 2270కి పైగా విమానాలు రద్దయ్యాయి. దీంతో గురువారం సాయంత్రం 6 గంటల వరకు 2,270 విమానాలను ఆయా విమానయాన సంస్థలు

మిగతా... 2లో

## ప్రజానాడి






## అలనాటి నటుడు కైకాల కన్నుమూత

### తెలుగు చిత్రసీమలో వరుస విషాదలు

### నవరసనట సార్వభౌముడి మృతికి పలువురు దిగ్భ్రాంతి

### నివాళి అర్పించిన సినీ, రాజకీయ ప్రముఖులు

**హైదరాబాద్,డిసెంబర్23(ప్రజామంటలు):** తెలుగు చిత్రసీమను వరుస విషాదాలు వెన్నాడుతున్నాయి. ఇటీవల అలనాటి

మిగతా... 2లో





## టిఆర్ఎస్‌ను బిఆర్ఎస్‌గా గుర్తించండి

### లోక్‌సభ,రాజ్యసభకు ఎంపిల వినతి


**న్యూఢిల్లీ,డిసెంబర్23(ప్రజామంటలు):** తెలంగాణ రాష్ట్ర సమితి(టీఆర్ఎస్) పార్టీ.. భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్)గా పేరు మార్చుకున్న

మిగతా... 2లో

## గీత దాటితే వేటు తప్పదు

- ఎంతటి వారినైనా ఉపేక్షించబోం
- అంతర్గతంగానే సమస్యలు చర్చించుకోవాలి
- రచ్చకెక్కి బజారున పడితే ఊరుకోం
- కలసి పోరాడితేనే అధికారంలోకి వస్తాం
- కాంగ్రెస్ నేత దిగ్విజయ్ సింగ్ హెచ్చరిక

**హైదరాబాద్, డిసెంబర్23 (ప్రజామంటలు):** తెలంగాణ కాంగ్రెస్ నేతలు విభేధాలు పక్కన పెట్టాలని ఆ పార్టీ సీనియర్ నేత దిగ్విజయ్ సింగ్ సూచించారు. పార్టీ గీత దాటితే ఎంతటి వారినైనా ఉపేక్షించేది



మిగతా... 2లో

## కరోనా బూస్టర్ డోస్‌గా నాసిల్ డ్రాప్స్

### భారత్ బయోటెక్ వ్యాక్సిన్‌కు అనుమతి

**న్యూఢిల్లీ,డిసెంబర్23(ప్రజామంటలు):** దేశంలో మరో కరోనా వ్యాక్సిన్ అందుబాటులోకి రానుంది. భారత్ బయోటెక్ తయారు చేసిన..

మిగతా... 2లో






## సిక్కింలో ఘోర ప్రమాదం

### లోయలో పడ్డ ఆర్మీ ట్రక్కు: 16మంది జవాన్లు మృతి

**గ్యాంగ్‌టక్,డిసెంబర్23(ప్రజామంటలు):** సిక్కింలో ఘోర ప్రమాదం జరిగింది. ఆర్మీ జవాన్లతో వెళ్తున్న ట్రక్ లోయలో పడింది. ఈ ఘటనలో16 మంది జవాన్లు మృతి చెందగా నలుగురు తీవ్రంగా గాయపడ్డారు. గాయపడిన జవాన్లను హెలికాప్టర్‌లో ఆస్పత్రికి తరలించారు. ట్రక్కు మలుపుతిరుగుతున్న సమయంలో స్కిడ్ కావడంతో ప్రమాదం జరిగిందని ఆర్మీ ప్రకటించింది. సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. సిక్కిం ఘటనపై స్పందించిన రక్షణ మంత్రి రాజ్ నాథ్ సింగ్ జవాన్ల మృతి తీవ్రంగా కలిచివేసిందని అన్నారు.జవాన్ల సేవలు, అంకితభావానికి జాతియావత్తు ఎల్లప్పుడూ రుణపడి ఉంటుందని చెప్పారు. మృతి చెందిన జవాన్ల కుటుంబాలకు సంతాపం తెలిపిన రాజ్‌నాథ్ గాయపడిన వారు వీలైనంతత్వరగా కోలుకోవాలని ప్రార్థించారు.

# అలనాటి నటుడు కైకాల కన్నుమూత

(మొదటి పేజీ తరువాయి)

నటులు కృష్ణంరాజు, కృష్ణ మరణించగా తాజాగా సీనియర్ నటుడు కైకాల సత్యనారాయణ కన్నుమూశారు. దిగ్గజ నటుడు దివికెగిశారు. పాత్రేదైనా పరకాయ ప్రవేశం చేసి నటించే కైకాల సత్యనారాయణ కన్నుమూశారు. గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన హైదరాబాద్ ఫిలింనగర్‌లోని తన నివాసంలో శుక్రవారం ఉదయం 4 గంటలకు తుదిశ్వాస విడిచారు. కైకాల మృతిపట్ల పలువురు రాజకీయ నాయకులు, సినీ ప్రముఖులు దిగ్భ్రాంతి వ్యక్తంచేశారు. అభిమానుల సందర్శనార్థం ఫిల్మ్‌నగర్‌కు ఆయన భౌతికకాయం తరలించనున్నారు. శనివారం మహాప్రస్థానంలో అంత్యక్రియలు నిర్వహించనున్నారు. 60 ఏండ్లపాటు చిత్రపరిశ్రమకు సేవలందించిన కైకాల.. 1935, జులై 25న కృష్ణా జిల్లా కౌతవరంలో జన్మించారు. మొత్తం 777 సినిమాల్లో నటించారు. యమధర్మరాజు, దుర్యోధనుడు, దుశ్శాసనుడు, కర్ణుడు, భరతుడు, రావణాసురుడు, ఘటోత్కచుడి ప్రాత్రల్లో మెప్పించారు. ఒక దశలో సీనియర్ ఎన్టీఆర్ తర్వాత పౌరానిక చిత్రాల్లో రాణించిన ఏకైక నటుడిగా గుర్తింపు పొందారు. హీరో, విలన్, కమెడియన్, క్యారెక్టర్ ఆర్టిస్ట్‌గా ఆయన అన్నివర్గాల ప్రేక్షకుల హృదాయలను గెలుచుకున్నారు. చివరిసారిగా బాలకృష్ణ హీరోగా నటించిన ఎన్టీఆర్ జీవిత చరిత్ర 'మహానటుడు' చిత్రంలో వెండితెరపై కనిపించారు. 1994లో బంగారు కుటుంబం చిత్రంలో అద్భుతనటనకుగాను కైకాలకు నంది పురస్కారం లభించింది. 2011లో రఘుపతి వెంకయ్య పురస్కారం అందుకున్నారు. 1996లో మచిలీపట్నం ఎంపీగా గెలుపొందారు. పౌరాణికం.. సాంఘిక, చారిత్రక, జానపద చిత్రాలకు తన నటనతో వన్నె తెచ్చారు. ఎన్నో పాత్రలకు ప్రాణం పోశారు. నవరసాల్ని పలికించగల అద్భుత నటుడు కైకాల సత్యనారాయణ. ఎన్టీఆర్ తర్వాత పౌరాణిక పాత్రలను పోషించగల నటుడు ఎవరైనా ఉన్నారంటే అది కైకాలే. ముఖ్యంగా టాలీవుడ్ ప్రేక్షకులకు కైకాల యముడిగా సుపరిచితులు.గతేడాది కోవిడ్ బారిన పడిన తర్వాత..కైకాల అనారోగ్యానికి గురైనట్లు తమ్ముడు కైకాల నాగేశ్వర రావు చెప్పారు. కైకాల కుమార్తె చెన్నైలో ఉందని..ఆమె రావాల్సి ఉందన్నారు. ప్రముఖ నటుడు కైకాల సత్యనారాయణ మృతి పట్ల ముఖ్యమంత్రి కె. చంద్ర శేఖర్ రావు సంతాపం ప్రకటించారు. చలన చిత్ర రంగంలో తొలితరం నటుడిగా పలు విభిన్నమైన పాత్రలను పోషిస్తూ తన వైవిధ్యమైన నటన ద్వారా మూడు తరాల తెలుగు ప్రేక్షకుల అభిమానాన్ని పొందారని సీఎం గుర్తు చేసుకున్నారు. కైకాల సత్యనారాయణ మరణం తెలుగు చలన చిత్ర రంగానికి తీరని లోటని సీఎం కేసీఆర్ విచారం వ్యక్తం చేశారు.వారి కుటుంబ సభ్యులకు సీఎం కేసిఆర్ తన ప్రగాఢ సంతాపాన్ని తెలిపారు'. కైకాల సత్యనారాయణ మృతికి సినీ ప్రముఖులునివాళులు అర్పించారు. సినీ కళామతల్లి ముద్దు బిడ్డ మరణం తీరని లోటని చిరంజీవి అన్నారు. కైకాల నటించిన వైవిధ్యమైన పాత్రలను ప్రేక్షకులు మర్చిపోలేరని ట్వీట్ చేశారు. తెలుగు సినీ ఇండస్ట్రీ గొప్ప నటుడ్ని కోల్పోయిందని బాలకృష్ణ చెప్పారు. సినీ, ప్రజా జీవితంలో కైకాల అందించిన సేవలు మరువలేనివన్నారు. ఇండియన్ సినిమా ఇండస్ట్రీలో గొప్ప నటుడని సినీ నటులు కొనియాడారు. గుడివాడ కాలేజీలో ఆయన గ్రాడ్యుయేషన్ పూర్తి చేశారు. నటనపై ఉన్న ఆసక్తితో కాలేజీ రోజుల్లోనే ఆయన ఎన్నో ప్రదర్శనలు ఇచ్చారు. సత్యనారాయణలోని ప్రతిభను గుర్తించిన ప్రముఖ నిర్మాత డీఎల్ నారాయణ 'సిపాయి కూతురు' సినిమాలో సత్యనారాయణకు అవకాశం ఇచ్చారు.

. పౌరాణికం, జానపదం, కమర్షియల్.. ఇలా ఎన్నో చిత్రాల్లో హీరో, విలన్‌గా అలరించారు. ఎన్టీఆర్, ఏఎన్నార్, కృష్ణ, శోభన్‌బాబుతో పాటు చిరంజీవి, బాలకృష్ణ, నాగార్జున, వెంకటేశ్ తదితరుల చిత్రాల్లోనూ కీలక పాత్రల్లో సత్యనారాయణ నటించారు. ఎస్వీఆర్ తరవాత క్యారెక్టర్ ఆర్టిస్టుగా అంత పేరు ప్రఖ్యాతులు తెచ్చుకొన్న నటుడు కైకాల సత్యనారాయణనే. దాదాపుగా 60 ఏళ్ల నటన ప్రస్థానం కైకాలది. ఈ ప్రయాణంలో 777 చిత్రాల్లో నటించారు. రాజకీయాలలోనూ కైకాల తనదైన ముద్ర వేశారు. 1996లో మచిలీపట్నం నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ నుంచి లోక్ సభకు ఎన్నికయ్యారు. ఆ తరవాత.. రాజకీయాలకు దూరంగా ఉన్నారు.

## చిత్రసీమలో కైకాలది ప్రత్యేక స్థానం

### నివాళి అర్పించి కుటుంబ సభ్యులను ఓదార్చిన కెసిఆర్

హైదరాబాద్,డిసెంబర్23: తెలుగు చలనచిత్ర పరిశ్రమలో తనకంటూ ప్రత్యేక గుర్తింపు సంపాదించుకున్న కైకాల



సత్యనారాయణకు సిఎం కెసిఆర్ ఘనంగా నివాళి అర్పించారు. శుక్రవారం తెల్లవారుజామున ఆయన కన్నుమూసిన సంగతి తెలిసిందే. ఈ సందర్భంగా కైకాల సత్యనారాయణ పార్థివదేహానికి సీఎం కేసీఆర్ నివాళులర్పించారు. ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపి, ఓదార్చారు. నివాళులర్పించిన అనంతరం కేసీఆర్ మీడియాతో మాట్లాడారు. సినీనటులు కైకాల సత్యనారాయణ చాలా విలక్షణమైనటువంటి నటుడు. హీరోకున్న గ్లామర్ సత్యనారాయణకు ఉంది. ఏ పాత్ర ఇచ్చిన కూడా సజీవంగా జీవిస్తూ నటించి అద్భుతమైన పేరు తెచ్చుకున్నారు. కైకాల ఎంపీగా పని చేసిన కాలంతో ఆయనతో కొన్ని అనుభావాలు కూడా పంచుకున్నాం. కొంతకాలం మేమంతా కలిసి కూడా పని చేశాం. తెలుగు చలనచిత్ర పరిశ్రమ సీనియర్ నటుడిని కోల్పోవడం చాలా బాధాకరం. సత్యనారాయణ లోటును ఎవరూ కూడా పూడ్చలేరు. ఆయనకు సమానమైన నటులు కూడా ఇప్పుడు లేరు. ఆయన పోషించిన పాత్రలు అద్భుతం అంటూ కేసీఆర్ పేర్కొన్నారు.

## సర్వమాతాల సంక్షేమమే
# తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయం

**- జిల్లా జడ్పీ చైర్ పర్సన్ దావ వసంత సురేష్**

ధర్మపురి దిశసేమబర్ 23 (ప్రజా మంటలు): రాజరంపల్లే లో జరిగిన ధర్మపురి నియోజవర్గ స్థాయి క్రిస్మస్ వేడుకల్లో ముఖ్యఅతిథిగా పాల్గన్న జిల్లా జడ్పీ చైర్పర్సన్ దావ వసంత సురేష్, కలెక్టర్ రవి నాయక్ లు కేక్ ను కట్ చేసి క్రైస్తవులందరికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ., తెలంగాణలోని అన్ని సామాజిక వర్గాలకు సీఎం కేసీఆర్ సమన్యాయం చేస్తున్నారని ప్రతి ఒక్క మతాన్ని గౌరవిస్తూన్నారని అన్నారు. సహనం, శాంతి, దయ వంటి ప్రేమ మార్గాలను చూపిన క్రీస్తు జీవితం అందరికీ ఆదర్శమన్నారు. ఆయన చూపిన బాటలో తోటివారిపట్ల ప్రేమతో జీవించాలని సూచించారు. సీఎం కేసీఆర్ రాష్ట్రంలో రెండు లక్షల మంది పేద క్రైస్తవులకు బట్టలు పంపిణీ చేస్తున్నారని, అందరూ సంతోషంగా క్రిస్మస్ వేడుకలు జరుపుకోవాలని శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో డీసీఎంఎస్ చైర్మన్ శ్రీకాంత్ రెడ్డి జెడ్పీటీసీ సభ్యులు సుధారాణి,అరుణ,ఎంపీపీలు శోబా రాణి, చిట్టి బాబు, వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మెన్ కిషన్ రెడ్డి, పార్టీ అధ్యక్షులు జగన్, రాజారాం పల్లే సర్పంచ్ శేకర్, క్రిస్మస్ ఆర్గనైజింగ్ కమిటీ చైర్మన్ సుధాకర్, జిల్లా సంక్షేమ శాఖ అధికారి డా. నరేశ్, నియోజకవర్గ పాస్టర్లు క్రైస్తవ సోదరులు ప్రజాప్రతినిధులు అధికారులు తదితరులు పాల్గన్నారు.



## రైతులంటే బీజేపీకి
# ఎందుకంత వివక్ష..?

(మొదటి పేజీ తరువాయి)

కల్వకుంట్ల విద్యాసాగర్ రావు మాట్లాడుతూ, పనికిరాని పనులతో నిధులు వృధా చేయకుండా, గ్రామాలలో పజలకు, రైతులకు ఉపయోగపడే పనులను చేపడుతూ, ధీర్ఘకాలీక ప్రయోజనాలనే లక్ష్యంగా పని చేస్తున్న భారాస ప్రభుత్వన్ని, కెసిఆర్‌ను అప్రతిష్టపాలు చేయడానికి, దేశంలోని ఇతర రాష్ట్రల ప్రజల దృష్టిని మరరాల్చడానికే కేంద్రంలోని బిజేపి



ప్రభుత్వం ఉపాధి హామీ నిధుల దారిమాళింపు అనే నాటకం ఆడుతుందని విమర్శించారు. కేంద్ర ప్రభుత్వం తిరిగి ఇవ్వమంటే ఇవ్వడానికి 150 కోట్లు, తెలంగాణ ప్రజలకు ఏమంత పెద్ద మొత్తం కాదని, కానీ ప్రజా సంక్షేమ కార్యక్రమాలకు ఉపయోగించిన నిధులు ఇలా తిరిగి ఇవ్వాలనే తప్పుడు నిర్ణయాలు మంచి సాంప్రదాయం కాదని ఆయన అన్నారు.

జగిత్యాల శాసన సభ్యులు డా.సంజయ కుమార్ మాట్లాడుతూ, దేశంలో ఎక్కడా లేని విధంగా తెలంగాణలో రైతులకు ఎన్నో సౌకర్యాలు కల్పిస్తున్న కెసిఆర్ పథకాలను చూసి కన్ను కుట్టి, రైతులకు లాభం చేయకుండా ఉండాలనే దురుద్దేశ్యంతోనే కేంద్రం ఉపాధి హామీ నిధులను వెనిక్కి ఇవ్వాలని కోరుతుందని అన్నారు. ఇప్పటి ప్రభుత్వం రైతు రాజ్యమే అన్న నినాదంతో ముందుకు వెళుతున్న కెసిఆర్‌ను దేశమంతా తిరగకుండా ఆపాలనే బిజేపి ప్రభుత్వం అనేక అడ్డంకులు సృష్టిస్తుందని అయినా, రైతులకు మేలు చేసే ఏ పనిని కెసిఆర్ అపడాని, ఆయన నాయకత్వంలో దేశంలో కొత్త ప్రభుత్వ ఏర్పడక తప్పదని అన్నారు.

జిల్లాపరిషత్ చైర్పర్సన్ దావ వసంత సురేష్ మాట్లాడుతూ, దేశంలోని అన్నీ ప్రాంతాల రైతులను ఇబ్బందుల్లోకి నెత్తుతున్న బీజేపీ ప్రభుత్వం తెలంగాణ పథకాలు చూసి ఈర్శ్యతోనే ఇలాంటి తప్పుడు విధానాలు అవలంభిస్తుందని, దేశంలోని రైతులందరు కెసిఆర్ వైపే చూస్తున్నారాని, ఈరోజు ధర్నాతో తెలంగాణలో భారాస బలం ఏమిటో కేంద్రానికి తెలిసి వస్తుందని అన్నారు. ధర్నాలో రైతు సమితి అధ్యక్షులు వెంకట రావు, మార్కెట్ కమిటీ అధ్యక్షులు శ్రీకాంత్ రెడ్డి, రాయికల్ మున్సిపల్ చైర్మన్ మొర హంమాండ్లు, మల్యాల సర్పంచ్ మిట్టపల్లి సుదర్శన్, మార్కఫెడ్ మాజీ ఛైర్మన్ లోక బాపురెడ్డి, జెడ్పీ వైస్ ఛైర్మన్ హరిచరణ్ రావు తదితరులు పాల్గన్నారు. జిల్లాలోని 18 మండళాలలోని రైతు నాయకులు భారీ సంఖ్యలో తరలి వచ్చారు. ధర్నా తరువాత నిరసన తెలువుతూ విజ్ఞాపన పత్రాన్ని కలెక్టర్ కార్యాలయంలోని అధికారులకు విద్యాసాగర్ రావొ, సంజయ్ కుమార్ నాయకత్వంలో అందజేశారు.

## 2వేలకు పైగా
# విమాన సర్వీసులు రద్దు

(మొదటి పేజీ తరువాయి)

రద్దు చేశాయి. ప్రతికూల వాతావరణం నేపథ్యంలో ముందస్తుగా శుక్రవారం సుమారు 1,000 విమాన సర్వీసులు రద్దయ్యాయి. శనివారం మరో 85 విమానాలను రద్దు చేశారు. కాగా, గురువారం 7400కు పైగా విమానాలు ఆలస్యంగా నడిచాయని అధికారులు తెలిపారు. వాటిలో అత్యధికంగా చికాగో, డెన్వర్ నుంచి వచ్చి, పోయే విమానాలే పావు వంతు ఉన్నాయి. అమెరికాలో ఎక్కువగా ఈ రెండు విమానాశ్రయాల నుంచే ప్రజలు రాకపోకలు సాగిస్తూ ఉంటారు. ఇక చికాగోలో మూడు గంటల పాటు విమానాలు ఆలస్యంగా నడుస్తున్నాయని ఫెడరల్ ఏవియేషన్ అడ్మినిస్ట్రేషన్ అధికారులు తెలిపారు. గురువారం సాయంత్రం నుంచి మంచు ఏకధాటిగా కురుస్తుంది. ఓ'హేర్ వద్ద ఉష్ణోగ్రతలు సాయంత్రం 5 గంటల ప్రాంతంలో 9 డిగ్రీల ఫారెన్‌హీట్ (-13 సెల్సియస్)కి పడిపోయాయి. దీంతో ప్రజలు ఇళ్లకే పరిమితం అయ్యారు. ఆరు అడుగుల మేర మంచు పేరుకుపోవడంతో రహదారులన్ని మూతపడ్డాయి. దీంతో వాహనాల డ్రైవింగ్‌ను అధికారులు నిషేధించారు. చాలా విమానాలు రద్దయ్యాయి. చాలా ప్రాంతాల్లో కూరుకుపోయిన వాహనాలను బయటకు తీయడానికి రెస్క్యూ బృందాలు తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నాయి.

## ఆరు రోజుల ముందే
# ముగింపు

(మొదటి పేజీ తరువాయి)

13 బిల్లులు ఆమోదం పొందాయని చెప్పారు. డిసెంబర్ 7న ప్రారంభమైన పార్లమెంటు శీతాకాల సమావేశాలను డిసెంబర్ 29వరకు కొనసాగించాలని షెడ్యూల్‌లో ప్రకటించారు. అయితే, పండుగలు, నూతన సంవత్సర వేడుకల దృష్ట్యా సమావేశాలను త్వరగా ముగించాలని సభ్యుల నుండి ప్రభుత్వానికి, ఉభయ సభల ప్రిసైడింగ్ అధికారులకు విజ్ఞప్తులు వచ్చాయి. చైనా సరిహద్దు వివాదంపై ప్రతిపక్షాలు ఆందోళన చేపట్టడంతో ప్రిసైడింగ్ అధికారులు తిరస్కరించారు. దీంతో సభ ఆరు రోజుల ముందే వాయిదా పడింది. శుక్రవారం చివరి సెషన్‌కు ప్రధాని మోడీ, కాంగ్రెస్ పార్టీ పార్లమెంటరీ చైర్‌పర్సన్ సోనియా గాంధీ, రాజ్యసభ ప్రతిపక్ష సభ్యులు మల్లికార్జున్ ఖర్గే, కేంద్ర మంత్రులు రాజ్‌నాథ్ సింగ్, పీయూష్ గోయల్‌లు హాజరయ్యారు. రాజ్యసభ 102 శాతం పనితీరు సాధించిందని చైర్మన్ జగ్‌దీప్ ధన్‌ఖర్ వెల్లడించారు. 13 రోజులపాటు కొనసాగిన ఈ సమావేశాల్లో 64 గంటల 50నిమిషాలు సభ సాగిందన్నారు. ఆగస్ట్ 10న ధన్‌ఖర్ ఉప రాష్ట్రపతిగా ఎన్నికైన అనంతరం ఆయన చైర్మన్‌గా వ్యవహరించిన మొదటి సమవేశాలు.

# రైతులపై ప్రేమ ఉంటే.. ఢిల్లీలో ధర్నాచేయండి

(మొదటి పేజీ తరువాయి)

చేయాలనుకుంటే ఉమ్మడి రాష్ట్రంలో ఇచ్చిన రైతాంగానికి రాయితీలు పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. రైతు బంధు నెపంతో పంట రుణాలు, దీర్ఘకాలిక రుణాల వడ్డీ మాఫీ, విత్తన రాయితీలు, వ్యవసాయ యాంత్రీకరణలు ఎక్కడ పోయాయని ప్రశ్నించారు. నిరుపేదలకు ఉపాధి కల్పించడానికి అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్ఆర్ఈజీఎస్ ప్రారంభించిందని గుర్తుచేశారు. రైతులకు కాంగ్రెస్ హయంలో 9 గంటల పాటు ఉచితంగా కరెంట్ ఇస్తే.. టీఆర్ఎస్ హయాంలో కరెంట్ పై కోతలు విధిస్తోందని జీవన్ రెడ్డి విమర్శించారు. విద్యుత్ కొనుగోళ్ల మీద తెలంగాణ ప్రభుత్వం 30 వేల కోట్లు నష్టపోయిందని ఆయన చెప్పారు. రాజకీయ కాంక్షతో సీమాంధ్ర మెప్పు పొందేందుకు కృష్ణా నది జలాల దోపిడీకి కారణమయ్యారని సీఎం కేసీఆర్ పై జీవన్ రెడ్డి మండిపడ్డారు. తెలంగాణ ప్రాంతంలోని సీలేరు ప్రాజెక్టును ఆంధ్రలో కలిపినా హైదరాబాద్ సెటిలర్ల ఓట్ల కోసం మాట్లాడలేదన్నారు. సీమాంధ్ర మెప్పు కోసం తెలంగాణ హక్కులను కాలరాశారని ఆయన విమర్శించారు. ప్రస్తుతం హైదరాబాద్ జోన్‌లో 90 శాతం ఉద్యోగాలు ఆంధ్రోళ్లకు కట్టపెడుతుండని ఆరోపించారు.

తెలంగాణ రాష్ట్ర ప్రయోజనాల కోసం మలిదశ ఉద్యమం చేయాల్సిన తరుణం ఆసన్న మైందని జీవన్ రెడ్డి పిలుపునిచ్చారు. ఉన్న నాలుగు రోజులైనా రాష్ట్ర ప్రయోజనాల కోసం పనిచేయాలని కేసీఆర్‌కు హితవు పలికారు. రాబోయే ఎన్నికల్లో ప్రజలు బుద్ధి చెప్పడానికి సిద్ధంగా ఉన్నారని ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి స్పష్టం చేశారు.

## టిఆర్ఎస్‌ను బిఆర్ఎస్‌గా
# గుర్తించండి

**(మొదటి పేజీ తరువాయి)**

క్రమంలో పార్లమెంటు ఉభయ సభల్లోనూ టీఆర్ఎస్ పార్టీ పేరును భారత రాష్ట్ర సమితి పార్టీగా మార్చాలని ఆ పార్టీ ఎంపీలు కోరారు. ఈ నేపథ్యంలో రాజ్యసభ చైర్మన్ జగదీప్ దన్ఖడ్, లోకసభ స్పీకర్ ఓం బిర్లాను కలిసి కేసీఆర్ పంపిన లేఖను తెరాస ఎంపీలు అందజేశారు. లోక్‌సభ ఫ్లోర్‌లీడర్ నామా నాగేశ్వరరావు, రాజ్యసభ ఫ్లోర్ లీడర్ కే కేశవరావుతో పాటు ఇతర ఎంపీలు లేఖలు అందజేశారు.

తెరాస ఎంపీలు చేసిన విజ్ఞప్తికి రాజ్యసభ ఛైర్మన్ జగదీప్ దన్ఖడ్ వెంటనే స్పందించారు. పార్టీ పేరును ఇకపై భారాస గా మార్చాలని అధికారులను ఛైర్మన్ ఆదేశించారు. తెరాస ఎంపీల విజ్ఞప్తి పై లోకసభ స్పీకర్ ఓం బిర్లా కూడా సానుకూలంగా స్పందించారు. పార్టీ పేరు మార్పును పరిశీలించి నిర్ణయం తీసుకుంటానని స్పీకర్ ఎంపీలకు తెలిపారు.

## కరోనా బూస్టర్ డోస్‌గా
# నాసిల్ డ్రాప్స్

**మొదటి పేజీ తరువాయి..**

రెండు డ్రాపుల నాసల్ వ్యాక్సిన్‌కు కేంద్ర ఆరోగ్యశాఖ అనుమతి ఇచ్చింది. రెండు చుక్కల నాసికా టీకాకు ఆమోదం తెలిపినట్లు కేంద్ర ఆరోగ్య శాఖ వెల్ల డించింది. ప్రస్తుతానికి ప్రైవేటు ఆసుపత్రుల్లోనే ఈ నాసల్ వ్యాక్సిన్ అందుబాటులో ఉండనుంది. కొవీ షీల్డ్, కొవాగ్జిన్ టీకాలు తీసుకున్నవారు ఈ నాసల్ వ్యాక్సిన్‌ను హెటిరో లాగస్ బూస్టర్?గా తీసుకోవచ్చని అధికారులు తెలిపారు. భారత్ బయోటెక్ అభివృద్ధి చేసిన ఈ చుక్కల మందు టీకా.. ఇన్ కొవాక్‌ను బూస్టర్ డోసుగా వినియోగించేందుకు డ్రగ్ కంట్రో లర్ జనరల్ ఆఫ్ ఇండియా నవంబర్‌లో అత్యవసర అనుమతి ఇచ్చింది. ఇప్పుడు దీనికి కేంద్రం ఆమోదం లభించగా.. గురువారం సాయంత్రం నుంచి కొవిన్ ప్లాట్ ఫాంలో అందుబాటులోకి రానుంది. మన దేశంలో 18 ఏళ్ల వయసు దాటినవారు ఈ టీకా వినియోగించేందుకు ఆరోగ్యశాఖ వీలు కల్పించింది. ఇంజెక్షన్ ద్వారా కాకుండా చుక్కల ద్వారా ఇచ్చే టీకాను తయారు చేయడం భారత్‌లో ఇదే తొలిసారి.

# గీత దాటితే వేటు తప్పదు

**మొదటి పేజీ తరువాయి..**

లేదన్నారు. రాష్ట్రంలో అధికారంలోకి వచ్చేందుకు నేతలందరూ కలిసి కట్టుగా పనిచేయాలని చెప్పారు. హస్తం పార్టీ నేతలందరితో సమావేశవ ంయ్యానని.. అదరి అభిప్రాయాలు తీసుకున్నానని తెలిపారు. కాంగ్రెస్ నేతలకు చేతులు జోడించి వేడుకుంటున్నా..ఏమైనా విబేధాలు ఉంటే అంతర్గతంగా చర్చించుకోవాలని కోరారు. కలిసికట్టుగా ఉంటేనే బీఆర్ఎస్, బీజేపీని ఓడించగలుగుతామని చెప్పారు. ఎవరైనా సరే కాంగ్రెస్ పార్టీ గీత దాటితే ఎవరినీ ఉపేక్షించేది లేదని కూడా దిగ్విజయ్ సింగ్ హెచ్చరించారు. ఎంత పెద్దనేతలైనా పార్టీ లైన్ లోనే పనిచేయాలని సూచిం చారు. ఏదైనా సమస్య ఉంటే అంతర్గతంగా మాట్లాడుకోవాలని..అలా కాకుండా రోడెక్కి రచ్చ చేసుకోవద్దని సూచించారు. గురువారం ఆయన గంటలతరబడి అందరు నేతలతో చర్చించారు. వారి అభిప్రాయాలను తీసుకున్నారు. తెలంగాణ రాష్ట్రాన్ని కేసీఆర్ కేవలం ఇద్దరు ఎంపీలతో సాధించారా అని కాంగ్రెస్ సీనియర్ నేత దిగ్విజయ్ సింగ్ ప్రశ్నించారు. తెలంగాణ ఇస్తామన్న మాటను నిలబెట్టుకోవాలన్న ఉద్దేశంతో ఆనాడు కాంగ్రెస్ రాష్ట్రాన్ని ఏర్పాటు చేసిందని గుర్తు చేశారు. ఎన్నో హామీలిచ్చి అధికారంలోకి వచ్చిన కేసీఆర్.. ప్రజలను మోసం చేశారని మండిపడ్డారు. బీజేపీ, బీఆర్ఎస్ ఒక్కటే అని దిగ్విజయ్ సింగ్ విమర్శించారు. బీజేపీకి మద్దతు తెలిపేందుకే బీఆర్ఎస్ పార్టీని ఏర్పాటు చేశారని ఆరోపించారు. పార్లమెంట్ లో బీజేపీ ప్రభుత్వం తెచ్చిన ఎన్నో బిల్లులకు బీఆర్ఎస్ మద్దతు తెలిపిందని గుర్తు చేశారు. బీజేపీని గెలిపించేందుకే అన్ని రాష్ట్రాల్లో ఎంఐఎం పోటీ చేస్తుందన్నారు. కాంగ్రెస్ హయాంలో వైఎస్సార్ తెచ్చిన రిజర్వేషన్లతో ముస్లీంలు ఎంతో లాభపడ్డారని గుర్తు చేశారు.

# బీఆర్ఎస్‌కు అండగా... రైతన్నలు నిలవాలి

**మొదటి పేజీ తరువాయి..**

సాయం చేస్తుందని కేటీఆర్ తెలిపారు. రైతు బంధుతో ఇప్పటి వరకు 9 విడతల్లో రూ. 57,882 కోట్లు రైతుల బ్యాంకు ఖాతాల్లో నేరుగా జమచేశామన్నారు. 10వ విడత నిధులు రూ. 7,600 కోట్లు ఈ నెలాఖరు నుండి పంపిణీ చేస్తామన్నారు. రైతుబంధు సుమారు 66 లక్షల మంది తెలంగాణ రైతులకు లబ్ది కలుగుతుందన్నారు కేటీఆర్. అప్పురూపంలో కాకుండా పెట్టుబడి రూపంలో తిరిగి చెల్లించాల్సిన అవసరం లేకుండా అన్నదా తలకు ఆర్థిక సహాయం చేసిన తొలి ముఖ్యమంత్రి దేశంలో కేసీఆర్ ఒక్కరే అన్నారు. రైతుబంధు విజయంతో కేంద్ర ప్రభుత్వంతో సహా అనేక రాష్ట్ర ప్రభుత్వాలు తెలంగాణ స్ఫూర్తిగా రైతుబంధు లాంటి పథకాన్ని చేపట్టిన విషయాన్ని మంత్రి కేటీఆర్ గుర్తు చేశారు. రైతు బీమాతో రైతన్నలకు ఒక గొప్ప భరోసాను అందించిన మానవీయ సర్కారు తమదని కేటీఆర్ పేర్కొన్నారు. రైతుల తరుపున ప్రభుత్వమే బీమా ప్రీమియంను చెల్లించి దురదృష్టవశాత్తు చనిపోయిన రైతు కుటుంబాలకు రూ. 5 లక్షలు ఇస్తూ భరోసాను అందిస్తున్న ఏకైక ప్రభుత్వం కేసీఆర్‌దే అని స్పష్టం చేశారు. ఈ పథకం ద్వారా ఇప్పటివరకు సుమారు 94 వేల రైతు కుటుంబాలకు రూ. 4700 కోట్ల బీమా పరిహారం చెల్లించామన్నారు. తెలంగాణ ఏర్పాటుకు ముందు రైతన్నలు, వ్యవసాయ రంగ పరిస్థితులు ఘోరంగా ఉండేవన్న కేటీఆర్, సంక్షోభంలో చిక్కుకున్న వ్యవసాయ రంగానికి ముఖ్యమంత్రి కేసీఆర్ కాయకల్ప చికిత్స చేశారని చెప్పారు. తెలంగాణ గ్రామీణ వ్యవస్థకు ఆదరువు చెరువే అన్న సత్యాన్ని గుర్తించిన తొలి ముఖ్యమంత్రి కేసీఆరే అన్న కేటీఆర్? సమైక్య రాష్ట్రంలో నిర్లక్ష్యానికి గురయిన చెరువులకు స్వరాష్ట్రంలో 'మిషన్ కాకతీయ'తో ప్రాణంపోశారని చెప్పారు. మిషన్ కాకతీయతో తెలంగాణలోని 27,625 చెరువులకు పునర్వైభవం వచ్చిందన్నారు. ఫలితంగా లక్షల ఎకరాలకు సాగు నీరు అందుతోందని చెప్పారు. సమైక్య రాష్ట్రంలో పెండింగ్‌లో పడ్డ ప్రాజెక్టులన్నింటిని పూర్తిచేసి కాళేశ్వరంలాంటి నూతన ప్రాజెక్టులతో తెలంగాణను ఒక సజీవ సాగునీటి క్షేత్రంగా మార్చిన ఘనత కేసీఆర్‌కే దక్కుతుందన్నారు కేటీఆర్. తెలంగాణ సాగునీటి రంగ విజయాలతో కేసీఆర్ అంటే కాలువలు చెరువులు రిజర్వాయర్లు అన్న తీరుగా అర్థం మారిందన్నారు. ఒకప్పుడు కరువుకు కేరాఫ్ అడ్రస్ గా వలసలతో వలపోసిన మహబూబ్ నగర్ జిల్లా ఇవాళ పచ్చగా మారి కేసీఆర్ సంకల్ప సిద్ధికి ప్రత్యక్ష సాక్ష్యంగా నిలిచిందన్నారు. వ్యవ సాయ సంక్షోభాన్ని తట్టుకోలేక పంట పొలాల్లోనే రైతులు ఆత్మహత్యలు చేసుకున్న పరిస్థితి నుంచి ఈరోజు దేశంలోనే అత్యధికంగా ఆహార ధాన్యాలను పండిస్తూ అన్నపూర్ణగా తెలంగాణ మారిందన్నారు కేటీఆర్. సాలీనా పెరుగుతున్న ఆహార ధాన్యాల ఉత్పత్తికి అనుగుణంగా నిల్వ సామర్థ్యాన్ని కూడా పెంచామన్నారు. తెలంగాణ ఏర్పాటుకు ముందు నాలుగు లక్షల మెట్రిక్ టన్నులుగా ఉన్న గోదాముల సామర్థ్యాన్ని 24 లక్షల మెట్రిక్ టన్నులకు పెంచిన ఘనత తమ ప్రభుత్వానిదే అన్నారు. 2014కు ముందు కరెంటు కోతలు, దొంగ రాత్రి కరెంటు సరఫరాతో రైతన్నలు బోరు బావుల దగ్గర ప్రాణాలు పోగొట్టుకున్న దుస్థితి ఇవాళ రాష్ట్రంలో లేదన్నారు. వ్యవసాయానికి 24 గంటల ఉచిత కరెంటుతో రైతుల ముఖాల్లో సంతోషం వెల్లివిరుస్తుం దన్నారు.

నాణ్యమైన కరెంటు ఇవ్వడంతో ట్రాన్స్‌ఫార్మర్లు కాలిపోయి కోతలు ఏర్పడడం లేదన్న కేటీఆర్, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సొంత రాష్ట్రం గుజరాత్‌తో పాటు దేశంలోని ఏ రాష్ట్రంలోనూ 24 గంటలు వ్యవసాయ విద్యుత్తు ఎక్కడ లేదన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో ఆరు గంటల కరెంటుతో అరిగోస పడ్డ రైతన్నకు సీఎం కేసీఆర్ 24 గంటల ఉచిత, నాణ్యమైన కరెంటును అందిస్తున్నారని కేటీఆర్ తెలిపారు.

రూ.36,703 కోట్లతో విద్యుత్ రంగంలో మౌలిక వసతులను కల్పించి సాలీనా దాదాపు రూ 10,500 కోట్ల వ్యయంతో రైతులకు రాష్ట్ర ప్రభుత్వం ఉచిత కరెంటు అందిస్తుందన్నారు. తెలంగాణ ఏర్పాటు తర్వాత రాష్ట్ర వ్యవసాయ ముఖచిత్రం సంపూర్ణంగా మారిపోయిందని కెటిఆర్ అన్నారు.

# పరుగులు తీస్తున్న బంగారం ధరలు

(మొదటి పేజీ తరువాయి)

గురువారం బంగారం ధర రూ.540 మేర పెరిగిన విషయం తెలిసిందే. శుక్రవారం మరోమారు తులం బంగారంపై రూ.170 వరకూ పెరిగింది. వెండి ధర మాత్రం స్థిరంగానే ఉంది. ఈ ఏడాది ప్రారంభంలో తులం బంగారం ధర రూ.45 వేల వద్ద ఉండగా.. ప్రస్తుతం తులం రూ.50 వేల మార్కును దాటేసింది. 22 క్యారెట్ల బంగారం ధర (10 గ్రాములు)పై రూ.150 మేర పెరిగి రూ.50,250కి చేరగా.. 24 క్యారెట్ల ధరపై రూ.170 పెరిగి.. రూ.54,820కి చేరుకుంది. హైదరాబాద్‌లో 22 క్యారెట్ల బంగారం ధర (10 గ్రాములు) రూ.50,250.. 24 క్యారెట్ల బంగారం ధర (10 గ్రాములు) రూ.54,820గా ఉంది. విజయవాడలో 22 క్యారెట్ల బంగారం ధర (10 గ్రాములు) రూ.50,250.. 24 క్యారెట్ల బంగారం ధర (10 గ్రాములు) రూ.54,820గా ఉంది. చెన్నైలో 22 క్యారెట్ల బంగారం ధర (10 గ్రాములు) రూ.51,240.. 24 క్యారెట్ల బంగారం ధర (10 గ్రాములు) రూ.55,900గా ఉంది.

## రాహుల్‌కు భయపడే
# కరోనా రూల్స్

(మొదటి పేజీ తరువాయి)

యాత్రలో చూసిన ప్రజల సమస్యలపై ప్రశ్నిస్తారని తెలిసే.. షెడ్యూల్ కంటే ముందుగానే సమావేశాలను ముగించారని రేవంత్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజా రవాణాలో ఎందుకు కోవిడ్ రూల్స్ తీసుకురావట్లేదని నిలదీశారు. భారత్ జోడో యాత్ర ఢిల్లీకి చేరుకుంటున్న సందర్భంలో.. కాంగ్రెస్ పార్టీ పార్లమెంటు ఎంపీలంతా ఆయనతో పాటు కలిసి నడుస్తామని రేవంత్ రెడ్డి వెల్లడించారు. జనవరిలో యాత్ర ఫర్ ఛేంజ్ కార్యక్రమాన్ని చేపట్టబోతు న్నామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమాన్ని జనవరి 26 నుంచి జూన్ వరకు చేపడతామన్నారు. హాత్ సే హాత్ అభియాన్ కార్యక్రమాలు, రాహుల్ గాంధీ జోడో యాత్ర పై చర్చించామన్నారు. కేంద్ర ప్రభుత్వ వైఫల్యాలపై ఛార్జ్ షీట్ విడుదల చేయాలని నిర్ణయం తీసుకున్నామని చెప్పారు. ఉల్లా బ్లాక్ స్థాయి, గ్రామస్థాయి నుంచి ప్రజా ఆందోళన చేయాలని నిర్ణయం తీసుకున్నామని రేవంత్ స్పష్టం చేశారు. ఇక జనవరి 3, 4 తేదీల్లో శిక్షణ తరగతులు నిర్వహిస్తామన్నారు. దేశ అభివృద్ధి సమైక్యత కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమవుతుందని రేవంత్ రెడ్డి అన్నారు.

## టీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీని 'బీఆర్ఎస్' గా మార్పుకై
# రాజ్యసభ చైర్మన్, లోకసభ స్పీకర్‌లకు విజ్ఞప్తి

**న్యూ ఢిల్లీ డిసెంబర్ 23 (ప్రజామంటలు):** టీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీని బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీగా మార్చాల్సిందిగా ఎంపీలు రాజ్యసభ ఛైర్మన్, లోకసభ స్పీకర్



లను కలిశారు. పార్లమెంటులో శుక్రవారం టీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ నేత కే. కేశవరావు, లోకసభలో టీఆర్ఎస్ పక్ష నాయకులు నామా నాగేశ్వరరావుల నాయకత్వంలో రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర,జోగినపల్లి సంతోష్ కుమార్, కే.ఆర్. సురేష్ రెడ్డి, లోకసభ సభ్యులు బీ.బీ. పాటిల్ తదితరులు రాజ్యసభ ఛైర్మన్ జగదీప్ ధనఖర్, లోకసభ స్పీకర్ ఓంబిర్లాలను వారి ఛాంబర్లలో కలిసి ఈ మేరకు లేఖలు అందజేశారు.

## రాష్ట్ర ప్రభుత్వం
# విద్యా రంగాన్ని పట్టించుకోవాలి

**రాష్ట్ర అకడమిక్ సెల్ సభ్యులు ఇప్ప రాంరెడ్డి**

**జనగామ డిసెంబర్ 23 (ప్రజామంటలు):** రాష్ట్ర ప్రభుత్వం విద్యా రంగంపై పూర్తిస్థాయిలో దృష్టి సారించి బలోపేతం చేయాలని డెమోక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్




రాష్ట్ర అకడమిక్ సెల్ సభ్యులు, జిల్లా అధ్యక్షులు ఇప్ప రాంరెడ్డి ప్రభుత్వాన్ని కోరారు. శుక్రవారం స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాల జనగామలో జరిగిన జిల్లా కమిటీ సమావేశానికి అధ్యక్షత వహించిన అయన మాట్లాడుతూ "మన వూరు - మన బడి" పథకాన్ని అన్ని పాఠశాలలకు వర్తింపజేయడం ద్వారా మాత్రమే బాలబాలికలందరకు సమానమైన, నాన్యమైన విద్యను అందించగలమ%అఖ% అన్నారు. విద్యా రంగానికి రాష్ట్ర బడ్జెట్ లో కేటాయింపులు పెంచాలన్నారు. ఉపాధ్యాయులకు బదిలీలు, పదోన్నతులు కల్పించాలని, నియామకాలు చేపట్టి ఖాళీలను భర్తీ తేయాలన్నారు. రెగ్యులర్ యంఇఓ లు లేక పర్యవేక్షణ పూర్తిగా కుంటుబడిపోయిందన్నారు. జిల్లా ప్రధాన కార్యదర్శి వి. దివాకర్ రెడ్డి మాట్లాడుతూ.... ఉపాధ్యాయులకు నెల మొదటి తేదీన వేతనం చెల్లించాలని, కెజిబివి ఉపాధ్యాయుల సర్వీస్‌ను రెగ్యులర్ చేసి టైం స్కేలు వర్తింపజేయాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా కమిటీ సభ్యులు చొక్కయ్య, షరీఫ్, యాదయ్య, శ్రీనివాసాచారి, దూడయ్య పాల్గొన్నారు.

# రామారంలో సాంస్కృతిక సారథి ప్రదర్శనలు

**జనగామ డిసెంబర్ 23 (ప్రజామంటలు):** జనగామ జిల్లా కొడకండ్ల మండలం రామారం గ్రామంలో ప్రభుత్వ సంక్షేమ పథకాలపై తెలంగాణ సాంస్కృతిక సారథి



కళాకారులు ప్రదర్శనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి నాగమణి పాల్గొని సాంస్కృతిక సారధి కళాకారులు ప్రజలకు అర్థమయ్యే విధంగా పాటలు రూపంలో ప్రభుత్వ సంక్షేమ పథకాల గురించి వివరించి చెప్తున్నారన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నెన్నో పథకాలను ప్రవేశపెట్టిందన్నారు. కళాకారులు టీం లీడర్ గట్టగల్ల సంజీవ, జనగామ శంకర్, కారుపోతుల సోమయ్య, గడిపి బాలయ్య, ముక్కెర సంపత్, లోహిత రవి, గద్దర్ సాంబయ్య, శ్రీనివాసులు పాల్గొన్నారు.

## డిఇఒ కార్యాలయం
# ఎడిపై చర్యలు తీసుకోవాలి

**జనగామ డిసెంబర్ 23 (ప్రజామంటలు):** జనగామ జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో అసిస్టెంట్ డైరెక్టర్ గా విధులు నిర్వహిస్తున్నవారి పై తగిన చర్యలు తీసుకోవాలని తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆకుల



శ్రీనివాసరావు అన్నారు. శుక్రవారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎడి విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తూ నెలల కొద్ది ఫైళ్లను పెండింగ్లో పెడుతున్నారని, తప్పుడు సమాచారం ఇచ్చి ఉన్నతాధికారులను తప్పుదోవ పట్టిస్తున్నారని అన్నారు. ఈ విషయమై ఉపాధ్యాయ సంఘం భాద్యులుగా వారిని సంప్రదించినప్పుడు సరైన సమాధానం ఇవ్వకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తు, అలసత్వం కారణంగా పనులు పెండింగ్ లో ఉంటు న్నాయని, కార్యాలయంలో అందుబాటులో ఉండకపోవడం విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తూ ఉన్నతాధికారుల పట్ల, ఉపాధ్యాయులపై దురుసుగా కెబివిపి మహిళా ఉపాధ్యాయునిలపై అనుచితంగా ప్రవర్తిస్తున్న ఎడిని వెంటనే సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. ఇట్టి విషయమై ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేయనున్నట్టు ఆయన తెలిపారు.

# నమ్మకద్రోహం చేసిన బిజెపిని వదిలిపెట్టం

**ఎం.ఎస్.పి. జనగామ జిల్లా ఇంచార్జి ఇనుముల నర్సయ్య మాదిగ**

**జనగామ డిసెంబర్ 23 (ప్రజామంటలు):** ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ బిల్లును పార్లమెంటులో పెట్టకుండా మాదిగల ఆకాంక్షను నెరవేర్చకుండా నమ్మించి నమ్మకద్రోహం తలపెట్టిన బిజెపిని వదిలిపెట్టే ప్రసక్తే లేదని మందకృష్ణ మాదిగ నాయకత్వంలో రాజకీయంగానే తిరుగుబాటు యుద్ధాన్ని తీవ్రతరం చేస్తామని ఎం.ఎస్.పి. జిల్లా ఇన్చార్జి ఇనుముల నర్సయ్య మాదిగ అన్నారు. ఎస్సీ వర్గీకరణ బిల్లును పార్లమెంట్ లో ప్రవేశపెట్టి చట్టబద్ధత కల్పించాలని కోరుతూ మహాజన సోషలిస్టు పార్టీ ఆధ్వర్యంలో మందకృష్ణ మాదిగ పిలుపు మేరకు జనగామ జిల్లా కేంద్రంలోని స్థానిక నెహ్రూ పార్క్ నుండి జిల్లా కలెక్టరేట్ కార్యాలయం వరకు భారీ నిరసన ర్యాలీ నిర్వహించి కలెక్టరేట్ కార్యాలయాన్ని మహాధర్నాతో ముట్టడించారు. వర్గీకరణపై ఇచ్చిన మాటకు కట్టుబడి తమ చిత్తశుద్ధిని నిలుపుకోకపోతే తగిన గుణపాఠం చెప్తామని హెచ్చరిస్తూ, మాదిగల 28 ఏళ్ల ఆవేదనను అర్థం చేసుకొని సత్వరమే పరిష్కారం చూపాలని కోరుతూ జిల్లా అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్ కి వినతిపత్రం అందజేశారు. అనంతరం కలెక్టరేట్ వద్ద నిర్వహించిన ధర్నాలో ఎంఎస్పి జిల్లా ఇన్చార్జ్ ఇనుముల నర్సయ్య మాదిగ, ఎమ్మార్పీఎస్ జనగామ జిల్లా కన్వీనర్ పైసా రాజశేఖర్ మాదిగలు మాట్లాడుతూ.... ఎస్సీ వర్గీకరణ సాధన మాదిగ మాదిగ ఉపకులాల ధ్యేయమని అందరూ అనుకూలంగా ఉన్నా కూడా దాన్ని నెరవేర్చకుండా పాలకులు ద్రోహం చేస్తున్నారని మండిపడ్డారు, ఎవరు కోరని అనేక బిల్లులను పార్లమెంట్ ద్వారా చట్టబద్ధత కల్పిస్తున్న బిజెపి, 30 ఏళ్లుగా మద్దతు ఇచ్చిన అంశాన్ని అందరూ అనుకూలంగా ఉన్న అంశాన్ని నెరవేర్చకుండా అన్యాయం చేస్తుందని అన్నారు. ఈ పార్లమెంట్ సమావేశాల్లో వర్గీకరణ బిల్లు పెట్టకపోవడం దుర్మార్గమని అన్నారు. వర్గీకరణ చట్టబద్ధత కల్పించేదాక పోరాటం ఆగదని, అందరినీ కలుపుకొని మోసాన్ని వివరిస్తూ ఉద్యమన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎం.ఎస్.పి. జిల్లా కో - ఇంచార్జి జేరిపోతుల సుధాకర్ మాదిగ, జిల్లా సీనియర్ నాయకులు ఏడవెళ్ళి సోమశేఖర్ మాదిగ, కొడిదేటి కుమార్ మాదిగ, జనగామ మండల ఇంచార్జి నీర్మాల భాస్కర్ మాదిగ, ఎమ్మార్పీఎస్ జిల్లా కో కన్వీనర్లు ఇనుముల అనీల్ మాదిగ, బోట్ల మహేష్ మాదిగ, సీనియర్ నాయకులు గువ్వల రవి మాదిగ, తాటికాయల చిరంజీవి, మంద శ్రీనివాస్,



నలిమేల నాగరాజు మాదిగ, చింత ఏళ్లస్వామి మాదిగ, వి.హెచ్.పి.ఎస్. జిల్లా అధ్యక్షులు తాల్లపల్లి కుమార్, వర్కింగ్ ప్రెసిడెంట్ బిర్రు నగేష్, చాడ ఏలీయా మాదిగ, అరురి శ్రీనివాస్ మాదిగ, మచ్చ అబ్బయ్య, సుంచూ సురేందర్ మాదిగ, కంతి చరణ్ మాదిగ, గోవిందు ఇసాక్ మాదిగ, కొంపల్లి అంబెడ్కర్ మాదిగ, గాదె శ్రీధర్ మాదిగ, ఎమ్మార్పీఎస్ మండల కన్వీనర్ పాలమాకుల శ్రావణ్ కుమార్ మాదిగ, నేతలు ప్రధాన కార్యదర్శి వెంగలి నగేశ్, గడ్డం సోమరాజు, మండల నాయకులూ అల్వాల రాజు మాదిగ, కంతి రాము మాదిగ, నాయకులూ ఆల్వాల రాజేష్ మాదిగ, కల్లపల్లి చందు మాదిగ, టి. హరికృష్ణ మాదిగ, ప్రవీణ్ మాదిగ, గొల్లురి సందీప్, భాను మాదిగ, అజయ్ మాదిగ, భాస్కర్ మాదిగ, రాజు మాదిగ, వెన్నెల మాదిగ, శ్రావణి మాదిగ, స్వప్న మాదిగ, సంధ్య మాదిగ, స్వర్ణ మాదిగ, గీత మాదిగ తదితరులు పాల్గొన్నారు.

# లక్ష్యంతో చదివినపుడే ఉన్నత వ్యక్తులుగా ఎదగగలరు

**జడ్పీ, మున్సిపల్ చైర్పర్సన్లు దావ వసంత, భోగ శ్రావణి**


**జగిత్యాల డిసెంబర్ 23 (ప్రజామంటలు):** ప్రతి విద్యార్థి క్రమశిక్షణతో కూడిన విద్యనభ్యసించి, ముందడుగు వెయ్యాలనీ...విజయం సాధించాలన్న లక్ష్యంతో చదివినపుడే ఉన్నత వ్యక్తులుగా ఎదగగలమని జిల్లా పరిషత్ చైర్పర్సన్ శ్రీమతి దావ వసంత, మున్సిపల్ చైర్పర్సన్ డా. భోగ శ్రావణి అన్నారు. పట్టణం లోని బందారు గార్డెన్స్ లో శ్రీవాణి జూనియర్ కళాశాల ఆధ్వర్యంలో ఇంటర్ ద్వితీయ సంవత్సరం విద్యార్థులు ఏర్పాటు చేసిన ఫ్రెషర్స్ డే వేడుకల్లో జిల్లా పరిషత్ చైర్పర్సన్ శ్రీమతి దావ వసంత, మున్సిపల్ చైర్పర్సన్ డా.భోగ శ్రావణి ప్రవీణ్, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటి జిల్లా కమిటీ సభ్యులు సిరిసిల్ల శ్రీనివాస్, కౌసల్య టిపిటి కళాశాల కరస్పాండెంట్ ఎంవి నరసింహారెడ్డి, సిరిసిల్ల రాజేంద్ర శర్మతో పాటు కళాశాల అధ్యాపక బృందం దామోదర్ రావు, జె.రంగారెడ్డి, క్యాథం వేణుగోపాల్ ,పి. సుధీర్, తదితర అధ్యాపక బృందం పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ....ఎన్ని ఇబ్బందులు ఎదురైనా చదువును ఆపొద్దనీ అన్నింటినీ తట్టుకొని నిలబడితేనే విజయం వరిస్తుందన్నారు. చదువుల్లో మరియు సమాజ సేవలో ముందుండాలనీ క్రమశిక్షణతో కూడిన విద్య, సమాజంపట్ల అవగాహన పెంచుకుని, ఉన్నత చదువులు చదివి, గొప్పగా ఎదగాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానన్నారు. కాగా, మన ఎదుగుదలకు తోడ్పడిన తల్లితండ్రులను, గురువులను, సహకరించిన మూలాలను ఎన్నడూ విస్మరించరాదన్నారు.




అనంతరం ఉత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థినీ విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు.

## సెంటర్ ఫర్ ట్రైనింగ్, హసన్ పర్తిలో
# శిక్షణ పొందని వ్యాపారులకు ఫాస్టాక్ ట్రైనింగ్ ఉచిత శిక్షణ

**హన్మకొండ డిసెంబర్ 23 ( ప్రజామంటలు):** హన్మకొండ జిల్లా సంయుక్త కలెక్టర్ వరంగల్ మరియు హనుమకొండ జిల్లాల్లో గల యావత్ ఆహార సంబంధిత వ్యాపారులకు ఫాస్టాక్ ట్రైనింగ్ కొరకై ప్రకటన విడుదల చేశారు. ఈ సందర్భంగా పి. అమృత శ్రీ, అసిస్టెంట్ ఫుడ్ కంట్రోలర్, (ఆహార పరిరక్షణ విభాగము) మాట్లాడుతూ....సాధారణంగా ప్రతి వ్యాపారి భారత ప్రభుత్వం వారు నిర్దేశించిన ఫాస్టాక్ ట్రైనింగ్ పొంది యుండవలెను. ఎవరైతే వ్యాపారులు ఫాస్టాక్ ట్రైనింగ్ పొంది యుండలేదో, వారు సంబంధిత జిల్లా ఆహార పరిరక్షణ అధికారులను సంప్రదించి ట్రైనింగ్ కొరకు తమ పేరు నమోదు చేసుకోవాలని కోరారు. జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో గల సెంటర్ ఫర్ ట్రైనింగ్, హసన్ పర్తి, (హనుమకొండ జిల్లా) లో ఉన్న శిక్షణ భవనంలో తర్ఫీదు పొందిన శిక్షకులతో. శిక్షణ ఇవ్వనున్నట్లుతెలిపారు. శిక్షణ పొంది వ్యాపారాలు నిర్వహించాలని సూచించారు. జాబ్ ట్రైనింగ్ పేరుతో వివిధ స్వచ్ఛంద సంస్థలు, వ్యక్తులు, విచ్చలవిడిగా డబ్బులు వసూలు చేస్తున్నారని ఆరోపణలు వస్తున్ననేపథ్యంలో భారతప్రభుత్వం ద్వారా శిక్షణ ఇవ్వనున్నట్లుతెలిపారు. ఈ శిక్షణ కోసం ఎవ్వరూ ఎవరికి రుసుము చెల్లించనవసరం లేదని తెలిపారు. ట్రైనింగ్ కావాల్సిన వారు జిల్లా ఆహార విభాగము అధికారులను సంప్రదించాలని




కోరారు. సంప్రదించ వలసిన నెంబర్లు: పి. అమృతశ్రీ - 990 897 8790, బి. వాసురామ్, జి. రోహిత్ రెడ్డి - 703 208 7727, 961855 1441.

# వైభవంగా మానస్‌లో ముందస్తు క్రిస్మస్ వేడుకలు

**జగిత్యాల డిసెంబర్ 23 (ప్రజామంటలు):** మానస స్కూల్ ఆఫ్ ఎక్సలెన్సులో శుక్రవారం ముందస్తు క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరిగాయి. క్రిస్మస్ పండుగను పురస్కరుంచుకొని మానస విద్యార్థులు క్రిస్మస్ తాత వేషధారణలు చూపరులను ఆకట్టుకున్నాయి. క్రిస్మస్ పాటలతో నిర్వహించిన మ్యూజిక్ ప్రోగ్రాం అందరిని అలరించాయి. చిన్ని చిన్ని క్రిస్మస్ వేషదారకులతో పాఠశాల ప్రాంగణం క్రిస్మస్ వాతావరణాన్ని తలపించింది. క్రిస్మస్ ట్రీ చూపరులను ఆకట్టుకోగా చిన్నారులతో క్రిస్మస్ కేకు కట్ చేయించిన పాఠశాల యాజమాన్యం కేక్ తోపాటు స్వీట్లు పంపిణీ చేయించి క్రిస్మస్ ముందస్తు వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆ పాఠశాల ప్రిన్సిపాల్ రజితారావు మాట్లాడుతూ భిన్నత్వంలో ఏకత్వాన్ని కలిగిన భారతావనిలో ఇతరుల పండుగలను గౌరవించే సంస్కృతి ఉందని అన్నారు. ప్రతిఏటా మానస ఎక్స్ లెన్సులో అన్ని మతాల పండుగలను వైభవంగా జరుపుకోవడం మా సంప్రదాయమని అన్నారు. ఈ




కార్యక్రమంలో ఆ పాఠశాల డైరెక్టర్లు శ్రీధర్ రావు, హరిచారన్ రావు, మౌనికా రావు, సుమన్ రావులతోపాటు ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు విద్యార్థులు ఉన్నారు.



**మేము సైతం ఫౌండేషన్ ఆధ్వర్యంలో మాయా డెకోలం షాప్ యజమాని రాధా కిషన్ దినేష్ కుమార్, అమిత్ కుమార్ షామీర్ పేట అతిధి ఆశ్రమంలో అన్నదానం. పాల్గొన్న మేము సైతం ఫౌండేషన్ అధ్యక్షులు తుంగ కౌశిక్, ఆర్గనైజేషన్ కమిటీ సభ్యులు గన్ను కార్తీక్, ఎం.డి.అబ్బాస్, అసర్ల సుభాష్, గుంటి సాయి, రుద్ర, అనూష, ప్రసన్న కుమార్.**

## కల్లాలపై కేంద్రం
# యూటర్న్‌పై నిరసన గళం

**పుల్లూరి శ్యామ్**

**అక్కన్నపేట డిసెంబర్ 23 (ప్రజామంటలు):** ధాన్యం కల్లాలపై కేంద్రం యూ టర్న్ తీసుకున్నందుకు బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వ తీరుకు నిరసనగా సిద్దిపేట లోని ఆర్డీవో కార్యాలయం




ముందు నిరసన కార్యక్రమంలో అక్కన్నపేట మండల ప్రజా ప్రతినిధులు నిరసన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో అక్కన్నపేట మండల బిఆర్ఎస్ విద్యార్థి విభాగం అధ్యక్షులు పల్లూరి శ్యామ్ మాట్లాడుతూ.... వ్యవసాయంలో రైతులకు ధాన్యం అరబెట్టుకోవడానికి కల్లాల నిర్మాణం కోసం గతంలో నిధులు విడుదల చేసిన కేంద్రం ప్రభుత్వం.. నేడు తిరిగి రాష్ట్ర ప్రభుత్వం రూ.151 కోట్లు చెల్లించాలని కొర్రీలు పెడుతుంది. ఇప్పటికే వేల సంఖ్యలో రైతులు .కల్లాలు నిర్మించుకున్నారు. వారికి డబ్బులు చెల్లించడం లేదు. కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న తీరు రైతులను ఆందోళనకు గురిచేస్తుంది. బీఆర్ఎస్ ప్రభుత్వం రైతు సంక్షేమం కోసం కృషి చేస్తుంటే కేంద్రం రైతు వ్యతిరేక విధానాలకు పాల్పడుతుంది. రైతు రాజ్యమని చెప్పే.. బిజెపి పార్టీ, ప్రభుత్వం నేడు రైతు వ్యతిరేకంగా పనిచేస్తుంది తెలిపారు. ఈ కార్యక్రమం లో అక్కన్నపేట మండల ఎంపీపీ లక్ష్మి భీలు నాయక్, జెడ్పిటిసి భూక్య మంగ, బిఆర్ఎస్ విద్యార్థి విభాగం రాష్ట్ర నాయకులు సూరంపల్లి పరశురాం అక్కేన్నపేట మండల బీఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## వైద్య శిబిరం
# నిర్వహించిన కల్యాణి దంత వైద్యశాల

**గొల్లపల్లి డిసెంబర్ 23 (ప్రజామంటలు):** గొల్లపెల్లి మండలం దట్నూర్



గ్రామంలో వైద్య పరీక్షలు (శిబిరం) నిర్వహించిన కల్యాణి దంతశాల వైద్యులు డా. నలమాసు రాజేష్, నీలిమ సుగమ్ హాస్పిటల్ వైద్యులు డా. శ్రావణి శ్రీ నేత్రాలయ వైద్యురాలు డా. మృదుల రెడ్డి, వినాయక స్కిన్ హాస్పిటల్ వైద్యులు డా. గీతిక దట్నూర్ గ్రామ ప్రజలకు వైద్య పరీక్షలు నిర్వహించి మందులు అందజేశారు. ఈ సందర్భంగా వైద్యులకు సర్పంచ్ ఆకుల పావని నగేష్ కృత్జతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ కాంపెల్లి హన్మాండ్లు, దూస రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## కోరోమండల్ ఆధ్వర్యంలో
# జాతీయ రైతు దినోత్సవ వేడుకలు

**సైదాపూర్ మండలం డిసెంబర్ 23 ( ప్రజామంటలు):** ఎల్లంపల్లి గ్రామంలో జాతీయ రైతు దినోత్సవం సందర్భంగా కోరోమండల్ ఇంటర్నేషనల్ లిమిటెడ్ కంపెనీ అద్వర్యంలో శుక్రవారం ఘనంగా



నిర్వహించారు. ఈ సందర్భంగా రైతులతో సమావేశం ఏర్పాటు చేసి పురుగుల మందుల వాడకం గూర్చి అవగాహన సదస్సు నిర్వహించారు. పురుగు మందుల వినియోగంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు,సలహాలు అందించారు. అలాగే ఈ రోజుమన దేశ 5వ ప్రధాని చౌదరి చరణ్ సింగ్ పుట్టిన రోజున ఈ రైతు దినోత్సవంగా జరుపుకుంటారని రైతులకు తెలియచేసారు. గ్రామ ప్రజలు కోరోమండెల్ కంపెనీ వారికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా కోరోమండెల్ ప్రోడక్ట్ మేనేజర్ సంజయ్, మార్కెటింగ్ మేనేజర్ రాకేష్, డెవలప్మెంట్ ఆఫీసర్ అజయ్, స్టాఫ్ రాజు, అలాగే డీలర్ రాజి రెడ్డి, 70 మంది రైతులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ అంటేనే అంతర్గ కుమ్ములాటలు!

కాంగ్రెస్ అధికారంలో ఉంటే ప్రజలను పట్టించుకోదు.. ప్రతిపక్షంలో ఉంటే విపక్షంగా గట్టి పాత్ర నిర్వహిం చదు. అధికారం కోసం వెంపర్లాడడం తప్ప అణగిమణిగి ఉండాలన్న ఆకాంక్ష కానరాదు. పార్టీని బలోపేతం చేయడం కోసం ఎవరూ పాటుపడరు. పాటుపడేందుకు ఎవరైనా ముందుకు వస్తే కాళ్లు లాగేస్తుంటారు. అధికారం వస్తే పదవుల కోసం పాకులాడుతారు. అధికారం లేకుంటే కీచులాటతో పార్టీని భ్రష్టు పట్టిస్తుంటారు. మొత్తంగా కాంగ్రెస్‌లో ఒకరిపై ఒకరికి విశ్వాసం ఉండదు. నాయకత్వాన్ని సహించే లక్షణం లేదు. నాయకుడు ఎవరైనా కాళ్ళలోఓ కట్టెలు పెట్టడం అలవాటు. అలా పార్టీకిచేటు జరుగుతున్నా పట్టించుకోరు. జాతీయ స్థాయిలోనూ పార్టీలో భిన్నాభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. అధికారంలో ఉంటే కళ్లు నెత్తికెక్కు తాయి. పార్టీలో ఎవరైనా పెత్తనం చెలాయిస్తారని భావిస్తే అలాంటి వారిని అసలు చేరకుండా అడ్డుకునేం దుకూ తీవ్రంగా ప్రయత్నిస్తుంటారు. కేంద్రస్థాయిలో నెహ్రూ వారసులను తప్ప ఇతరులను అంగీక రించరు. పార్టీపరంగా రాజకీయ సవాళ్లను ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉంటారే తప్ప పరిష్కారనికి ముందుకు రారు. జాతీయస్థాయిలో అయినా.. రాష్ట్ర స్థాయిలో అయినా ఇదే పరిస్థితి ఉంటుంది. మొన్నటికి మొన్న కాంగ్రెస్ అధ్యక్ష ఎన్నికల సందర్భంగా రాజస్థాన్ సిఎం పీఠం వదులుకోవడానికి అశోక్ గెహ్లాట్ ఎంత డ్రామా ఆడారో చూశాం. కాంగ్రెస్‌లో వారసత్వాన్ని తొలగించి ముందుకు సాగాలన్న ప్రతిపాదన వచ్చినా అందుకు ఎవరు కూడా సిద్ధంగా లేరు. చివరకు విధిలేక మల్లికార్జున ఖర్గేను ఎన్నుకున్నారు. అయినా ఆయనకు గౌరవం ఎంతగా ఉంటుందన్నది ముందుముందు పరిణామాలను బట్టి తెలుస్తుంది. గతంలో పార్టీని చక్కదిద్దేందుకు ఎన్నికల వ్యూహకర్త ప్రశాంత్ కిశోర్‌ను చేర్చుకోవాలని కాంగ్రెస్ వర్గాల్లో చర్చ జరిగింది. ప్రశాంత్ కిశోర్ కాంగ్రెస్‌లో చేరే విషయంలో జాతీయ స్థాయిలో ప్రియాంకాగాంధీ, అంబికా సోనీ తదితరులు సుముఖత వ్యక్తం చేయగా దిగ్విజయ్‌సింగ్, ముకుల్ వాస్నిక్, రణదీప్ సుర్జేవాలా, జైరాం రమేశ్ వంటివారు వ్యతిరేకిం చారని ప్రచారం జరిగింది. మొత్తంగా పార్టీని గట్టెక్కించే అవకాశాలను వదులుకున్నారు. తాజాగా తెలంగాణ లో జరుగుతున్న పరిస్థితులు కూడా ఇందుకు భిన్నం కాదు. రేవంత అధ్యక్ష స్థానాన్ని సవాల్ చేస్తున్న వారంతా కూటమికట్టి వలసవాదులు అంటూ కొత్తవాదన తెచ్చి పార్టీ పరువును పణంగా పెట్టి పోరాడుతు న్నారు. పార్టీలో చేరిన వారిని పనిచేయకుండా చేయడం వారి నైజం. పార్టీ పరువు పోయినా, ఉన్న వారు బయటకు పోతున్నా.. ఉన్నవారు మాత్రం బింకాన్ని వదలకుండా పోరాడుతారు. తెలంగాణలోని పలువురు కాంగ్రెస్ నేతలకు కూడా ఈ జాడ్యం పట్టుకుంది. పార్టీలో వ్యతిరేకంగా పనిచేయడం పట్ల కాంగ్రెస్ అధిష్ఠానం సీరియస్‌గా పరిగణించి.. దిగ్విజయ్‌ను రంగంలోకి దింపింది. పరస్పరం సవాళ్లు



విసరుతున్న నేతలతో సంప్రదించారు. వారిని దారికి తెచ్చే ప్రయత్నంచేశారు కలసి సాగాలని హితవు చెప్పారు. అధికారంలోకి రావాలంటే కలసికట్టుగా ఉండాలని అన్నారు.. రాజకీయ పదవుల కోసం ప్రతిసవాళ్లు విసురుకుంటున్న ఈ నేతలు వలసవాదులు అంటూ రేవంత్ వర్గాన్ని ఎండగట్టే ప్రయత్నాలు చేస్తున్నారు. మరో ఏడాదిలో ఎన్నికలు ఉన్న నేపథ్యంలో కాంగ్రెస్ తన జోరును పెంచి తెలంగాణలో అధికార టిఆర్ఎస్ కు సవాళ్లమీద సవాళ్లు విసరాల్సింది పోయి రచ్చచేసుకోవడం వీరికే చెల్లింది. ఇది కాంగ్రెస్‌లో మాత్రమే సాధ్యం. ఏడాదికి ముందే ఎన్నికల వేడిని ఎక్కించే ప్రయత్నాల్లో కాంగ్రెస్ నేతలు ఉండాల్సిఉండగా అందుకు భిన్నంగా వ్యవహరించడం ప్రజల్లో ఆగ్రహం తెప్పిస్తోంది. ఈ క్రమంలో కాంగ్రెస్ అంతర్గ విభేదాలు బయట పడ్డాయి. వీటిని తమకు అనుకూలంగా మలచుకోవడంలో బిఆర్ఎస్, బిజెపిలు ప్రయత్నాలు చేస్తున్నాయి. అయినా వారిలో చలనం లేదు.

అన్ని వర్గాలను కలుపుకుని పోయే ప్రయత్నాల్లో ప్రస్తుత నేతలు ఉన్నా వారిని టార్గెట్ చేస్తున్న తీరు ప్రజలకు కూడా ఏవగింపు కలిగిస్తోంది. విభేదాలు ఉన్నప్పటికీ, చేతులు కలుపాలని దిగ్విజయ్ ఇచ్చిన పిలుపు ఏమేరకు పనిచేస్తుందో చూడాలి. రాష్ట్రాల్లో ప్రాంతీయ పార్టీలను కలుపుకుని కేంద్రంలో కలిసి పనిచేసేలా సార్వత్రిక ఎన్నికలకు జాతీయ నాయకత్వం ప్రణాళికలు సిద్ధం చేస్తున్న తరుణంలో తెలంగాణ కాంగ్రెస్‌లో కీచులాటలు పార్టీకి తలనొప్పిగానే భావించాలి. పార్టీలో బలమైన పునాది కలిగిన నాయకులను, ప్రజల్లో పలుకుబడి ఉన్న వ్యక్తులను కలుపుకుని పోవాలని సూచిస్తున్నారు. కేంద్రంలో బీజేపీ బలహీన పడితే, ఆ పరిస్థితి ఒక్క కాంగ్రెస్ పార్టీకి మాత్రమే లాభిస్తుంది. కొన్ని రాష్ట్రాలలో మాత్రమే బీజేపీ, కాంగ్రెస్ ఎదురెదురు నిలిచి ఉన్నాయి. ఈ రాష్ట్రాలలో బీజేపీ బలహీన పడితే కాంగ్రెస్ కొంత లబ్ధి పొందవచ్చు. బీజేపీ ఎంత బలహీనపడినా, కాంగ్రెస్ పూర్వ వైభవాన్ని సంతరించుకోవడం అనుమానమే. అనేక రాష్ట్రాలలో ప్రాంతీయ పార్టీలు బీజేపీకి, కాంగ్రెస్ కు సవాలుగా ఉన్నాయి. తమ రాష్ట్రాలలో బీజేపీని, కాంగ్రెస్‌ను ఓడించిన ప్రాంతీయ పార్టీలు బలంగా ఉన్నాయి. తెలంగాణలో ఇప్పటికే అనేకమంది పార్టీనుంచి బయటపడ్డారు. కాంగ్రెస్ పార్టీకి చెందిన మరికొందరిపై ఇతరపార్టీలు దృష్టి సారించాయి. కాంగ్రెస్ పార్టీ ప్రతిపక్షాలను సమన్వయం చేసే బాధ్యత చేపట్టి ముందుకు సాగాలని చూడకుండా తమలో తాము కొట్లాడుకోవడం ద్వారా బలహీనతను బయట పెట్టుకున్నారు. గతంకన్నా మరింత బలోపేతంగా సాగాలని నిర్ణయించడంలో విఫలం అవుతున్నారు. సార్వత్రిక ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో బీజేపీయేతర ప్రతిపక్షాలను ఏకతాటిపైకి తెచ్చే ప్రయత్నాల కు గండి కొట్టుకుంటున్నారు. ఈ క్రమంలోకాంగ్రెస్ పార్టీ మాత్రం బలపడే సూచనలు లేవు. అందుకే కాంగ్రెస్ తెలివిగా తన పునాదిని తనే కూల్చుకుంటోంది. రాహుల్ గాంధీ జోడో యాత్ర చేపట్టిన తరవాత గతం కన్నా భిన్నంగా వ్యవహరిస్తున్నారు. కొంత పరిణతి చెందిన నేతగా కనిపిస్తున్నారు. ఇలాంటి పరిస్థితుల్లో తెలంగాణలో కాంగ్రెస్ ఎదగాల్సింది పోయి పదవుల కోసం బజారున పడ్డారు. కలహాలతో కాపురాన్ని కూల్చుకునేలా చేసుకుంటున్నారు. కాంగ్రెస్ అంటే ఇప్పటికే ప్రజల్లో విశ్వాసం కోల్పోయింది. ఇంకా ప్రజలు ఛీత్కరించుకునే పరిస్తితి రాకుండా చూసుకుంటే మంచిది.




## సాహితీ ప్రేమికులైన పాఠకులకు ప్రత్యేకం

"ప్రజా మంటలు" తెలంగాణ జాతీయ దినపత్రికలో ప్రతి రోజు, "నేటి కథ" శీర్షికన ఒక కథను ప్రచురించనున్నామని తెలుపుటకు సంతోషిస్తున్నాం. రచయితలు తమ కథలను mantalukathalu@gmail.comకు పంపవచ్చు...

-ఎడిటర్

## దేవుడు తెలివైనవాడు

అనగనగా ఒక ఊరిలో ఒక బ్రాహ్మణుడు ఉండేవాడు. అతడు ఊరిలోని పెళ్ళిళ్ళు, ఉపనయనాలు వంటి శుభకార్యాలు అన్నింటికీ ముహూర్తాలు చూసి చెప్పేవాడు. ఆయా ముహూర్తాలకు అనుకున్న సమయానికి సరిగ్గా దగ్గరుండి చక్కగా చేయించేవాడు. దీనితో ఊర్లో బ్రాహ్మణుడుకి మంచి పేరు ఉన్నది. అతను ఏ ముహూర్తం పెట్టినా శుభం జరుగుతుందని ఉరందరికి నమ్మకం. ఆ పేరు అలా అలా ప్రక్క ఊళ్ళకు కూడా పాకింది. పోరుకూరి వాళ్ళు కూడా ఈ బ్రహ్మనుదిని పెళ్ళిళ్ళు చేయించమని అభ్యర్ధించేవారు అలా ఒకసారి ఒక పెళ్లి చేయించి తిరిగి తన గ్రామానికి బయల్దేరాడు.

పోరుగూరి నుంచి నడుచుకుంటూ వస్తూ బాగా అలసటతో



చుట్టూ చూశాడు. మండు టెండలో ఆయాసంతో నడవలేకపోతున్నాడు. దారి ప్రక్కన ఉన్న ఒక చెట్టును చూసి అగాడు. ఆ చెట్టు కింద సేద దీరుదామని కూర్చున్నాడు. అప్పుడు ఇదేమి చెట్టా? అని తల పైకెత్తి చూశాడు. చూస్తే అది ఒక మర్రిచెట్టు. పెద్ద పెద్ద ఊడలు, గుబురుగా పెరిగిన కొమ్మలతో ఆకాశాన్నంటుతున్నట్టు ఎత్తుగా భయానకంగా కనిపించింది. అలా పరిశీలిస్తున్నపుడు అంతా పెద్ద పెద్ద కొమ్మలు, ఆకులు ఊడల మధ్యలో చిన్న చిన్న ఎర్రని పండ్లు కనిపించాయి. 'భలే చిన్నగా ఎర్రగా అందంగా ఉన్నాయి, అనుకున్నాడ బ్రాహ్మణుడు. ఆకుల మధ్యలో ఎర్రెర్రని చిన్న చిన్న పండ్లు చెట్టునిండ ముద్దుగా ఉన్నాయి.

ఎత్తిన తల దించి చుట్టుపక్కల చూశాడు. పక్కనే చక్కగా నేల మీద పాకూతు గుమ్మడు తీగ కనిపించింది. పల్చని సన్నని తీగలతో, పసుపు పచ్చ పూలతో, నవనవ లాడుతూ కనిపిస్తున్నది. మధ్య మధ్య అక్కడక్కడ నేలను తాకుతూ పెద్ద పెద్ద బండరాళ్ళ లాంటి గుమ్మడి కాయలు విరగ కాసి ఉన్నాయి. సొగసుగా సున్నితంగా ఉన్న లతలకు అవి మోయలేని బరువుతోనున్న కాయలు కాయటం విచిత్రంగా అనిపించింది బ్రాహ్మణుడికి.

అతనికి వెంటనే మర్రి చెట్టు మీదున్న కాయలను గుర్తు తెచ్చుకున్నాడు. వెంటనే బ్రాహ్మణుడు గుమ్మడి కాయలను, మర్రికాయలను పోల్చుకొని ఇలా ఆలోచన చేశాడు. "దేవుడు చాలా తెలివి తక్కువవాడు. బలమైన దృడమైన కాదమ్, ఊడలు కలిగిన పెద్ద వృక్షానికేమో చిన్న చిన్న కాయలను ఇచ్చాడు. బలహీనంగా సన్నగా ఉన్న తీగల్లాంటి గుమ్మడి మొక్కకేమో కేజీల బరువున్న పెద్ద పెద్ద కాయలను ఇచ్చాడు. చెట్టుకు తగినట్లుగా కాయాల్ని ఇవ్వాలి కదా! పెద్ద చెట్టుకు పెద్ద కాయలు, చిన్న చెట్టుకు చిన్న కాయలు కాయించాలి. అప్పుడే కదా సమతూకం సరిపోతుంది అనుకున్నాడు.

చెట్టు మీద నుంచి చల్లని గాలి విస్తుండడంతో బ్రాహ్మణుడు చెట్టు కింద కూర్చున్నవాడల్లా మెల్లగా వెనక్కు ఒరిగాడు పొరుగూరి నుంచి నడిచి వచ్చాడేమో అలసి పోయి పడుకోగనే చల్లగాలికి బాగా నిద్ర పట్టేసింది. అలా కాసేపు ఒళ్ళు తెలియకుండా గాఢనిద్రపోయాడు.

కాసేపటికి మెలకువ వచ్చి నిద్రలేచి చూసేసరికి ఆయన ఒంటినిండా మర్రి కాయలు రాలి ఉన్నాయి. ఒంటి మీది కాయలు దులుపుకొని లేచి కూర్చున్నాడు. మర్రికాయాల్ని చూస్తూ ఆలోచనలో పడ్డాడు. నిద్రపోబోయే ముందు తానేమి ఆలోచన చేశాడో గుర్తుకు వచ్చింది. పెద్ద వృక్షానికి పెద్ద కాయలు కాయించలేని దేవుడు తెలివి తక్కువ వాడు అనుకున్నాడు. కానీ ఇప్పుడు ఆలోచిస్తే అలాగే కనుక గుమ్మడి కాయలంత సైజుకాయలు మర్రి చెట్టుకు కాశీ ఉంటే, ఆ కాయలు నిద్రిస్తున్న తనపై పది ఉంటే ఇంకేమైనా ఉందా! తాను బతికి ఉండేవాడా! అందుక్కే ఇవన్నీ ఆలోచించే దేవుడు నిడనిచ్చే చెట్టుకు చిన్న చిన్న కాయాల్ని ఇచ్చాడు. అవి చెట్టు కింద నిలబడిన వల్ల మీద పడినా దెబ్బలు తగలవు, ప్రమాదం జరగదు. అలాగే పెద్ద పెద్ద గుమ్మడి కాయాల్నిచ్చే చెట్టును నేల మీద పాకించేలా చేశాడు. అప్పుడు గుమ్మడి కాయల బరువును నేలే మోస్తుంది. చెట్టు మోయక్కర లేదు కాబట్టి సన్నటి కాండాల నిచ్చాడు. ఎంత బాగా ఆలోచించాడు. వాహ్! దేవుడు చాలా తెలివిగలవాడు. నేఉ తెలివి తక్కువగా ఆలోచించాను అనుకున్నాడా బ్రాహ్మణుడు. ప్రకృతిలో ఏది ఎక్కడ ఉండాలో అక్కడ అమరి ఉంటుంది. అప్పుడే సమతుల్యం జరిగి ప్రతి జీవి జీవించగలుగుతుంది. అలా జరగని నాడు అసమతుల్యత పెరిగి ప్రకృతి ప్రకోపిస్తుంది.

- డా.. కందేపి రాణీప్రసాద్., సిరికిల్ల

## డిసెంబర్ 24...
## అంతర్జాతీయ జీవ వైవిధ్య దినోత్సవం

భూమిపై జీవాల మధ్య భేదాన్నే 'జీవవైవిధ్యం' అంటాం. సృష్టిలో గల జీవరాశులలో ఏ ఒక్కటి అధికం కాదు, ఏదీ తక్కువ కాదు. అన్ని సమానమే. అన్ని ఒకదాని మీద ఒకటి ఆధారపడి జీవనం సాగిస్తుంటాయి. మనిషి తన ప్రతి అవస రానికి ప్రకృతి మీద ఆధార పడ తాడు. ప్రకృతి లేనిదే మనిషి జీవితం లేదు. ఇది గమనించిన భారతీయ ఋషులు జీవ వైవిధ్య చక్రం సక్రమంగా సాగేలా, మనిషి వాటిలో




కల్పించుకునే వీలు లేకుండా మానవ ధర్మాలను వివరించారు. అంతర్జాతీయ జీవవైవిధ్య దినోత్సవంను డిసెంబర్ 24 న జరుపుకుంటారు.

నేడు భూమిపై ఉన్న అనేక మిలియన్ల వివిధ జాతుల జీవ వైవిధ్యం సుమారు 3.5 బిలియన్ సంవత్సరాల పరిణామం. మన జీవన శైలితో పర్యావరణం కాలుష్యం చెందడంతో భూగోళం వేడెక్కిపోతుంది. దీంతో జీవ వైవిధ్యం దెబ్బతింటోంది. వివిధ కారణాల వల్ల ఎన్నో జీవ జాతులు అంతరించి పోతున్నాయి.

ప్రపంచంలోని 12 మహా జీవ వైవిధ్య ప్రాంతాలలో భారత దేశం ఒకటి. సుమారు 45 వేల వృక్ష జాతులు, దాదాపు 77 వేల జంతు జాతులు ఈ దేశంలో గతంలో ఉండేవి. కారణాంతరాల వల్ల అనేక జీవాలు కనుమరుగు అవుతు న్నాయి. నేడు జీవ సంపదలో 10 శాతానికిపైగా ప్రమాదంలో ఉంది. వాటిలో చాలా జాతులు అంతరించి పోయే దశలో ఉన్నాయి. గత కొన్ని దశాబ్దాలలో 50 శాతానికి పైగా అరణ్యాలు, 70 శాతానికి పైగా నీటి వనరులు మృగ్యమై పోయాయి. విస్తారంగా ఉన్న పచ్చిక బయళ్ళను స్వార్థ ప్రయోజనాల కోసం రూపుమాపడం జరిగింది. అరణ్యాలలోని వన్యప్రాణుల్ని వేటాడి మరీ అంత మొందించడం నిత్య కృత్యం అవుతున్నది.

వ్యవసాయంలో రసాయనిక ఎరువులకు, కీటక నాశనులకు ప్రాధాన్యత పెరిగింది. మందుల కంపెనీల లాభాపేక్ష వాటిని అధికంగా, విచక్షణా రహితంగా వాడేలా చేస్తున్నది. దీంతో నేలను, దానిపై నివసించే విలువైన జీవ సంపదను కోల్పోవాల్సి వస్తున్నది. అత్యధిక కీటక నాశనులను ఉత్ప త్తి చేసే దేశంగా భారత్ విరాజిల్లు తోంది. ఇటువంటి అవాంఛనీయ చర్యల వల్ల దారుణంగా నష్ట పోతున్నాం. అంతే కాదు ఎన్నో జీవ జాతులు కాల క్రమంలో అంతరించి పోయాయి.

భారత దేశంలో ఆదివాసులు (గిరిజనులు, కొండజాతి ప్రజలు) అధికంగా ఉన్నచోట జీవ వైవిధ్యం ఎక్కువగాను, పదిలంగానూ ఉంది. మన దేశంలో 53 మిలియన్ల కంటే ఎక్కువ మందే ఆదివాసులు నివసిస్తున్నారని సర్వేలు చెబు తున్నాయి. వారిలో దాదాపు 53 తెగలున్నాయి. మేఘాలయ, నాగా లాండ్, మిజోరాం, అరుణాచల్ ప్రదేశ్‌లో 80 శాతాని కంటే ఎక్కువ మంది గిరిజనులు ఉన్నారు. అక్కడే జన్యు వైవిధ్యం కూడా ఎక్కువగా ఉంది. ఎన్నో పంటలలో వైవిధ్యాలు, రకాలు, ఆదివాసులు నివాసాలున్న ప్రాంతాలలోనే అధికం. ఇటీవల జన్యుమార్పిడి కూడా జీవ వైవిధ్యాన్ని దెబ్బ తీస్తోంది. వీటిని రూపొందించే, ప్రవేశపెట్టే విషయాల్లో తగు జాగ్రత్తలు తీసుకోవాలి. రక్షణ సంబంధమైన నియంత్రణలను పాటించాలి. జన్యు మార్పిడి వల్ల వచ్చే ప్రభావాలు స్వల్ప కాలంలో, దీర్ఘకాలంలో ఎలా ఉంటాయో పూర్తి అధ్యయనం చేయకుండా వీటిని ఏ జీవ జాతుల్లోనూ ప్రవేశ పెట్ట కూడదు. తొందర పడితే ప్రస్తుతం మనుగడ లోని జీవజాతికే ప్రమాదం వాటిల్లు తుందనడంలో ఎటువంటి సందేహం లేదు.

ఈ సృష్టిలో అన్నిటిలో ఏకత్వం ఎంత ఉందో, భౌతికంగా, మానసికంగా భిన్నత్వం కూడా అంతే ఉంది. వైవిధ్యమే సృష్టి లక్షణం అంటారు స్వామి వివేకానంద. వ్యవసాయ పద్ధతులే కావచ్చు, జీవన విధానమే కావచ్చు, ఆహారపు అలవాట్లే కావచ్చు, అన్ని సృష్టి చక్రానికి లోబడే ఉంటాయి.

చెరువులో ఉండే కీటకాలను తిని కప్ప జీవిస్తుంది. కప్పను తిని పాము జీవిస్తుంది, పామును గద్ద తింటుంది, గద్ద మరణించాక దాన్ని క్రిములు తిని భూమిలో కలిపే స్తాయి. అది మొక్కలకు ఎరువుగా మారుతుంది. ఇదంతా ఒక గొలుసు కట్టు విధానం, ఒక నిరంతర ఆవృత వృత్తం. వీటిలో ఏ ఒక్క ప్రాణి అంతరించినా మిగితా అన్నిటి మీద ప్రత్యక్షంగా తీవ్ర ప్రభావం ఉంటుంది, మిగతా ప్రాణుల మీద పరోక్షంగా ముప్పు ఉంటుంది. ఇలా జగత్తులో అనేక వృత్తాలు ఉంటాయి. వాటిలో మనిషి ఏ మాత్రం జోక్యం చేసుకున్నా అది వినాశనానికి దారి తీస్తుంది, ఏ ఒక్క జీవి అంతరించినా, మానవ మనుగడ ప్రశ్నార్థకమవుతుంది.

అనారోగ్యాలకు చికిత్స, వైద్యం చేయడానికి జీవవైవిధ్యం చాలా ముఖ్యం. అనేక మొక్కలు, జంతు వులు, శిలీంద్రాలను మందుల తయారీకి వాడడం చూస్తున్నాం.

ప్రపంచ వ్యాప్తంగా ఏటా వేలాది జాతుల జీవరాశులు అంతరించి పోతున్నాయి. వాతావరణ సమ తుల్యానికి, పర్యావరణ పరి రక్షణకు జీవరాసులను కాపాడు కోవాల్సిన అవసరం అనివార్యంగా ఉంది. ప్రతి ఒక్కరూ సామాజిక బాధ్యతగా ఇందుకోసం చిత్తశుద్ధితో కృషి చేయాల్సిన తరుణం ఆసన్నమైంది.



-ఆర్కె సంగనభట్ల
9440595494

## సేంద్రియ వ్యవసాయాభివృద్ధికి ప్రోత్సాహం

వ్యవసాయ ఉత్పత్తుల్లో రసాయనిక అవశేషాలు ఉండడంతో దేశీయ ఉత్పత్తులు అంతర్జాతీయ మార్కెట్‌లో తిరస్కారానికి గురవుతున్నాయి. సేంద్రియ ఎరువులతో పండించిన పంటలకే అంతర్జాతీయంగా ఆదరణ లభిస్తోంది. దీంతో సేంద్రియ వ్యవసాయానికి కేంద్రం ప్రోత్సాహం ఇస్తోంది. ఈ నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం 2015లోనే పరంపరాగత్ కృషి వికాస్ యోజన పథకాన్ని ప్రవేశ పెట్టింది. ఈ పథకం అమలుకు 60



శాతం నిధులు ఇస్తూ 40 శాతం నిధులు రాష్ట్రాలు భరించాలని నిర్ణయించింది. 2015 వానాకాలం నుంచే ఈ పథకాన్ని ప్రవేశ పెట్టినా నిధులు కేటాయించని కారణంగా అమలుకు నోచుకోలేదు..అధిక దిగుబడులను ఆశించి రైతులు విచ్చల విడిగా రసాయనాలు, పురుగు మందులను వాడుతున్నందున భూసారం నాశనమవుతోందని గ్రహించి దానిని అరికట్టేందుకు దీనిని తీసుకుని వచ్చారు. సేంద్రియ వ్యవసాయాన్ని ప్రోత్సహించేందు ఎంపికైన ప్రతి రైతుకు మూడు విడతల్లో శిక్షణ కార్యక్రమాలు కూడా నిర్వహిస్తున్నారు. మొదటి స్థాయిలో విత్తనాలు సేకరించుకోవడంపై శిక్షణ ఉంటుంది. నర్సరీల ఏర్పాటు, సుడోమోనాస్‌తో విత్తన శుద్ధి ఏ విధంగా చేసుకోవాలో ఈ శిక్షణలో వివరిస్తారు. రెండో స్థాయిలో ఎరువులు, కంపోస్టు తయారు చేసుకునే విధానాలు, గట్లమీద చెట్లు పెంచుకునే విధానంపై శిక్షణ ఉంటుంది. మూడో స్థాయిలో సేంద్రియ ఎరువులు, జీవన పురుగు మందులైన జీవీమృతం, బీజామృతం, పంచగవ్వ ఎరువుల తయారీ వాడకంపై శిక్షణ ఇస్తారు. రసాయన మందులు విచ్చల విడిగా వాడిన ఆహార పదార్థాలు తినడం వలన ప్రాణాంతకమైన క్యాన్సర్, గుండె, ఊపిరితిత్తులకు సంబంధించిన వ్యాధులు సోకుతున్నాయి. నేషనల్ మిషన్ ఆన్ సస్టైనబుల్ అగ్రికల్చర్ (ఎన్ఎంఎస్ఏ) కింద అమలు చేస్తున్న పీకేవీవై పథకం కింద ఎంపిక చేసిన క్లస్టర్లలో మూడేళ్లపాటు అమలు చేసేందుకు సుదీర్ఘ ప్రణాళిక సిద్ధం చేశారు. ఎంపిక చేసిన గ్రామాల్లో పెద్ద ఎత్తున అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. సేంద్రియ వ్యవసాయం చేస్తున్న రైతుల క్షేత్రాలను పరిశీలించేందుకు పర్యటనలు నిర్వహించనున్నారు. మూడేళ్ల తర్వాత వచ్చే దిగుబడులకు గ్రేడింగ్ ఇవ్వడం, మార్కెటింగ్ సదుపాయాలు కల్పించడం లాంటి బాధ్యతలను కూడా ప్రభుత్వాలే తీసుకునే అవకాశాలున్నాయి. ఈ నేపథ్యంలో తక్కువ ఖర్చుతో ఎక్కువ దిగుబడులు వచ్చే విధంగా సేంద్రియ వ్యవసాయం చేయవచ్చని అధికారులు రైతులకు వివరిస్తున్నారు. ఈ పథకం కింద 50 ఎకరాలకు ఒక క్లస్టర్‌గా పరిగణిస్తున్నారు. ఇందులో ఒక్కో రైతు ఒక ఎకరం మాత్రమే ఎంపిక చేశారు. ఎంపిక చేసిన ప్రతి క్లస్టర్‌కు మూడేళ్లపాటు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు 60:40 ప్రాతిపదికన నిధులు మంజూరు చేస్తాయి. ఇందులో భాగంగా సేంద్రియ ఎరువులను తయారు చేసుకునేందుకు 5 వేల విలువైన పోర్టబుల్ వర్మీ బెడ్స్ సరఫరా చేస్తారు. భూమిలో లభించే నత్రజని, భాస్వరం, పొటాష్ లాంటివి అభివృద్ధి చేసుకునేందుకు బాక్టీరియాను సరఫరా చేస్తున్నారు. పశువుల పేడ, మూత్రం ద్వారా జీవామృతం, బాజామృతం, పంచగవ్వ లాంటివి తయారు చేసుకునేందుకు సహకారం అందిస్తున్నారు. విత్తన శుద్ధికి, గట్లపై చెట్లు పెంచుకునేందుకు, కస్టమ్స్ హైరింగ్ సెంటర్ల నుంచి వ్యవసాయ పరికరాలు అద్దెకు తెచ్చుకునేందుకు కూడా రైతుకు నిధులు మంజూరు చేస్తున్నారు. అలాగే రైతులకు విజ్ఞాన యాత్రలు కూడా నిర్వహిస్తారు. ప్రతి క్లస్టర్‌కూ ఆర్గానిక్ ఫామింగ్ యాక్షన్ ప్లాన్ సిద్ధం చేశారు. జిల్లాలో ప్రధానంగా వరి, కూరగాయల సాగును ప్రోత్సహించాలని నిర్ణయించారు. ఆర్గానిక్ ఫామింగ్ చేసేందుకు ఎంపిక చేసిన ఎకరం భూమి చుట్టూ కందకాలు ఏర్పాటు చేస్తున్నారు. ఎకరం చుట్టూ గట్లుపై భూసారం పెంచేందుకు గ్లరిసిడియా జాతి మొక్కలను పెంచాలని నిర్ణయించారు. రైతులకు సుడోమోనాస్ బయోఫెస్టిసైడ్ సరఫరా చేశారు.ఎంపిక చేసిన రైతులను సమీకరించి వారిని గ్రూపులుగా తయారు చేసేందుకు ప్రతి క్లస్టర్‌కు 10 వేల చొప్పున విడుదల చేశారు. క్షేత్రస్థాయి పర్యటనకు వెళ్లేందుకు ప్రతి గ్రూపుకు మరో 10 చొప్పున ఇచ్చారు. ఈ నేపథ్యంలో సేంద్రియ వ్యవసాయం, దాని ఉపయోగాలపై విస్తృతంగా ప్రచారం చేయాలని అధికారులను ఆదేశించింది. మూడేళ్లపాటు నిర్వహించే ఈ కార్యక్రమంలో రైతులు నష్టపోకుండా ఉండే విధంగా ఒక్కో రైతుకు సంబంధించి ఒక ఎకరం భూమిలో మాత్రమే సేంద్రియ వ్యవసాయం చేయాలని సంకల్పించారు. ఈ వ్యవసాయం చేయడంలో ముందు కొన్ని ఇబ్బందులు ఎదురైనా మున్ముందు అనేక ప్రయోజనాలు ఉంటాయని వ్యవసాయ అధికారులు రైతులకు వివరిస్తున్నారు.

## భారీగా పెరుగుతున్న చలితీవ్రత

తెలుగు రాష్ట్రాలను చలి వణికించేస్తోంది. రోజురోజుకీ ఉష్ణోగ్రతల శాతం పడిపోతోంది. ఐదారు డిగ్రీలకు ఉష్ణోగ్రతల శాతం పడిపోతోంది. విశాఖ మన్యం చలి గుప్పెట్లో వణికుతోంది. రాత్రిళ్లు హైదరాబాద్ సహా అంతటా చలి పెరుగుతోంది. విశాఖ ఏజెన్సీలో 6 డిగ్రీలకు మించి నమోదు కావటంలేదు. ఆంధ్రా ఊటీగా పేరొందిన లంబసింగిలో కనిష్ట ఉష్ణోగ్రతలకు పడిపోయింది. నగరాల్లోనే చలి వణికిస్తోందనుకుంటే.. ఇక విశాఖ మన్యంలో ఉష్ణోగ్రతలు గజగజలాడిస్తున్నాయి. ప్రతిసారీ అత్యల్ప ఉష్ణోగ్రతలు నమోదయ్యే లంబసింగిలో కనిష్ఠ ఉష్ణోగ్రత చేరుకుంది. దాంతో అక్కడ సాయంత్రం అయ్యేసరికే అంతా నిర్మానుష్యంగా మారుతోంది. రాత్రిపూట అస్సలు ఎవరూ బయటకు రావడం లేదు. మరోవైపు ఇదే సమయంలో అక్కడ పర్యాటకుల సందడి కూడా పెరుగుతుంది. అంబసింగితో పాటు ఇతర ప్రాంతాల్లో కూడా ఉష్ణోగ్రతలు దారుణంగా పడిపోయాయి. విశాఖ ఏజెన్సీలో చలితీవ్రత అధికంగా ఉండటంతో ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారు. ఉత్తరాది నుంచి వీస్తున్న శీతలగాలుల ప్రభావంతో ఉష్ణోగ్రతలు పడిపోతున్నాయి. సాయంత్రం అయితే.. బయటకురావడానికి ప్రజలు వెనుకాముందా డుతున్నారు. ఉన్నవాళ్లు ఉన్నిదుస్తులతో తిరుగుతుంటే.. లేనివారు మంటలు వేసుకొని చలి పులి నుంచి తప్పించుకొంటున్నారు. వచ్చే రెండు, మూడు రోజుల్లో చలి మరింత పెరిగే అవకాశముందని వాతావరణ శాఖ తెలిపింది. ఆకాశం పూర్తి నిర్మలంగా ఉండడం, ఎక్కడా తేమ లేకపోవడం చలి తీవ్రత మరింత పెరిగేందుకు దోహదపడుతోందని తెలిపారు. దక్షిణ భారతదేశంలో ఈశాన్య రుతుపవనాలు బలహీనం కావడం, బంగాళాఖాతంలో ఎటువంటి అల్పపీడనం లేకపోవడం వంటి కారణాలతో చలిగాలులు ఉత్తర భారతదేశం నుంచి తెలంగాణ, కోస్తా మీదుగా దిగువన కర్ణాటక వరకు విస్తరిస్తున్నాయి. తెలుగు రాష్ట్రాల చుట్టూ ఉన్న విదర్భ, ఒడిశా, ఛత్తీస్‌గఢ్, మధ్యమహారాష్ట్రలు ఇప్పటికే చలి గుప్పిట్లో చిక్కుకున్నాయి. ఆ ప్రభావం తెలంగాణ, కోస్తాలపై పడింది. రాత్రి ఉష్ణోగ్రతలు రోజురోజుకూ పడిపోతున్నాయి. తెలంగాణ, ఉత్తర కోస్తా, కోస్తాల్లో శివారు ప్రాంతాల్లో చలి తీవ్రత ఎక్కువగా ఉంటోంది. మధ్య భారతంలో నెలకొన్న అధిక పీడనం ప్రభావంతో చలిగాలులు నేరుగా తెలుగు రాష్ట్రాలను తాకుతున్నాయని వాతావరణ శాఖ అధికారులు



వివరించారు. మంచు క్రమేపీ పెరుగుతుండడం కూడా చలికి ఒక కారణమన్నారు. రేడియేషన్ ప్రభావంతో భూమి త్వరగా చల్లబడుతోందని,అందువల్లే రాత్రి ఉష్ణోగ్రతలు కనీస స్థాయికి పడిపోతున్నాయని వివరించారు. పూర్తిగా పొడి వాతావరణమే ఉంటుందని వాతావరణ శాఖ తెలిపింది. మంచు ఎక్కువగా కురుస్తుందని, రాత్రి ఉష్ణోగ్రతలు బాగా పడిపోతాయని పేర్కొంది. తేమ శాతం కూడా క్రమంగా తగ్గుతోందని, దీనివల్ల చలిగాలులు పెరిగే అవకాశం వున్నదని వివరించింది. దట్టమైన అటవీ ప్రాంతాల్లో మైనస్ డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశముంది. బంగాళాఖాతంలో వాతావరణ మార్పులు వచ్చేవరకు చలిగాలులు ఉంటాయని పేర్కొంది.

## అధికారిక లాంఛనాలతో కైకాల అంత్యక్రియలు: తలసాని

హైదరాబాద్,డిసెంబర్23(ప్రజామంటలు): నవరస నట సార్వభౌముడు కైకాల సత్యనారాయణ అంత్యక్రియలు అధికారిక లాంఛనాలతో నిర్వహించనున్నట్లు రాష్ట్ర సినిమాటోగ్రఫి మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ వెల్లడించారు. జూబ్లీహిల్స్‌లోని నివాసానికి వెళ్లి కైకాల మృతదేహంపై పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ ఆదేశాల మేరకు కైకాల అంత్యక్రియలు



ప్రభుత్వపరంగా నిర్వహించేందుకు అధికారులు అన్ని ఏర్పాట్లు చేస్తున్నారని వెల్లడించారు. మూడు తరాల పాటు అనేక చిత్రాలు, వివిధ పాత్రలలో తన నటనతో ప్రేక్షకులను ఆకట్టుకున్న సత్యనారాయణ మృతి తెలుగు చలనచిత్ర పరిశ్రమ కు తీరని లోటని మంత్రి అన్నారు.

## పివికి భారతరత్న ప్రకటించాలి

### కేంద్రాన్ని డిమాండ్ చేసిన మంత్రి తలసాని

హైదరాబాద్,డిసెంబర్23(ప్రజామంటలు):భారత మాజీ ప్రధాని పీవీ నర్సింహా రావుకు కేంద్ర ప్రభుత్వం భారతరత్న పురస్కారం ప్రకటించాలని మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ డిమాండ్ చేశారు. ప్రస్తుతం కొనసాగుతున్న పార్లమెంట్ శీతాకాల సమావేశాల్లోనే పీవీ నర్సింహారావుకు భారతరత్న పురస్కారం అందజేయనున్నట్లు ప్రకటించాలన్నారు. పీవీ 18వ వర్ధంతి సందర్భంగా మంత్రి తలసాని.. పీవీ మార్గ్‌లోని పీవీ ఘాట్ దగ్గర ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. పీవీ గొప్ప రాజనీతిజ్ఞుడని, బహుభాషా కోవిదుడని మంత్రి గుర్తుచేసుకున్నారు. నూతన ఆర్థిక సంస్కరణలతో దేశాన్ని అభివృద్ధి పథంలోకి తీసుకొచ్చిన మహోన్నత వ్యక్తి అని కొనియాడారు. పీవీ శత జయంతి వేడుకలను తెలంగాణ ప్రభుత్వం ఏడాదిపాటు నిర్వహించి ఆయన సేవలను స్మరించుకున్నదని తలసాని చెప్పారు.

## దేశప్రతిష్టను పెంచిన దార్శనికుడు

### పివికి నివాళి అర్పించిన ఎర్రబెల్లి

హనుమకొండ,డిసెంబర్23(ప్రజామంటలు): మాజీ ప్రధాని పీవీ నరసింహారావు దేశ ప్రతిష్టను పెంచిన గొప్ప నాయకుడని మంత్రి ఎర్రబెల్లి



దయాకర్ రావు అన్నారు. దివంగత ప్రధాని వర్ధంతి సందర్భంగా హనుమకొండలోని పీవీ విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. పీవీ నరసింహారావు ప్రధానిగా ఉన్నప్పుడు దేశం చాలా ముందుకెళ్లిందనీ, నిజాయితీగా పనిచేసిన నాయకుడుగా పేరు తెచ్చుకున్నారని కొనియాడారు. ఆ మహానుభావుడు తెలంగాణ వాడు కావడం, అందులోనూ వరంగల్ బిడ్డ అవ్వడం మనందరికీ గర్వకారణమని చెప్పారు. ప్రధానిగా ఎలా ఉండాలి? ముఖ్యమంత్రిగా ఎలా ఉండాలి? అని నిరూపించిన మహానుభావుడు పీవీ నరసింహారావు అన్నారు. అంత గొప్ప వ్యక్తికి నివాళులు అర్పించడం అదృష్టంగా భావిస్తున్నాను అని చెప్పారు.

## తొలి మహిళా ఫైటర్ పైలట్ సానియా

న్యూఢిల్లీ,డిసెంబర్23(ప్రజామంటలు): మహిళలు విద్య, ఉద్యోగం, వ్యాపార రంగాల్లోనే కాదు.. దేశ భద్రతలోనూ సత్తా చాటుతున్నారు. గగన విహారం చేయడమే కాదు, యుద్ధ విమానాలు నడపగలం అంటున్నారు. తాజాగా ఉత్తర్ ప్రదేశ్, మిర్జాపూర్ లోని జసోవర్‌కి చెందిన సానియా మిర్జా..



ఇండియన్ ఎయిర్ ఫోర్స్ ఫైటర్ పైలెట్‌గా ఎంపికైంది. ఈమె దేశంలోనే తొలి ముస్లిం ఫైటర్ పైలెట్ కావడం విశేషం. సానియా తండ్రి టీవీ మెకానిక్. చిన్నప్పటి నుంచి ఆమె దేశానికి సేవలందించాలని కలలు కనేది.అవనీ చతుర్వేది లాంటి మహిళా ఫైటర్ లాంటి పైలట్లను ఆదర్శంగా తీసుకొని డిఫెన్స్ అకాడమీలో చేరింది. అందులో భాగంగానే ఎన్ డీఏ పరీక్షలకు హాజరై 149వ ర్యాంక్ సాధించింది. దేశంలోని తొలి మహిళా ఫైటర్ పైలటే కాకుండా ఉత్తరం ప్రదేశ్ తొలి మహిళ పైలట్ గా చరిత్రకెక్కింది. ఈ నెల 27న పుణెలోని ఎన్డీయే ఖడక్వాస్లా అకాడమీలో చేరనుంది.

## ప్లాస్టిక్ నిషేధాజ్ఞలు ఉల్లంఘిస్తే జరిమానా

ఖమ్మం,డిసెంబర్23(ప్రజామంటలు): ప్లాస్టిక్ రహిత పంచాయితీల కోసం చేస్తున్నకృషిలో అందరూ కలసి రావాలని పంచాయితీ అధికారి పిలుపు నిచ్చారు. పారిశుధ్యాన్ని కాపాడేందుకు ప్రజలు సహకరించాలని అన్నారు. ఇళ్లల్లో దుకాణాల్లో, వివిధ ప్రాంతాల్లో చెత్త, ప్లాస్టిక్ వ్యర్థాలు, కొబ్బరి చిప్పలు రహదారుల వెంబడి పడేసేవారిని గుర్తించి చట్టరిత్యా చర్యలు తీసుకుంటామన్నారు. ప్రతీ గ్రామ పంచాయతీలో డంపింగ్ యార్డుల నిర్మాణం చేపడ్తున్నామని అన్నారు.

గ్రామాల్లో సేకరించిన చెత్తను డంపింగ్‌యార్డులకు తరలించేందుకు స్వచ్ఛభారత్ గ్రామిణ్ ద్వారా రిక్షాల పంపిణీ చేపడ్తున్నట్లు చెప్పారు. గ్రామ పంచాయతీల్లో పారిశుద్ధ్యానికి అత్యంత ప్రాధాన్యం ఇస్తున్నట్లు చెప్పారు.

# కేంద్ర ప్రభుత్వ విధానాలపై నిరసన

### బిఆర్ఎస్ ఆధ్వర్యంలో రైతుల ధర్నా

### కల్లాల నిర్మాణంపై కళ్లమంట తగదంటూ నినాదాలు

నిజామాబాద్,డిసెంబర్23(ప్రజామంటలు): కేంద్రప్రభుత్వ విధానా లను నిరసిస్తూ రాష్ట్ర వ్యాప్తంగా బిఆర్ఎస్ ఆధ్వర్యంలో రైతులు ధర్నాలు చేపట్టారు. టిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటీఆర్ పిలుపు మేరకు శుక్రవారం నిజామాబాద్ జిల్లాలో బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తల, రైతుల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున మహా ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ పన్నుల ప్రభుత్వం మోడిది అని, పనుల ప్రభుత్వం కెసిఆర్‌ది అని అన్నారు. రైతుల కల్లాల డబ్బులు రైతులకే చెల్లాలని నినాదాలు చేశారు. మోదీ సర్కార్ రైతు వ్యతిరేక విధానాల పై నిరసనలు చేశారు. పంట కల్లాలకు ఉపయోగించిన నిధులు తిరిగి ఇవ్వా లని కేంద్రం ఒత్తిడి తేవడం హీనమైన చర్య అని నాయకులు మండిపడ్డారు.రాష్ట్ర ప్రభుత్వం రైతులకు చేస్తున్న అభివృద్ధిని చూసి ఓర్వలేక కేంద్ర ప్రభుత్వం లేక రాసారని వాపోయారు. పంట కల్లాలు నిర్మిస్తే తప్పేందంటూ అన్నదాతలు కేందప్రభు త్వాన్ని నిలదీశారు. తెలంగాణపై కేంద్రం కక్షపూరితంగా వ్యవహరిస్తున్నదని తీవ్ర స్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో పంట కల్లాలను కడితే.. కేంద్రానికి ఎందుకు కడుపు మంట? అని మండిపడ్డారు. దేశంలో ఎక్కడా లేనవిధంగా అన్నదాతకోసం కల్లాలు నిర్మిస్తేమోడీ సర్కారు కళ్ళలో నిప్పులు పోసుకుంటున్నదని ధ్వజమెత్తారు. తెలంగాణ రైతులంటే కేంద్రానికి చాలా చిన్న చూపు కనిపిస్తోందన్నారు. పైగా కల్లాల కోసం వినియోగించిన నిధులను తిరిగి రాష్ట్ర ప్రభుత్వం చెల్లించాలని కేంద్రం కోరడం సిగ్గుచేటన్నారు. ఉపాధి హామీ నిధుల మళ్లింపు అంటూ దుష్ప్రచారం చేస్తున్నది రైతులకు అత్యంత ఉపయుక్తంగా ఉండే వ్యవసాయ కల్లాలపై కేంద్రం కుట్రపూరితంగా వ్యవహరిస్తున్నదని ఆరోపించారు. రైతులకు కలుగుతున్న ప్రయోజనాన్ని పట్టించుకోకుండా కేవలం తెలంగాణ ప్రభుత్వాన్ని బద్నాం చేసే పనిలో కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం పనిచేస్తున్నదని విమర్శించారు. చేపలు ఆరబెట్టు కునేందుకు ఇతర రాష్ట్రాల్లో నిర్మిస్తున్న కల్లాలకు అభ్యంతరం చెప్పని మోడీ సర్కారు?.. తెలంగాణ రైతులు కట్టుకున్న కల్లాలకు మాత్రమే ఎందుకు వ్యతిరేకిస్తోందని ప్రశ్నించారు. ఉపాధి హామీ పథకాన్ని వ్యవసాయానికి అనుసంధించాలని తెలంగాణ ప్రభుత్వంతో పాటు బిఆర్ఎస్ తరఫున ఎన్నో ఏండ్ల నుంచి కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామన్నారు. రైతులకు, వ్యవసాయా నికి ఎంతో ఉపయుక్తంగా ఉండే తమ సూచనలను కేంద్రం పట్టించుకోకుండా.. ఉపాధి హామీ పథకాన్ని దురుద్దేశ పూర్వ కంగా నీరుగార్చే కుట్రలు కొనసాగిస్తుందని విమర్శించారు. వ్యవసాయ రంగంలో దేశానికి ఆదర్శంగా తెలంగాణ రాష్ట్రం నిలిచిందని? రాష్ట్ర ప్రభుత్వ కార్యక్రమాలు, పథకాలతో వ్యవసాయ రంగంలో గణనీయమైన ప్రగతి సాధించిందన్నారు. తెలంగాణ రైతుల ప్రగతిని ఓర్వలేకనే కేంద్రం కక్ష కట్టిందన్నారు.

## వ్యవస్థలను భ్రష్టు పట్టించిన మోడీ

### - పేర్ల మార్పుపై మండిపడ్డ కూనంనేని

హైదరాబాద్,డిసెంబర్23(ప్రజామంటలు): నరేంద్ర మోదీ పాలనలో ప్రభుత్వ వ్యవస్థలన్ని భ్రష్టు పట్టాయని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు ధ్వజమెత్తారు. కేంద్రాన్ని ప్రశ్నించే వారిని అణిచివేయడం, ఈడీ, సీబీఐ దాడులతో బెదిరించడం మోదీకి ప్రభుత్వానికి పరిపాటిగా మారిందని మండిపడ్డారు. ఈ ఎనిమిదేండ్ల కాలంలో ప్రజల కోసం మోదీ ఒక్క మంచి పని కూడా చేయలేదని గుర్తు చేశారు. హైదరాబాద్ నారాయణ గూడలోని సీపీఐ రాష్ట్ర కార్యాలయంలో కూనంనేని సాంబశివరావు మీడియాతో మాట్లాడారు. మోదీ ప్రభుత్వం రాజ్యాంగ సంస్థలను నిర్వీర్యం చేస్తున్నదని ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణ ప్రభుత్వం తాను ఇచ్చిన హామీలను అమలు చేసినట్టు నిరూపిస్తే చెప్పుతో కొట్టుకుంటానని బండి సంజయ్ అంటున్నాడు. కేంద్ర ప్రభుత్వం కూడా పలు హామీలిచ్చి అమలు చేయలేదు. మరి కేంద్రం అమలు చేయనందుకు కూడా చెప్పుతో కొట్టుకుంటాడా? అని సాంబశివరావు ప్రశ్నించారు. ప్రతి సంవత్సరం రెండు లక్షల ఉద్యోగాలు అన్నారు. ఆ మాటను కూడా గాలికి వదిలేశారని ధ్వజమెత్తారు. రైతుల ఆదాయం రెట్టింపు చేస్తామన్నారు. అది నెరవేరలేదు. నల్ల ధనం తీసుకొచ్చి నిరుపేదల ఖాతాల్లో రూ. 15 లక్షలు జమ చేస్తామని చెప్పారు. అది కూడా నెరవేరలేదని సాంబశివరావు మండిపడ్డారు. అమిత్



షా పేరులోనే ముస్లిం పేరు ఉంది. అతని పేరు పార్శీ భాషకు చెందినది అని సాంబశివరావు తెలిపారు. దేశంలోని క్రిస్టియన్లు, ముస్లింలందరి పేర్లు మారుస్తారా? ఇతరుల పేర్లు, పట్టణాల పేర్లు మార్చే ముందు అమిత్ షా తన పేరును మార్చుకోవాలని సూచించారు. దేశంలో అనేక పట్టణాలకు ఇంగ్లీష్ పేర్లు ఉన్నాయి. వాటిని కూడా మారుస్తారా? అని ప్రశ్నించారు. ఏకపక్షంగా పట్టణాల పేర్లు ఎలా మారుస్తారు? కరీంనగర్‌ను కరినగర్‌గా పిలవడం సరికాదన్నారు. ఆనాడు పేర్లు మార్చిన గజిని మహమ్మద్, గోరీ మహమ్మద్, ఔరంగాజేబ్‌కు మీకు తేడా ఏంటి అని ప్రశ్నించారు. పేర్లు మార్చేందుకు మీరు ఎవరు అని సాంబశివరావు అడిగారు.

## తిరుమలలో అధ్యయనోత్సవాలు ప్రారంభం

### స్వామి దర్శనం కోసం కొనసాగుతున్న రద్దీ

తిరుమల,డిసెంబర్23(ప్రజామంటలు): తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామివారి ఆలయంలో 25 రోజుల పాటు జరుగనున్న అధ్యయనోత్సవాలు ప్రారంభమయ్యాయి. ఇందులో



భాగంగా రాత్రి 7.30 నుంచి 8.30 గంటల వరకు రంగనాయకుల మండపంలో అధ్యయనోత్సవ కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు ఆలయ అధికారులు తెలిపారు. ధనుర్మాసంలో వైకుంఠ ఏకాదశికి 11 రోజులు ముందు నుంచి శ్రీవారి సన్నిధిలో అధ్యయనోత్సవం నిర్వహించడం ఆనవాయితీగా వస్తోందని వివరించారు. ఈ సందర్భంగా స్వామివారి ప్రాశస్త్యంపై 12 మంది ఆళ్వార్లు రచించిన దివ్యప్రబంధ పాశు రాలను శ్రీవైష్ణవ జియ్యంగార్లు గోష్ఠిగానం చేస్తారని అన్నారు. ఆళ్వార్ దివ్యప్రబంధంలోని 4 వేల పాశురాలను 25 రోజుల పాటు పారాయణం చేస్తారని పేర్కొన్నారు. తొలి 11 రోజులను పగల్‌పత్తు అని, మిగిలిన 10 రోజులను రాపత్తు అని వ్యవహరిస్తారని తెలిపారు. 22వ రోజున కణ్ణినున్ శిరుత్తాంబు, 23వ రోజున రామానుజ నూట్రందాది, 24వ రోజున శ్రీవరాహస్వామివారి సాత్తుమొర, 25వ రోజున అధ్యయనోత్సవాలు పూర్తవుతాయని వివరించారు. తొలిరోజు నిర్వహించిన అధ్యయనోత్సవాల్లో తిరుమల పెద్దజీయర్‌స్వామి, చిన్న జీయర్‌స్వామి తదితరులు పాల్గొన్నారు. మరోవైపు తిరుమల క్షేత్రంలో భక్తుల రద్దీ కొనసాగుతుంది. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులతో 31 కంపార్టుమెంట్లు నిండిపోయాయి. టోకెన్లు లేని భక్తులకు 30 గంటల్లో సర్వదర్శనం కలుగుతుందని టీటీడీ అధికారులు వెల్లడించారు. నిన్న స్వామివారిని 63,145 మంది భక్తులు దర్శించుకోగా 22,411 మంది తలనీలాలు సమర్పించుకున్నారు. భక్తులు సమర్పించుకున్న కానుకల ద్వారా హుండీ ఆదాయం రూ.4.39 కోట్లు వచ్చిందని తెలిపారు. సుప్రీం కోర్టు జడ్జి జస్టిస్ రామసుబ్రహ్మణ్యం దంపతులు స్వామివారిని దర్శించుకున్నారు. టీటీడీ చైర్మన్ వైవి సుబ్బారెడ్డి జస్టిస్‌కు ఆలయ మర్యాదల ప్రకారం స్వాగతం పలికారు. అనంతరం వేదపండితులు ఆశీర్వచనాలు అందజేశారు. రంగనాయకుల మండపంలో టీటీడీ చైర్మన్ ప్రసాదం, శ్రీవారి చిత్రపటాన్ని అందజేశారు.

## డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లతో సామాన్యులకు భరోసా

### అనేక గ్రామాల్లో పోటీపడి నిర్మిస్తున్న నేతలు

### ఆదర్శ కాలనీలుగా రూపుదిద్దుకుంటున్న ఆవాసాలు

హైదరాబాద్,డిసెంబర్23(ప్రజామంటలు): రాష్ట్రవ్యాప్తంగా గత ఐదారేళ్లుగా అనేక నియోజకవర్గాల్లో డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల నిర్మాణం శరవేగంగా సాగుతున్నాయి. కొన్ని గ్రామాల్లో ఇళ్లను ప్రారంభించారు. బంగారు తెలంగాణకు ఈ గ్రామాలు బాట



వేయాలన్న సిఎం కెసిఆర్ పిలుపుతో శరవేగంగా ఇళ్ల నిర్మాణాలు సాగుతున్నాయి. అనేక జిల్లాల్లో కార్యక్రమాలు జోరుగా సాగుతున్నాయి. ఈ సందర్భంగా సీఎం స్పందిస్తూ డబుల్ బెడ్‌రూం ఇళ్ల నిర్మాణం ఓ గొప్ప ముందడుగన్నారు. అన్ని హంగులతో సకల సౌకర్యాలతో ప్రభుత్వమే ఇళ్లు నిర్మించి ఇవ్వడంతో లబ్ధిదారులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ప్రధానంగా మంత్రులు, ఎమ్మెల్యేలు కనీసం ఓ గ్రామంలో ఆదర్శంగా నిర్మించేలా కార్యక్రమాలు శరవేగంగా సాగుతున్నాయి. సకల హంగులతో పక్కా వాస్తుతో నిర్మించిన డబుల్ బెడ్ రూం ఇళ్లను ఆయా గ్రామాల్లో నేతలు స్వయంగా పరిశీలించారు. రహదారులు, మురికికాలువల నిర్మాణ తీరును అధికారులను అడిగి తెలుసుకుంటున్నారు. సిఎం కెసిఆర్ ఆలోచనలకు అనుగుణంగా ప్రజల వారి కలను సాకారం చేస్తున్నారు. డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల నిర్మాణం అభివృద్ధిలో దేశానికే ఆదర్శంగా అనేక గ్రామాలు నిలిచాయనడంలో సందేహం లేదు. వీటి స్ఫూర్తితో గ్రామాలన్నీ ముందుకు సాగాలని సీఎం కేసీఆర్ ఆశయమన్నారు. సీఎం మార్గదర్శకత్వంలో రూపుదిద్దుకున్న అనేక గ్రామాలు ఎన్నో ప్రత్యేకతలు సంతరించుకుంటున్నాయి. మరోవైపు మిషన్ భగీరథ ద్వారా ప్రతి ఇంటికి తాగునీరు వసతి కల్పించారు. మిషన్ కాకతీయ కింద ప్రత్యేక ప్రణాళికతో గ్రామాల్లో చెరువులు, వాగులపై చెక్‌డ్యాంల నిర్మాణంతో సమృద్ధిగా నీటి నిల్వకు అవకాశం ఏర్పడింది. ఈ గ్రామాలు తెలంగాణలో ఇతర గ్రామాలకు ఆదర్శం కాబోతున్నాయి. తమకు సొంతింటి కలను నిజం చేసిన సిఎం కెసిఆర్‌కు అనేక గ్రామాల ప్రజలు కృతజ్ఞతలు తెలుపుకుంటున్నారు. గృహప్రవేశాలు జరుపుకున్న పేద ప్రజలు సంబరాల్లో మునిగి తేలుతున్నారు. తమ కల నెరవేరిందని ఆనందాన్ని పంచుకుంటున్నారు. డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు తమ జీవితాల్లో వెలుగు నింపాయని పండుగ చేసుకుంటున్నారు. కొన్నిచోట్ల పెంకుటిళ్ల లో ఉన్న తమకు డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు కట్టించి తమను ఆదుకున్నారని వారు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. గేటెడ్ కమ్యూనిటి ఇళ్ల తరహాలో ఇళ్లను నిర్మిస్తున్నారు. రానున్న రోజుల్లో ఇక సొంతింటి స్థలాల్లో ఇళ్లు నిర్మించుకునే వారికి 3 లక్షలు ఇవ్వాలని కూడా ప్రభుత్వం నిర్ణయించింది.

## పిల్లల కోసం తల్లిదండ్రుల ఆందోళన

సంగారెడ్డి,డిసెంబర్23(ప్రజామంటలు): సిర్గాపూర్ మండలం నల్లవాగు సాంఘిక గురుకుల బాలుర హాస్టల్ వద్ద ఉద్రిక్తత నెలకొంది. క్రిస్మస్ పండుగకు విద్యార్థులను పంపేందుకు ప్రిన్సిపాల్ పాండు నాయక్ నిరాకరించారు. గేటుకు తాళం వేసి తల్లిదండ్రులు హాస్టల్ ఆవరణలోకి రాకుండా అడ్డుకున్నారు. దీంతో తమ పిల్లలను తీసుకెళ్లేందుకు వచ్చిన తల్లిదండ్రులు ఆందోళనబాట పట్టారు. రోడ్డుపై బైఠాయించి ధర్నాకు దిగారు. క్రిస్మస్ సెలవులకు పిల్లలను పంపకపోవడంతో పేరెంట్స్ ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఉదయం 6గంటల నుంచి ఎదురుచూస్తున్న ప్రిన్సిపల్ పట్టించుకోవడం లేదని మండిపడుతున్నారు. కనీసం పిల్లలతో మాట్లాడేందుకు సైతం అనుమతించడం లేదని వాపోతున్నారు.

## త్వరలోనే బిజెపి పీడ విరగడ

### కేంద్రం తీరుకు నిరసనగా ధర్నాలో మంత్రి

నిర్మల్,డిసెంబర్23(ప్రజామంటలు): తెలంగాణ పట్ల కేంద్రం అవలంబిస్తున్న కక్షపూరిత విధానాన్ని విడనాడాలని అటవీ, పర్యావరణ, న్యాయ, దేవాదాయ శాఖ మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి అన్నారు. ఉపాధి నిధులతో రైతు కల్లాలు నిర్మిస్తే దానిని తప్పుపట్టడమేంటని అన్నారు. రైతులకు మేలుచేసే పనులు చేస్తే తప్పేంటని అన్నారు. నిర్మల్ జిల్లా కేంద్రంలో మంత్రి ఆధ్వర్యంలో రైతాంగ విధానాలకు వ్యతిరేకంగా



ప్రొఫెసర్ జయశంకర్ సర్ చౌరస్తా వద్ద కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా జరిగిన ధర్నాలో ఆయన మాట్లాడారు. త్వరలోనే దేశానికి బీజేపీ పీడ విరగడ అవుతుందని, సీఎం కేసీఆర్ సారధ్యంలో వివిధ పార్టీలతో కలిసి కేంద్రంలో అధికారంలోకి వస్తుందని ధీమాను వ్యక్తం చేశారు. ఉపాధి హామీ పథకంలో భాగంగా రైతులు నిర్మించుకున్న పంట ఆరబోత కల్లాలపై కేంద్రం కక్ష పూరితంగా వ్యవహరిస్తున్నదని ధ్వజమెత్తారు. దీనిని జీర్ణించుకోలేక మోదీ ప్రభుత్వానికి కడుపు మంటగా ఉందని ఆగ్రహం వ్యక్తంచేశారు. ఇతర రాష్ట్రాల్లో చేపల ఆరబోతకు కల్లాల నిర్మాణం జరుగుతుంటే తెలంగాణలో రైతులు పంట ఆరబెటటెందుకు నిర్మించుకున్న కల్లాలకు నిధులు ఇవ్వబోమని అనడం తెలంగాణపై వివక్షకు నిదర్శనమని అన్నారు. నిర్మల్ జిల్లాలో రూ. 12 కోట్లతో 19 వేల కల్లాలను నిర్మించుకున్నారని, ఇప్పుడు వాటికి నిధులు ఇవ్వమంటే రైతులు ఎక్కడికి పోవాలని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు విఠల్ రెడ్డి, రేఖా శ్యాంనాయక్, జడ్పీ చైర్ పర్సన్ విజయలక్ష్మి రెడ్డి, రైతులు, బీఆర్ఎస్ శ్రేణులు పాల్గొన్నారు. అనంతరం రైతులతో కలిసి ఎమ్మెల్యేలు, నాయకులు అదనపు కలెక్టర్ రాంబాబుకు వినతి పత్రం అందజేశారు.

## సత్యానారాయణ మృతి తీరనిలోటు


### సంతాపం ప్రకటించిన బండారు దత్తాత్రేయ

హైదరాబాద్,డిసెంబర్23(ప్రజామంటలు): సీనియర్ నటులు, మాజీ పార్లమెంట్ సభ్యులు కైకాల సత్యనారాయణ మృతి పట్ల హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ తన ప్రగాఢ సంతాపాన్ని తెలియజేశారు. కైకాల సత్యనారాయణ తెలుగు సినీ పరిశ్రమలో అనేక పాత్రలు పోషించి, సుమారు 750 చలన చిత్రాలలో నటించి నట సార్వభౌమగా తెలుగు ప్రజల హృదయాలను ఆకట్టుకున్నారని పేర్కొన్నారు. ఆయన గంభీర మైనటువంటి వ్యక్తిత్వంతో, మంచి హాస్యము, చతురతతో కూడుకున్న నటనతో ప్రేక్షకుల హృదయాల్లో తనదంటూ ఒక స్థానాన్ని నిలుపు కున్నారని కొనియాడారు. తాను కేంద్ర మంత్రిగా ఉన్నప్పుడు కైకాల తనను కలిసి పలుమార్లు సినీ పరిశ్రమ సమస్యలపై, ప్రజా సమస్యలపై చర్చించే వారంటూ కైకాలతో ఉన్న సాన్నిహిత్యాన్ని దత్తాత్రేయ గుర్తు చేసుకున్నారు. కైకాల ఆత్మకు శాంతి చేకూరాలని ...ఆయన కుటుంబ సభ్యులకు మనోధైర్యాన్ని ప్రసాదించాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నట్లు బండారు దత్తాత్రేయ తెలిపారు.

## క్రీడారంగంలోనూ తెలంగాణ ముందంజ

### సింథటిక్ ట్రాక్, వాలీబాల్ కోర్టును ప్రారంభించిన మంత్రులు

కరీంనగర్,డిసెంబర్23: తెలంగాణ విద్యా, వైద్యంతో పాటు క్రీడా రంగంలోనూ ముందంజలో ఉందని రాష్ట్ర క్రీడల అభివృద్ధి, ఎక్సైజ్ శాఖ మంత్రి శ్రీనివాస్ గౌడ్ అన్నారు. క్రీడరంగానికి సిఎం కెసిఆర్ ప్రాధాన్యం ఇస్తున్నారని అన్నారు. శుక్రవారం కరీంనగర్ జిల్లా పర్యటనలో భాగంగా మంత్రి గంగుల కమలాకర్, ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు వినోద్



కుమార్ తో కలిసి పర్యటించారు. అంబేద్కర్ స్టేడియంలో సింథటిక్ ట్రాక్ తోపాటు స్మార్ట్ సిటీ నిధులతో నిర్మించిన వాలీబాల్ కోర్టును మంత్రులు ప్రారంభించారు. అనంతరం మానేరు రివర్ ఫ్రంట్ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రులు మాట్లాడుతూ క్రీడా పాఠశాల సమీపంలో స్టేడియం నిర్మాణానికి రూ. కోటి నిధులు మంజూరు చేస్తున్నట్లు వెల్లడించారు. జిల్లాకు ఒక మెడికల్ కళాశాలతో దేశ ప్రజలకు వైద్యం చేసే స్థాయికి తెలంగాణ ఎదిగింద న్నారు. రాష్ట్ర అభివృద్ధిపై పార్లమెంట్ లో విపక్ష ఎంపీలే ప్రశంసిసున్నారని చెప్పారు. కేసీఆర్ కు కరీంనగర్ జిల్లాపై ప్రత్యేకాభిమానం ఉందని వెల్లడించారు. కేబుల్ బ్రిడ్జి, మానేరు రివర్ ఫ్రంట్ తో కరీంనగర్‌కు పర్యాటక శోభ సంతరించుకుంటుందన్నారు. క్రీడల్లో రాణిసున్న క్రీడాకారులకు ప్రోత్సాహాన్ని అందిస్తామని, రాబోయే రోజుల్లో తెలంగాణ మరింత అభివృద్ధి చెందుతుందని తెలిపారు.

## పేదలందరికి ఇళ్లు నిర్మించాలి

కరీంనగర్,డిసెంబర్23(ప్రజామంటలు): టిఆర్ఎస్ ప్రభుత్వం ఇచ్చిన హామీల అమలుకు పోరాడుతామని,నేతలను నిలదీస్తామని సిపిఐ పార్టీ జిల్లా కార్యదర్శి ముడుపు ప్రభాకర్‌రెడ్డి అన్నారు. సిఎం కెసిఆర్ దత్తత గ్రామాల్లో పేదలకు నిర్మించినట్లుగానే రాష్ట్రంలో పేదలందరికి ఇళ్లు నిర్మించి ఇవ్వాలన్నారు. ఎక్కడా పెద్దగా ఇళ్ల నిర్మాణం లేదన్నారు. పార్టీ ప్రారంభం నుంచి ఇప్పటివరకు ప్రజలు, కార్మికుల పక్షాన నిలబడి వారి సంక్షేమం, బాగోగుల గురించి ఉద్యమాలు చేసిందన్నారు. ఈక్రమంలో నిజాం పాలనలో ఎంతోమంది పార్టీ కార్యకర్తలు ఆసువులు బాసారని గుర్తు చేశారు. కేంద్ర, రాష్ట్రప్రభుత్వాలు ప్రజాసంక్షేమాల్ని విస్మరించాయని ఆరోపించారు. ఇప్పటికైనా ప్రజలు, యువత పార్టీ చేసిన కృషి, ఘనతను గుర్తించి భారత కమ్యూనిస్టు పార్టీని ఆదరించాలని కోరారు.

## అన్ని వర్గాల
# సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం

**ఎమ్మెల్యే వొడితల సతీష్ కుమార్**

**హుస్నాబాద్ డిసెంబర్ 23 (ప్రజామంటలు):** దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా పండుగలను తెలంగాణ ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తుందని అన్నారు. ఎమ్మెల్యే



వొడితల సతీష్ కుమార్ గారు హుస్నాబాద్ లక్ష్మి గార్డెన్ లో కేక్ కట్ చేసి ముందస్తుగా క్రిస్టమస్ శుభా కాంక్షలు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో 7 మండలాల క్రిస్టియన్ లకు ప్రభుత్వం తరఫున కానుకలను అందచేశారు. క్రిష్టియన్ కమ్యూనిటీకి 5 ఎకరాలు భూమి కేటాయించి, క్రిష్టియన్ భవన నిర్మాణానికి ప్రభుత్వం తరఫున కృషి చేస్తాను అని తెలియ చేశారు. అన్ని వర్గాల సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం పని చేస్తుందని ఎస్సీ, ఎస్టీ మైనారిటీ గురుకుల పాఠశాలలను ఏర్పాటు చేసి చదువుకునేందుకు ప్రభుత్వం తరఫున ప్రతి విద్యార్థి పై లక్షా 25 వేల రూపాయలు సంవత్సరానికి ఖర్చు చేస్తుంది.

# పీవీకి భారతరత్న ప్రకటించాలి



**సికింద్రాబాద్ డిసెంబర్ 23 (ప్రజామంటలు):** మాజీ ప్రధాని, బహుబాష కోవిదుడు పీవీ నరసింహారావు వర్థంతి కార్యక్రమాలను హైదరాబాద్ లో పలుచోట్ల ఘనంగా నిర్వహించారు. పీవీ 18వ వర్ధంతి సందర్భంగా పీవీ మార్గ్ లోని పీవీ జ్ఞాన భూమి వద్ద నిర్వహించిన కార్యక్రమంలో జాతీయ ముదిరాజ్ సమాజ్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ పొట్లకాయల వెంకటేశ్వర్లు ఆయనకు ఘనంగా నివాళులు అర్పించారు. 17 బాషలు అనర్గళంగా మాట్లాడగలిగిన గొప్ప విద్యావేత్త, రాజనీతిజ్ఞుడు అని ఆయన కొనియాడారు. అనేక ఆర్థిక సంస్కరణలు చేపట్టి, దేశాన్ని ఆర్థికంగా బలోపేతం చేసిన పీవీ నరసింహారావు కు ఇప్పటికైన భారతరత్న ప్రకటించాలని డిమాండ్ చేశారు.

## ప్రభుత్వం స్వాధీన పరచుకోవడం
## నిలుపుదల చేయాలి

**తరిగొప్పుల డిసెంబర్ 23 (ప్రజామంటలు):** యాదవుల గొర్ల మేకల – పెంపకం దార్లకు సంబంధించిన సర్వే నం. 224 లో గల 100 ఎకరాల భూమిని ప్రభుత్వం స్వాధీన పరచుకోవడం నిలుపుదల కోరడం కొరకు తహసీల్దార్ రామారావు కు



వినతిపత్రం అందజేసి అనంతారం మాట్లాడుతూ.... సర్వే నం 224లో గల 100 ఎకరాల భూమిని జివొ నెం 1016 – 559 ప్రకారం మాకు కేటాయించిన భూమి గొర్ల మేకల పెంపకందార్ల కు గత 50 సంవత్సరముల నుండి మేము ఈ యొక్క భూమిలో మా జీవాలను మేపుకొంటూ జీవనం సాగిస్తున్నాము. ఇపుడు ఈ మొక్క భూమిని ప్రభుత్వం దౌర్జన్యంగా తీసుకోవడం మానుకొని గొర్ల మేకల పెంపకం దార్ల పొట్టకొట్టి రోడ్డున పడేసే ప్రయత్నం చేస్తుంది. కావున వెంటనే ఈ ఆలోచనను విరమించుకొని యాదవుల గోర్ల, మేకల పెంపకం దర్లను ఆదుకోవాలని మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరడమైనది. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు మంద చంద్రయ్య, బిజెపి మండల అధ్యక్షుడు ఆవుల శ్రీనివాస్, ఆవుల సీతయ్య, సుంకరి రాజు బుస్స రాజు, ఆవుల సంపత్, రాజయ్య, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## అయ్యప్ప స్వాములకు ముస్లిం నాయకుల భిక్ష
# స్వామియే శరణం అయ్యప్ప

**ధర్మపురి డిసెంబర్ 23 ( ప్రజామంటలు):** మత సామరస్యానికి ప్రతీకగా స్థానిక అయ్యప్పస్వామి దేవాలయంలో అయ్యప్ప స్వాములకు ముస్లిం నాయకులు



మహమ్మద్ జహంగీర్ (సెల్ పాయింట్ ) మరియు మహమ్మద్ షబ్బీర్ (పంక్షర్ షాప్ ) బిక్ష కార్యక్రమం ఏర్పాటు చేయటం జరిగింది. కార్యక్రమంలో అయ్యప్ప స్వాములు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## సర్వ మతాల
# సంక్షేమమే రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయం

**జడ్పీ చైర్ పర్సన్ దావ వసంత**

**జగిత్యాల 23 డిసెంబర్ (ప్రజామంటలు):** రాజారంపల్లె లో జరిగిన ధర్మపురి నియోజవర్గ స్థాయి క్రిస్మస్ వేడుకల్లో ముఖ్యఅతిథిగా పాల్గొన్న జిల్లా జడ్పీ చైర్పర్సన్ దావ వసంత సురేష్, కలెక్టర్ రవి నాయక్. అనంతరం కేక్ ను కట్ చేసి



శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... తెలంగాణలోని అన్ని సామాజిక వర్గాలకు సీఎం కేసీఆర్ సమన్యాయం చేస్తున్నారని ప్రతి ఒక్క మతాన్ని గౌరవిస్తున్నారు అని అన్నారు. సహనం, శాంతి, దయ వంటి ప్రేమ మార్గాలను చూపిన క్రీస్తు జీవితం అందరికీ ఆదర్శమన్నారు. ఆయన చూపిన బాటలో తోటివారి పట్ల ప్రేమతో జీవించాలని సూచించారు. సీఎం కేసీఆర్ రాష్ట్రంలో రెండు లక్షల మంది పేద క్రైస్తవులకు బట్టలు పంపిణీ చేస్తున్నారు అని అన్నారు. అందరూ సంతోషంగా క్రిస్మస్ వేడుకలు జరుపుకోవాలని శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డీసీఎంఎస్ చైర్మన్ శ్రీకాంత్ రెడ్డి, జెడ్పీటీసీ



సభ్యులు సుధారాణి, అరుణ, ఎంపీపీలు శోభా రాణి, చిట్టి బాబు, మాజీ ఏఎంసి ఛైర్మెన్ కిషన్ రెడ్డి, పార్టీ అధ్యక్షులు జగన్, రాజారాం పల్లె సర్పంచ్ శేఖర్, క్రిస్మస్ ఆర్గనైజింగ్ కమిటీ చైర్మన్ సుధాకర్, డిడబ్లుఓ డా. నరేశ్, నియోజకవర్గ పాస్టర్లు, క్రైస్తవ సోదరులు, ప్రజాప్రతినిధులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# వంగర ముద్దుబిడ్డ పాములపర్తి నరసింహారావు వర్ధంతి

**హుస్నాబాద్ 23 డిసెంబర్ (ప్రజామంటలు):** హుస్నాబాద్ నియోజకవర్గ కేంద్రంలో అంబేద్కర్ చౌరస్తాలో బహుభాషా కోవిదుడు దేశానికి ఎన్నో గొప్ప సంస్కరణలు తీసుకొచ్చిన నాయకుడు ఉమ్మడి కరీంనగర్ జిల్లా వాసి వంగర ముద్దుబిడ్డ పాములపర్తి నరసింహారావు వర్ధంతి కార్యక్రమాన్ని హుస్నాబాద్ కాంగ్రెస్ పార్టీ ఘనంగా నిర్వహించడం జరిగినది. టీపీసీసీ మెంబర్ కేడం లింగమూర్తి మాట్లాడుతూ.... రాజీవ్ గాంధీ మరణించిన తర్వాత పీవీ నరసింహారావు ప్రధానమంత్రి అయి దేశానికి ఎన్నో సంస్కరణలు తీసుకొచ్చి అలాగే తనకు వంగరలో ఉన్న 1500 ఎకరాల భూమిని భూసంస్కరణల చట్టంతో అట్టి భూమిని ఎస్సీ, ఎస్టీ, బీసీ కులాలకు పంచిన నాయకుడు నరసింహారావు దేశానికి పేద ప్రజల కోసం ఎన్నో సంస్కరణలు చేసిన గొప్ప నాయకుడు 14 భాషల్లో అనర్గళంగా మాట్లాడే నాయకుడు పీవీ నరసింహారావు ఈ రోజు జాతీయ రైతు దినోత్సవం కూడా జరుపుకోవడం అలాగే ఐదవ ప్రధానమంత్రి అయిన చౌదరి చరణ్ సింగ్ గారి జన్మదినం ఈరోజు ఆయన జన్మదినాన్ని పురస్కరించుకొని రైతుల కోసం ఎన్నో సేవలు చేసిన రైతు బాంధవుడు జమిందార్ వ్యవస్థను రద్దు చేసిన నాయకుడు చౌదరి చరణ్ సింగ్ అని ఆయన జన్మదినాన్ని రైతు దినోత్సవం గా జరుపుకోవడం జరుగుతుంది అని ఇట్టి కార్యక్రమంలో హుస్నాబాద్ సింగిల్ విండో చైర్మన్ బొలిశెట్టి శివయ్య, మాజీ ఎంపిటిసి హసన్, జిల్లా కార్యదర్శి మడప యాదవ రెడ్డి హుస్నాబాద్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బంక చందు, రాష్ట్ర ఉపాధ్యక్షురాలు మహిళ భువనగిరి రజిత, హుస్నాబాద్ మున్సిపల్ కౌన్సిలర్ వల్లపు రాజు,



భూక్య సరోజన, బీసీ సెల్ పోతుగంటి బాలయ్య, ఎస్టీసెల్ బిఖ్యా నాయక్, ఎస్సీ సెల్ గాజుల చంద్రయ్య, హుస్నాబాద్ కాంగ్రెస్ పార్టీ నాయకులు వెన్నరాజు, బురుగు కృష్ణస్వామి, తిరుపతిరెడ్డి, సంఘ కుమార్, హరిబాబు, పట్టణ యూత్ అధ్యక్షులు చెన్నవేని విద్యాసాగర్, యూత్ మండల అధ్యక్షులు పోషవేణి శ్రీశైలం, యూత్ జిల్లా బాధ్యులు జవహర్లాల్, ముడిక ప్రశాంత్, మేదరవేణి శ్రీకాంత్. బూరుగు సతీష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# బైక్ పై లిఫ్ట్ ఇస్తానని చెప్పి దోపిడి...

**నిందితుడి అరెస్ట్...**

**హుస్నాబాద్ 23 డిసెంబర్ (ప్రజామంటలు):** గత కొద్దీ రోజుల క్రితం హుస్నాబాద్ పట్టణానికి చెందిన యువతికి రాత్రి సమయంలో జిల్లెలగడ్డ గ్రామ శివారులో బైక్ పై లిఫ్ట్ ఇస్తానని చెప్పి, బైక్ ఎక్కించుకొని పోతారం (ఎస్) గ్రామ శివారులోకి తీసుకెళ్లి ఆమె పై దాడి చేసి,గాయపరిచి బ్యాగ్ మరియు మొబైల్ దోపిడీ చేసిన కేసులో నిందితుడైన ఇరుమళ్ల అనిల్ 25 సం. జంగపల్లి గ్రామం, గన్నేరువరం మండలం కరీంనగర్ జిల్లా వాసి. ప్రస్తుతం బాలాజీ నగర్ , కాప్రా, మేడ్చల్ లో ఉంటున్న ఆ వ్యక్తిని హుస్నాబాద్ సి.ఐ. ఏర్రల కిరణ్ అరెస్ట్ చేసి రిమాండ్ కి తరలించారు.

## విలక్షణ నటుడు నవరస నటసార్వభౌముడు
# సత్యనారాయణ మరణం

**శోకసంద్రంలో సినీ అభిమానులు**

**హైదరాబాద్ డిసెంబర్ 23 (ప్రజామంటలు బ్యూరో):** విభిన్న పాత్రల ద్వారా దాదాపు 60 ఏళ్ల పాటు తెలుగు సినీ రంగాన్ని ఏలిన కైకాల సత్యనారాయణ శుక్రవారం తెల్లవారుజామున హైదరాబాదులో స్వర్గవాసులయ్యారు. ఆయన మరణ వార్త తెలియగానే సినిమా అభిమానులు దిగ్భ్రాంతికి గురయ్యారు. సినీ అభిమానులు శోకసంద్రంలో మునిగిపోయారు. 1935లో జన్మించిన కైకాల సత్యనారాయణ స్వస్థలం కృష్ణాజిల్లా కౌతవరం. 1959లో ఆయన సినీ రంగ ప్రవేశం చేశారు. తొలినాళ్లలో ఎన్టీ రామారావు కు డూప్ గా నటించిన సత్యనారాయణ, ఆ తర్వాత అంచలంచలుగా ఎదిగి, విలన్ పాత్రలకు తర్వాత, క్యారెక్టర్ యాక్టర్ గా అన్నా, తండ్రి, తమ్ముడు, తాత లాంటి ఎన్నో క్యారెక్టర్ పాత్రలో జనాన్ని మెప్పించి. సినీ రంగంలో ఒక ప్రత్యేక స్థానాన్ని ఏర్పరచుకున్నారు. తన 60 ఏళ్ల సినీ రంగ ప్రస్థానంలో 770కి పైగా సినిమాల్లో నటించిన సత్యనారాయణ ఎక్కువగా విఠలాచార్య దశరత్వంలో నటించి మంచి పేరు తెచ్చుకున్నారు. దాదాపు 200 మంది దర్శకులతో ఆయన పనిచేశారు. సత్యనారాయణకు పంతొమ్మిది వందల 94 లో అవార్డు వచ్చింది. అలాగే 2011లో రఘుపతి వెంకయ్య అవార్డు లభించింది. 2017లో ఫిలింఫేర్ సినీ జీవిత సాఫల్య పురస్కారం లభించింది. ఆయన నటనకు గాను అభిమానులు కళాభిమానులు నవరస నటన సార్వభౌమ బిరుదుతో సన్మానించుకున్నారు. సత్యనారాయణ నటించడమే కాకుండా రమా ఫిలిమ్స్ పతాకం కింద సొంతగా కొదమసింహం లాంటి పలు చిత్రాలు నిర్మించారు. సత్యనారాయణకు ఇద్దరు కొడుకులు ఇద్దరు కూతుర్లు ఉన్నారు. సత్యనారాయణ మరణం పట్ల రాష్ట్ర మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు, రాష్ట్ర ఫైనాన్స్ కమీషన్ ఛైర్మన్ జి. రాజేశం గౌడ్, ఎంపి వడ్డిరాజు రవిచంద్ర సంతాపం వెలిబుచ్చుతూ ఆయన మరణం సినీ రంగానికి తీరని లోటు అని అన్నారు. ఇంకా నటుడు రవితేజ రామ్ చరణ్ దర్శకర రత్న రాఘవేంద్రరావు తదితరులు సంతాపం వెలిబుచ్చారు. సినిమా రంగమే కాకుండా ఎన్టీఆర్ కారణంగా ఎన్టీఆర్ తో ఉన్న సాన్నిహిత్యం కారణంగా తెలుగు పాట తెలుగుదేశం పార్టీ తరపున ఆయన రాజకీయ రంగ ప్రవేశం చేసి 1996లో మచిలీపట్నం స్థానం నుంచి టిడిపి తరఫున ఎంపీగా గెలుపొందారు. సత్యనారాయణ సినీ జీతంలో దాదాపు 100 చిత్రాలు ఎన్టీ రామారావు తో నటించారు. ఇంకా 28 పౌరాణిక చిత్రాలు పైగా జానపద చిత్రాలు పలు చారిత్రక చిత్రాలలో నటించి ఆయన తన నటనతో అందరినీ



మెప్పించారు. స్వర్గీయ ఎస్వీ రంగారావు తర్వాత అయినంత నటుడుగా సత్యనారాయణ పేరు తెచ్చుకున్నారు. ఆయన నటించిన చిత్రాలలో తాతా–మనవడు యమలీల యమగోల భైరవద్వీపం జ్యోతి ఘటోత్కచుడు సినిమాలు ప్రాచుర్యం పొందాయి ఇంకా అగ్గిపిడుగు అగ్గి బరాటా లాంటి చిత్రాలు సినిమా హాళ్లలో ప్రేక్షకులను రూతలూగించాయి. అన్ని ఆయన సినిమా నటనకు ఆయనకు ఉన్న ఆకర్షణకు కొన్ని ఉదాహరణలు మాత్రమే ఆయన మరణం పట్ల సినీరంగం మా అభిమానులు ఆవేదన వెలిబుచ్చుతున్నారు. సూపర్ స్టార్ కృష్ణ మరణం తాలూకు ఘాతం నుంచి ఇంకా సినీ పరిశ్రమ కొలుకోక ముందే విశ్వవిఖ్యాత నటుడు సత్యనారాయణ మరణించడం పట్ల అభిమానులు శోకసంద్రంలో మునిగిపోయారు.

## అంగన్వాడి కేంద్రాన్ని పరిశీలించిన
# మహిళా మోర్చా నాయకులు

**గుంతకల్లు డిసెంబర్ 23 (ప్రజామంటలు):** బిజెపి జాతీయ మహిళా మోర్చా వనతి శ్రీనివాసన్ ఆదేశాల మేరకు ఆంధ్రప్రదేశ్ మహిళా మోర్చా రాష్ట్ర అధ్యక్షురాలు



నిర్మల కిషోర్ సూచనల మేరకు ఆదర్శ అంగనవాడి కార్యక్రమంలో భాగంగా బిజెపి మహిళా మోర్చా ఆధ్వర్యంలో బిజెపి మహిళా మోర్చా రాష్ట్ర సోషల్ మీడియా కన్వీనర్ వనగొంది విజయలక్ష్మి మరియు మహిళా మోర్చా జిల్లా ఉపాధ్యక్షురాలు పద్మ కలిసి అంగనవాడి కేంద్రాలని తనిఖీ చేసి అంగనవాడి కేంద్రంలో కేంద్ర ప్రభుత్వం పిల్లలకు ఇచ్చే పౌష్టిక ఆహారాన్ని మరియు గర్భిణీ స్త్రీలకు ఇచ్చే పౌష్టికారాన్ని ఆహార పదార్థాల్ని పరిశీలించడం జరిగింది. అలాగే అక్కడ ఉన్నటువంటి గర్భిణీ స్త్రీలకు సీమంతం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించడం జరిగింది. దానికి అంగనవాడి టీచర్లు మరియు గర్భిణీ స్త్రీలు సంతోషించి ప్రధానమంత్రి నరేంద్ర మోడీ కి ధన్యవాదాలు తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిల్డింగ్ సెల్ జిల్లా కన్వీనర్ గుర్రం సూర్యనారాయణ కవిత తదితరులు పాల్గొన్నారు.




**జగిత్యాల డిఇఓ జగన్ మోహన్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసి, టీపీటీఎఫ్ అధికార మాసపత్రిక డిసెంబర్ 2023 ప్రతిని ఇస్తున్న టీపీటీఎఫ్ జగిత్యాల జిల్లా అధ్యక్షులు బోగ రమేష్.**



**జగిత్యాల పట్టణ ఖాజి పుర ప్రభుత్వ ఉన్నత పాఠశాల పూర్వ విద్యార్థిని ఉమాయున్ తహసీన్ ఇటీవలి ఎంసెట్ లో ఎంబీబీఎస్ సీటు సాధించిన సందర్భంగా ఉమాయున్ తహసేన్ ను సత్కరించిన జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్. పాల్గొన్న బిఆర్ఎస్ మైనార్టీ పార్టీ అధ్యక్షులు అబ్దుల్ ఖాదర్ ముజాహిద్, రియాజ్ ఖాన్, కో ఆప్షన్ శ్రీనివాస్, నతీమ్ సదర్ భారీ, ఉపాధ్యాయులు అబ్దుల్ లతీఫ్, నసీం, తదితరులు**



**జగిత్యాల శాతవాహన యు.పి.ఎస్. వాణి నగర్ పాఠశాలలో జరిగిన గణిత దినోత్సవం సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన గణిత సంబంధిత చార్టులతో విద్యార్థులు, గణిత ఉపాధ్యాయులు.**

# నూతన బజాజ్ పల్సర్ బైక్ విడుదల

**జగిత్యాల డిసెంబర్ 23 (ప్రజామంటలు):** జిల్లా కేంద్రంలోని బజాజ్ స్టాండర్డ్ షో రూమ్ లో నూతనంగా వచ్చిన బజాజ్ పి. 150–పల్సర్ బైక్ ను జగిత్యాల జిల్లా



ఐటీ , సైబర్ క్రైమ్ బ్రాంచ్ సర్కిల్ ఇన్స్పెక్టర్ సరిలాల్ విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బజాజ్ కంపనీ నుండి విడుదల అయిన బైక్ లకు భారతదేశ మార్కెట్ లో మంచి ఆదరణ ఉంటుంది మరియు యూత్ ను ఆకర్షించే విధంగా ఈ బైక్ యొక్క ఆకారం ఉందన్నారు, ఈ కార్యక్రమం లో స్టాండర్డ్ బజాజ్ బైక్ షో రూమ్ మేనేజర్ బొడిగే శ్రీధర్, బక్కసెట్టి సుమన్, బోల్లారపు రాజేష్, బొమ్మెన సతీష్, దూమాల విష్ణు తదితరులు పాల్గొన్నారు.

# సిటీలో క్రిస్మస్ ఫెస్టివల్ షాపింగ్ సందడి

**సికింద్రాబాద్ డిసెంబర్ 23 (ప్రజామంటలు):** క్రైస్తవుల పండుగ క్రిస్మస్ కు ఇక రెండు రోజులు మాత్రమే ఉండటంతో హైదరాబాద్ సిటీలో పలు షాపింగ్





మాల్లల్లో షాపింగ్ సందడి కనిపించింది. ఏడాదిలో వచ్చే పెద్ద పండుగ క్రిస్మస్ కావడంతో క్రైస్తవ సోదరులు ఉత్సాహంగా షాపింగ్ చేస్తున్నారు. క్రిస్మస్ ట్రీ లు, లైటింగ్ ఎలక్ట్రానిక్ పరికరాలు, క్రిస్మస్ తాత, మేరి మాత ఫొటోలు, బెల్స్ తో పాటు దుస్తులు, తదితర వస్తువులను కొనుగోలు చేస్తూ బీజీగా కనిపించారు. మరో వైపు సికింద్రాబాద్ లోని చారిత్రక చర్చిలు క్రిస్మస్ వేడుకలకు ముస్తాబవుతున్నాయి. ఇటీవలే సికింద్రాబాద్ లోని బైబిల్ హౌస్ పునర్నిర్మాణ పనులు పూర్తి చేసుకొని ప్రారంభం కాగా, క్రిస్మస్ వేడుకల ఏర్పాట్లు జరుగుతున్నాయి.

# మైనారిటీ లోన్ యూనిట్స్ పెంచాలి

**జనగామ డిసెంబర్ 23 (ప్రజామంటలు):** జనగామ జిల్లాలో మైనార్టీ లోన్ల యూనిట్లు పెంచాలని మైనార్టీ నాయకులు అదనపు కలెక్టర్ కు, మైనార్టీ వెల్ఫేర్



ఆఫీసర్ కు వినతిపత్రం అందజేశారు. ఇటీవల ఎకనామికల్ సపోర్ట్ క్రింద మైనారిటీలకు సంబంధించిన లోన్స్ ను ప్రభుత్వం విడుదల చేయగా ఎకనామికల్ సపోర్ట్ స్కీం లో మైనార్టీ లోన్లు జిల్లా వారిగా రూ. 1 లక్ష వి 14 యూనిట్లు, రూ. 2 లక్షలవి 6 యూనిట్లు జనగామ జిల్లాకు ప్రకటించగా,జనగామ జిల్లాలో నిరుపేద మైనార్టీలు ఎక్కువ కుటుంబాలు ఉన్నందున ఇట్టి యూనిట్లను పెంచాలని జనగామ జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో మైనార్టీ నాయకుల ఆధ్వర్యంలో మైనార్టీ వెల్ఫేర్ ఆఫీసర్ సయ్యద్ ఇస్మాయిల్ కి మరియు అదనపు కలెక్టర్ కి వినతిపత్రం అందించారు. ఈ కార్యక్రమంలో జామియా మజీద్ అధ్యక్షులు మసిఉర్ రెహమాన్, జాకీర్ పటేల్, మహమ్మద్ యాకుబ్ పాషా, మహమ్మద్ ఇస్మాయిల్, మహమ్మద్ అక్బర్, మహమ్మద్ గులాం, అన్వర్ పాష, యూసుఫ్ మైనార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

### రైతు ధర్నాలో

# సైదాపూర్ మండల ప్రజా ప్రతినిధులు

**సైదాపూర్ డిసెంబర్ 23 (ప్రజామంటలు):** కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న రైతు వ్యతిరేక విధానాలను నిరసిస్తూ కరీంనగర్ కలెక్టరేట్ ముందు టిఆర్ఎస్ పార్టీ




నిర్వహించిన ధర్నాలో మండల నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా బి ఆర్ ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు జీవీ రామకృష్ణారావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఎంపీపీ సారబుడ్ల ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ... ఇతర రాష్ట్రాలకు ఒక నీతి తెలంగాణ రాష్ట్రానికి ఒక నీతి అనే చందంగా కేంద్ర ప్రభుత్వ వ్యవహార శైలి ఉందని మండిపడ్డారు. ఆంధ్ర రాష్ట్రంలో చేపలను ఎండబెట్టేందుకు నిర్మించిన కల్లాలకు నిధులను మంజూరు చేస్తున్న కేంద్ర ప్రభుత్వం ,తెలంగాణ రాష్ట్రంలోని రైతులు పండించిన ధాన్యాన్ని ఆరబోసుకునేందుకు నిర్మించిన రైతు కల్లాలకు నిధులను ఇవ్వకపోవడం శోచనీయమన్నారు. ఇప్పటివరకు చెల్లించిన 151 కోట్ల నిధులను తిరిగి చెల్లించాలని సర్కులర్ ఇవ్వడం కేంద్ర ప్రభుత్వ దంద్వ వైఖరికి నిదర్శనం అన్నారు. ఇప్పటివరకు కల్లాలు నిర్మించుకున్న రైతులకు పూర్తిస్థాయిలో డబ్బులను విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు.



పీవీ వర్ధంతి సందర్భంగా నివాళులు అర్పించిన రాష్ట్ర ఫైనాన్స్ కమీషన్ చైర్మన్ జి. రాజేశం గౌడ్

# ఖమ్మం సభతో మంత్రుల బెంబేలు

### టీడీపీ చిగురుమామిడి మండల ప్రధాన కార్యదర్శి మహమ్మద్ షారుఖ్

**చిగురుమామిడి డిసెంబర్ 23 (ప్రజామంటలు):** టీడీపీ ప్రభుత్వ హయాంలో ఉమ్మడి రాష్ట్రం హైదరాబాద్ లో జరిగిన అభివృద్ధిని టీడీపీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు ప్రస్తావించారని సభలో ఏ ఒక్కరిని వ్యక్తిగతంగా గాని, ప్రభుత్వంపై విమర్శలు చేయలేదని మహమ్మద్ షారుఖ్ అన్నారు. ఖమ్మం జిల్లా కేంద్రంలో జరిగిన శంఖారావం సభకు ప్రజలంతా తరలిరావడం చూసి రాష్ట్ర మంత్రులకు గుండెల్లో వణుకు మొదలైంది అన్నారు. ఇక తమ పీఠాలకు ఎక్కడ ముప్పు వాటిల్లుతోందని వారంతా అభద్రతాభావంలో ఉండి చంద్రబాబుపై విమర్శలకు ముఠానాయకుల వారంతా విమర్శలకు దిగుతున్నారనిమంత్రులపై మండిపడ్డారు. ఇది ఆరంభం మాత్రమే అని రానున్న రోజుల్లో తెలంగాణ వ్యాప్తంగా బహిరంగ సభలు ఏర్పాటు చేసి పార్టీ పూర్వ వైభవాన్ని తీసుకొచ్చేందుకు కృషి చేస్తున్నారు అని అన్నారు. మంత్రి హరీష్ రావ్ ఎవరిది సవతిప్రేమో తెలంగాణ మొత్తం తెలుస్తుంది. మీకు మీ కుటుంబానికి అవసరం ఉన్నంతవరకు టిఆర్ఎస్ అవసరం తీరాక బిఆర్ఎస్ మీ కుటుంబానికి అవసరం ఉన్నంతవరకు దళితుడు సిఎం అవసరం తీరాక కేసిఆర్ సిఎం మీ కుటుంబానికి అవసరం ఉన్నంతవరకు టిఆర్ఎస్ ను కాంగ్రెస్లో వీలనం చేస్తా, అవసరం తీరాక కాంగ్రెస్ అంటే ఎవర్రా అంటావ్. మీ కుటుంబానికి అవసరం ఉన్నంతవరకు డబుల్ బెడ్రూం ఇడ్లు ఇస్తా అంటావ్, అవసరం తీరాక మేము చెప్పాలే అధ్యక్షా అంటావ్. మీ కుటుంబానికి అవసరం ఉన్నంతవరకు రెండు లక్షల ఉద్యోగాలు అంటావ్, అవసరం తీరాక గన్ని ఉద్యోగాలు ఎవరైనా ఇస్తారా అంటావ్. ఇలాంటి దానిని సవతి ప్రేమ అంటారు గానీ తెలుగువాడు ఏక్కడున్న తల ఎత్తుకొని ఉండాలి అని సైబరబాద్, ఔటర్ రింగ్ రోడ్,ఇంటర్నేషల్ విమానాశ్రయం, శిల్పకళావేదిక,స్టేడియంలు,పార్కులు,ఈ సేవ,చదువుకునే పిల్లలికి మధ్యాహ్న భోజనం,ఇంజినీరింగ్ కాలేజీలు ఇంకా ఇలా చెప్పుకొంటూ పోతే ఎన్నో ఎన్నెన్నో ఆయన పెంచిన చెట్ల నుండి



వస్తున్న పండ్లను తింటూ ఆయనని విమర్శిస్తే తెలుగుగడ్డ పై పుట్టిన ఎవ్వడు ఊరుకోరు జాగ్రత్త హరీష్ రావ్. ఒకేఒక్క మీటింగ్ కే ఇదంతా బిఆర్ఎస్ పార్టీకి సీఎం కేసీఆర్ తో పాటు మంత్రులకి లాగులు తడిచిపోయినట్లుందిగా అని అయన అన్నారు.

# కేంద్రం ఉద్యోగుల, పెన్షనర్ల వ్యతిరేకం

### టీ పెన్షనర్స్ కేంద్ర అధ్యక్షుడు గాజుల నర్సయ్య

**జగిత్యాల డిసెంబర్ 23( ప్రజామంటలు):** కేంద్ర ప్రభుత్వం ఉద్యోగుల,పెన్షనర్లపట్ల అనుసరిస్తున్న విధానాలపై తెలంగాణ పెన్షనర్స్ సెంట్రల్ అసోసియేషన్ కేంద్ర అధ్యక్షుడు గాజుల నర్సయ్య తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. శుక్రవారం తెలంగాణ పెన్షనర్స్ సెంట్రల్ అసోసియేషన్ జగిత్యాల జిల్లా శాఖ ఆధ్వర్యంలో నిర్వ హిస్తున్న జాతీయ పెన్షనర్స్ దినోత్సవ వారోత్సవాల ముగింపు కార్యక్రమం జిల్లా టీ ఎన్జీఓ భవన్ సమావేశ మందిరంలో శుక్రవారం జరిగింది. ముఖ్య అతిథితులుగా గాజుల నర్సయ్య, అంబుడ్స్ మెన్ జిల్లా అధికారి కృష్ణా రెడ్డి లు హాజరయ్యారు. ఈ సందర్భంగా తెలంగాణ పెన్షనర్స్ అసోసియేషన్ జగిత్యాల జిల్లా శాఖ ముద్రించిన 2023 డైరీలను, క్యాలెండర్లను, బ్యాగులను అసోసియేషన్ తరపున సభ్యులు అందరికీ ఉచితంగా గాజుల నర్సయ్య, జిల్లా అంబుడ్స్ మెన్ అధికారి కృష్ణారెడ్డిల చేతుల మీదుగా అందజేశారు. రాష్ట్ర కార్యవర్గానికి, వివిధ ఉమ్మడి జిల్లా కరీంనగర్ ,సిరిసిల్ల, పెద్దపల్లి, జిల్లాల అధ్యక్షులు, కార్యదర్శులను హరి ఆశోక్ కుమార్ ఘనంగా సన్మానించారు. అనంతరం గాజుల నర్సయ్య మాట్లాడుతూ.... సర్వీసులో ఉన్న ఉద్యోగులకు పాత పెన్షన్ పద్ధతి రద్దు చేసి కేంద్రం ప్రవేశ పెట్టి రాష్ట్రాలతో అమలు చేయిస్తున్న కొత్త పెన్షన్ ఉద్యోగుల పాలిట గొడ్డలి పెట్టన్నారు. అలాగే 30 ఏళ్ల కు పైగా ప్రజలకు,ప్రభుత్వంకు అహర్నిశలు సేవలందించిన పదవీ విరమణ చెందిన ప్రస్తుత పెన్షనర్స్ కు ప్రతి నెల గౌరవ భృతి గా ఇచ్చే పెన్షన్ పై ఆదాయపు పన్ను రద్దు చేయాలని కేంద్రాన్ని కోరుతూ గత 4 ఏళ్లుగా ప్రతి ఏటా ఢిల్లీ వెళ్లి జంతర్ మంతర్ వద్ద ధర్నా చేసినప్పటికీ ప్రధాన మంత్రి పట్టించుకోక పోవడం పట్ల ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్ మాట్లాడుతూ పెన్షనర్స్, ఉద్యోగులకు, ఉపాధ్యాయులకు, జర్నలిస్ట్ ల నగదు రహిత వైద్య సేవలకు జగిత్యాల జిల్లా కేంద్రంలో వెల్ నెస్ సెంటర్ ఏర్పాటుకు మా అసోసియేషన్ వినతి మేరకు ఆరోగ్య శాఖ మంత్రి హరీష్ రావును కోరిన జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ కు కృతజ్ఞతలు తెలిపారు. పెండింగ్ డి.ఏ. లు వెంటనే విడుదల



చేయాలని, ప్రతి నెల మొదటి తేదీనే పెన్షన్ డబ్బులు అందేలా చూడాలని, పలు పెన్షనర్స్ ప్రయోజన డిమాండ్లను పరిష్కరించాలని ప్రభుత్వంను కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి బొల్లం విజయ్, కోశాధికారి గౌరిశెట్టి విశ్వనాథం, సహ అధ్యక్షుడు పి.సి. హన్మంత రెడ్డి, కరీంనగర్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు కేశవ రెడ్డి, లింగయ్య, నాయకులు వి. ప్రకాష్, బోబ్బాటి కరుణ, సత్యనారాయణ, నారాయణ, స్వామి, దిండిగల విట్టల్, అశోక్ రావు, మనోహర్ రావు, బి. రాజేశ్వర్, పబ్బా శివానందం, రాజ్ మోహన్, ఎం.డి.యాకూబ్, గంగాధర్, గంగారెడ్డి, దేవేందర్ రావు, భీమయ్య, హన్మాండ్లు, విద్యాసాగర్, సైఫోద్దిన్, జిల్లా, డివిజన్, మండల యూనిట్ల ప్రతినిధులు పాల్గొన్నారు.

### ఉచిత మెగా వైద్య శిబిరానికి

# ప్రజల నుండి విశేష స్పందన

### గ్రామీణ ప్రాంతాల్లో వైద్య సేవలు అభినందనీయం

### ఎస్.ఐ. డి సుధాకర్

**చిగురుమామిడి డిసెంబర్ 23 (ప్రజామంటలు):** ప్రణిధి ఫౌండేషన్ నవాబుపేట ఆర్గనైజర్ పిల్లి తిరుపతి ఆధ్వర్యంలో శ్రీవెంకటేశ్వర హాస్పిటల్ డాక్టర్ సృజన్, మెడికవర్ హాస్పిటల్ డాక్టర్ గోవింద్ ప్రభాస్, రాఘవేంద్ర హాస్పిటల్ డాక్టర్ శరత్ కరీంనగర్, పిల్లల వైద్య నిపుణులు డాక్టర్ కె సప్తఋషి, శ్రీనివాస్ విజన్ సెంటర్, ఆరోగ్య శ్రీ బృందం వారి సహకారంతో నవాబుపేట గ్రామంలో ఉచిత మెగా వైద్య శిబిరాన్ని శుక్రవారం చిగురుమామిడి జడ్పీటీసీ గీకుర్ రవీందర్, ఎస్.ఐ. డి సుధాకర్, ఎంపీపీ కొత్త వినిత శ్రీనివాస్ రెడ్డి,సింగిల్ విండో చైర్మన్ జంగా వెంకటరమణ రెడ్డి అల్ ఇండియా అంబెద్కర్ సంఘం జిల్లా అధ్యక్షుడు సాంబరి కొమురయ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా ముఖ అతిథులుగా విచ్చేసిన జడ్పీటీసీ గీకుర్ రవీందర్,ఎసై డి సుధాకర్ లు మాట్లాడుతూ నవాబుపేట గ్రామంలో ఏర్పాటు చేసిన ప్రణధి ఫౌండేషన్ స్వచ్ఛంద సంస్థ సభ్యులను,వైద్య బృందాన్ని అభినందిస్తూ,గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు వైద్య సేవలు చేయడం అభినందనీయమని, ఇలాంటి వైద్య శిబిరాలను ప్రజలు వినియోగించుకోవాలని సూచించారు. ఈ వైద్య శిబిరంలో దాదాపు 500 మంది గ్రామ ప్రజలు,చిన్న పిల్లలకు ఉచిత వైద్య పరీక్షలు జరిపి మందుల పంపిణీ చేశారు. స్వచ్ఛందంగా వైద్య సేవలు అందించేందుకు ముందుకు వచ్చిన డాక్టర్ సృజన్, డాక్టర్ సప్తఋషి వైద్య బృందాన్ని సన్మానించారు. ఈ కార్యక్రమానికి సర్పంచ్ సుద్దాల ప్రవీణ్, ఉప సర్పంచ్ ఎనగందుల రాజయ్య, ఎంపీటీసీ మంకు స్వప్న, పంచాయితీ కార్యదర్శి శ్రీకాంత్, మాజి ఉప సర్పంచ్ మంకు శ్రీనివాస్ రెడ్డి ప్రణధి ఫౌండేషన్ ఆర్గనైజింగ్ సభ్యులు గూళ్ల రవి, దామ శ్రీనివాస్, బోయిని ప్రశాంత్, ఠాకూర్ దిలీప్ సింగ్, బొల్లి శ్రీనివాస్, బోయిని సంపత్, గూళ్ల వెంకటేశం, మల్లేశం, బోయిని విజయ్ కుమార్, ముదిరాజు






సంఘం సీనియర్ నాయకుడు కడారి రాయమల్లు, సొసైటీ చైర్మన్ గూళ్ల బాలయ్య, పిల్లి మల్లేశం, వీరయ్య, రవి, గూళ్ల కిష్టయ్య, ఎం.డి. షాభిద్దీన్, బోయిని వంశీకృష్ణ, గూళ్ల కనకయ్య, నూనె సత్తయ్య, గూళ్ల రాజు, నూనె తిరుపతి ,పిల్లి కొమురయ్య, బోయిని రాజయ్య, ఏడెల్లి మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

### తెరాస నాయకుడికి గుండెపోటు,

# పరామర్శించిన మంత్రి తలసాని

**సికింద్రాబాద్ డిసెంబర్ 23 (ప్రజామంటలు):** బన్సీలాల్ పేటకు చెందిన టీ.ఆర్.ఎస్ నాయకుడు పల్లె సుధాకర్ ను మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ పరామర్శించారు. సుధాకర్ స్వల్ప గుండెపోటుకు గురి కావడంతో కుటుంబ సభ్యులు గాంధీ హాస్పిటల్ కు తరలించారు. విషయం తెలుసుకున్న మంత్రి శుక్రవారం గాంధీ హాస్పిటల్ కు వెళ్ళి సుధాకర్ ను పరామర్శించారు. ప్రస్తుత ఆరోగ్య పరిస్థితి, అందుతున్న వైద్యం గురించి హాస్పిటల్ సూపరింటెండెంట్ రాజారావు ను అడిగి తెలుసుకున్నారు. మెరుగైన వైద్యం అందించాలని ఆదేశించారు.



### రిజిస్ట్రేషన్ నంబర్ లేకుండా

# వాహనం నడిపితే ఇకపై ఛీటింగ్ కేసులు

### వరంగల్ పోలీస్ కమిషనర్

**హన్మకొండ డిసెంబర్ 23( ప్రజామంటలు):** వరంగల్ పోలీస్ కమిషనర్ రంగనాథ్ ట్రాఫిక్ సంస్కరణ ల్లో భాగంగా ఇక వాహనాలపై నంబర్ లేకుండా వాహనం నడిపితే వాహనదారుడిపై ఛీటింగ్ కేసులను నమోదు చేయబడుతాయని వాహనదారులకు హెచ్చరించారు. ట్రైసిటీ పరిధిలో ట్రాఫిక్ నియంత్రణ, ట్రాఫిక్ నిబంధనలను అతిక్రమించే వాహనదారులకు హెచ్చరించారు.



ట్రైసిటీ పరిధిలో ట్రాఫిక్ నియంత్రణ, ట్రాఫిక్ నిబంధనలను అతిక్రమించే వాహనదారులను కట్టడి చేయడంతో పాటు చోరీ వాహనాలను గుర్తించడంలో భాగంగా వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో వచ్చే జనవరి మొదటి తారీఖు నుండి నంబర్ లేకుండా వాహనం నడిపే వాహనదారులపై ఛీటింగ్ కేసు నమోదు చేయబడుతుందని. అలాగే ట్రాఫిక్ నిబంధనలకు విరుద్ధంగా వాహనంపై ఫ్యాన్సీ రిజిస్ట్రేషన్ నంబర్ ప్లేట్ను ఏర్పాటు, ఉద్యేశపూర్వంగా వాహన రిజిస్ట్రేషన్ నంబర్ను మార్పు చేసిన, నంబర్లపై స్టిక్కర్లుగాని, నంబర్ ప్లేట్ కనిపించకుండా మాస్కులను తగిలించిన, నంబర్ ప్లేట్ను వంచిన వాహనదారులపై కూడా ఛీటింగ్ కేసులను నమోదు చేయబడుతాయని. ముఖ్యంగా వాహనాదారులు తమ వాహనాలకు రవాణా శాఖ రిజిస్ట్రేషన్ నంబర్ కేటాయించిన కూడా వాహనదారులు తమ వాహనాలపై రిజిస్ట్రేషన్ నంబర్ను ఏర్పాటు చేసుకోకుండా వాహనం నడిపిన అలాంటి వాహనదారులపై కూడా ఛీటింగ్ కేసులను నమోదు చేయబడుతాయని వరంగల్ పోలీస్ కమిషనర్ వెల్లడించారు.

### రిక్షా కార్మికుల ఇండ్ల స్థలాలు

# ఆక్రమణకు గురవుతున్నాయి

**జనగామ డిసెంబర్ 23 (ప్రజామంటలు):** జనగామ పట్టణంలోని బాణాపురం రైల్వే ట్రాక్ పక్కన మూడు ఎకరాల స్థలాన్ని రిక్షా కార్మికులకు గత 20 సంవత్సరాల క్రిందట మందికి ప్రభుత్వం పట్టాలు ఇచ్చారు. కానీ స్థలాలను చూపియకుండా మౌలిక వసతులు కల్పించకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించారు. ఆ క్రమంలో పక్కన ఉన్నటువంటి రైతులు సుమారుగా ఎకరం నర స్థలాన్ని కబ్జా చేశారు. ఈ సందర్భంగా సిపిఎం జనగామ



పట్టణ కమిటీ ఆధ్వర్యంలో రిక్షా కాలనీకి ఇచ్చిన భూమిని సిపిఎం జనగామ పట్టణ కమిటీ పార్టీ బృందం సందర్శించి జండాలు పాతింది. ఈ సందర్భంగా సిపిఎం జనగామ జిల్లా కార్యదర్శి మో కు కనక రెడ్డి పాల్గొని మాట్లాడుతూ.... ఆక్రమణకు గురవుతున్న రిక్షా కార్మికుల స్థలాన్ని ప్రభుత్వము కొలిపించి బౌండరీ ఏర్పాటు చేసి అక్కడనే మాడల్ కాలనీ నిర్మించి వారికి అందజేయాలని అన్నారు. లేనిపక్షంలో రిక్షా కార్మికులందరిని సమీకరించి సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో వారికి గుడిసెలు వేసి అండగా నిలుస్తామని వారు ప్రభుత్వానికి హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు బూడిది గోపి, జనగామ పట్టణ కార్యదర్శి జోగు ప్రకాష్, పట్టణ కమిటీ సభ్యులు బాల్న వెంకట మల్లయ్య, బొట్ల శ్రావణ్, పందిళ్ళ కళ్యాణి, పల్లెర్ల లలిత శాఖా కార్యదర్శులు చీర రజిత, తాళ్లపల్లి అనిత నాయకులు దూసరి నాగరాజు, పాము శ్రీకాంత్, భాషపాక విష్ణు, ఎండి మైవెల్లి, ఎండి పాషా, కళ్యాణ్ కుమార్ సాంబరాజు దుర్గాప్రసాద్ పాల్గొన్నారు.

### కవులు కళాకారుల ఐక్యవేదిక ఆధ్వర్యంలో

# కవి గంగం సిద్దారెడ్డి 9వ వర్ధంతి

**జనగామ డిసెంబర్ 23 (ప్రజామంటలు):** జనగామ జిల్లా కవులు కళాకారుల ఐక్యవేదిక అధ్వర్యంలో కవి గంగం సిద్దారెడ్డి 9వ వర్ధంతి శుక్రవారం జనగామ అంబేద్కర్ విగ్రహం వద్ద నివాళులు అర్పించి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు కవులు మాట్లాడుతూ.... కవి సామాజిక చైతన్యం కలిగించే పలు పాటలు సిద్దారెడ్డి రాశారన్నారు. 39



సంవత్సరాల సుదీర్ఘ కాలంలో ప్రభుత్వ ఉపాధ్యాయుడిగా ఎంతో మంది విద్యార్థులను ఉన్నతులుగా తీర్చిదిద్దిన మంచి తెలుగు మాస్టర్ సిద్దారెడ్డి అని అన్నారు. స్వచ్ఛమైన తెలుగును అచ్చమైన తెలుగుదనాన్ని నిత్యం పిల్లల మదిలో నింపాలని తాపత్రయం కలిగిన సిద్దారెడ్డి ఆనాటి సేవలు నేటి తరానికి అదర్శమని అన్నారు. ఈ కార్యక్రమంలో ఐక్యవేదిక కన్వీనర్ జి. కృష్ణ, కో కన్వీనర్ పెట్లోజు సోమేశ్వరాచారి, జరసం అధ్యక్షులు అయిలా సోమనర్సింహచారి, తెలంగాణ వికాస సమితి కార్యదర్శి నిమ్మ జయపాల్ రెడ్డి, శ్రీశ్రీ కళావేదిక అధ్యక్షులు లగిశెట్టి ప్రభాకర్, పొట్టబత్తిని భాస్కర్, చిలుమోజు సాయికిరణ్, చాపల మహేందర్, రాజుసంపత్, శ్రీనివాస్, అంకూస్ మియా, సత్యవర్దన్ రెడ్డి, విజయ్, రాజిరెడ్డి, హరిత, పాల్గొన్నారు.

### అనారోగ్యంతో మృతి చెందిన పాత్రికేయుడు ఆభిద్

### కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి

**జగిత్యాల డిసెంబర్ 23 (ప్రజామంటలు):** జిల్లా కేంద్రానికి చెందిన సహారా ఉర్దూ పత్రిక పాత్రికేయుడు ఇటీవల హాఫీజ్ ఆబిద్ అనారోగ్యం తోమృతి చెందగా ఆయన కుటుంబాన్ని శుక్రవారం పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి పరామర్శించి, ఓదార్చారు. పాత్రికేయ రంగంలో సుదీర్ఘ కాలం పనిచేసిన ఆబిద్ సేవలను గుర్తు చేశారు. నిరంతరం సమాజ హితం కోసం పని



చేస్తున్న పాత్రికేయులను ప్రభుత్వం ఆర్థికంగా ఆదుకోవాలి. ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి వెంట పిసిసి సభ్యులు నాగభూషణం, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కండ్లపల్లి దుర్గయ్య, కాంగ్రెస్ మైనారిటీ సెల్ జిల్లా అధ్యక్షుడు సిరాజొద్దిన్ మన్సూర్, పట్టణ అధ్యక్షుడు నేహాల్, చాంద్ పాషా ఉన్నారు.

## కైకాలలకు కళాంజలి

### గొప్ప నటుడిని కోల్పోయాం: రాజ్ కుమార్

**చిగురుమామిడి డిసెంబర్ 23 (ప్రజామంటలు):** నవరస నటసార్వభౌముడు కైకాల సత్యనారాయణ పరమపదించడం కళామ్మ తల్లికి కళాభిమానులకు తీరని లోటు అని చిగురుమామిడి కళాకారుల కమిటీ మండల అధ్యక్షుడు శ్రీరామోజు రాజకుమార్ అన్నారు ఆయన మాట్లాడుతూ..... చిన్ననాటి నుండి రంగస్థల నాటికల పైన మక్కువతో వివిధ పాత్రలలో అందరిని ఒప్పించి మెప్పించి శభాష్ అనిపించుకున్న ఆయన స్టేజి నాటకాల నుండి అడుగుపెట్టి వెండితెరలో మూడు తరాల కథలతో కథ నాయకులతో కథానాయకునిగా, ప్రతి నాయకునిగా, సహనాయకునిగా క్రోధ,మోద హాస్యాది నవరసాలను పలికించి తన విలక్షనమైన నటనతో ఎంతోమంది అభిమానులను సంపాదించుకున్న నట సార్వభౌముడు ఈ లోకాన్ని విడిచిపోవడం చాలా బాధాకర విషయం ఎన్ని తరాలు వచ్చిన అలాంటి గొప్ప కళాకారున్ని ఈ భారతావని చూడలేదు ఆ నవరస నటసర్వభూమునికి చిగురుమామిడి మండల కళాకారుల కమిటీ తరఫున ఘన నివాళులు అర్పిస్తున్నాం అన్నారు.



## నమ్మించి మోసం చేయడమే బీజేపీ నైజం

### ఎస్సీ వర్గీకరణను ఆమోదించకపోతే బీజేపీపై మాదిగల తిరుగుబాటు

**సికింద్రాబాద్ డిసెంబర్ 23 ( ప్రజామంటలు):** ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ బిల్లును ప్రస్తుత పార్లమెంట్ శీతాకాల సమావేశాల్లో కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టకపోవడాన్ని నిరసిస్తూ శుక్రవారం మహాజన సోషలిస్టు పార్టీ (ఎం.ఎస్.పీ) ఆధ్వర్యంలో హైదరాబాద్ కలెక్టరేట్ ఎదురుగా మహాధర్నా నిర్వహించారు.




ఎం.ఎస్.పీ హైదరాబాద్ జిల్లా కన్వీనర్ నలిమేల విజయరావు మాదిగ ఆధ్వర్యంలో జరిగిన ఈ మహాధర్నాను ఉద్దేశించి ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు గోవిందు నరేశ్ మాట్లాడుతూ.... బీజేపీ నాయకులు 1996 ఏడాదిలో శ్రీవెంకటేశ్వర స్వామి సాక్షిగా తిరుపతిలో జరిగిన సమావేశంలో ఎస్సీ వర్గీకరణకు మద్దతు తెలుపుతూ తీర్మాణం చేసిందని, అలాగే రాష్ట్ర విభజన తర్వాత శ్రీరాముడి సాక్షిగా భద్రాచలంలో కూడ తీర్మాణం చేశారని కాని సదరు తీర్మాణాలను అమలు చేయకుండా దేవుళ్ళను కూడ మోసం చేశారని విమర్శించారు. హిందూ దేవుళ్ళను కూడ మోసం చేసిన బీజేపీ నాయకులకు హిందూ పార్టీగా చెప్పుకునే నైతిక హక్కు లేదన్నారు. ఎస్సీ వర్గీకరణ చేయకపోతే బీజేపీ తెలంగాణలో అధికారంలో వచ్చే సంగతి పక్కన పెట్టి తెలంగాణలో భూస్థాపితం అవుతుందని హెచ్చరించారు. తక్షణమే ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పించాలని డిమాండ్ చేశారు. జనవరి 6 వ తేదీన బెంగుళూరులో ఎమ్మార్పీఎస్ జాతీయ మహాసభ నిర్వహిస్తున్నామని ఆ సభలో ఎమ్మార్పీఎస్ అధినేత మంద కృష్ణ మాదిగ భవిష్యత్తు ఉద్యమ కార్యాచరణ ప్రకటిస్తారని అన్నారు. ధర్నా కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్, ఎం.ఎస్.పీ. నాయకులు విజయ్ నలిమేల, వీ.ఎస్. రాజు, భూషిపాక గణేశ్, అరుణ్, శ్రీనివాస్, శేఖర్, మహేశ్, దప్పు మల్లికార్జున్, సత్యనారాయణ, శ్రీకృష్ణ, పవన్, బాలు, శివ, సీతారామ్, అంజి తదితరులు పాల్గొన్నారు.

## శానిటేషన్ సిబ్బందితో సమీక్ష సమావేశం

### డాక్టర్ బోగ శ్రావణి ప్రవీణ్

**జగిత్యాల డిసెంబర్ 23( ప్రజామంటలు):** మున్సిపల్ కార్యాలయ సమావేశ మందిరం యందు సానిటేషన్ సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించిన మున్సిపల్ చైర్ పర్సన్ డా. భోగ శ్రావణి ప్రవీణ్. చైర్పర్సన్ మాట్లాడుతూ.... పారిశుద్ధ్య సిబ్బంది జవాన్లు, పారిశుద్ధ్య పర్యవేక్షకుల సూచనలను పాటించి జగిత్యాల పట్టణంలోని అన్ని వార్డులలో 100% పారిశుద్ధ్యమును నిర్వహించుటకు కోరినారు. అదేవిదముగా గృహిణీల వద్ద నుండి తడి చెత్త, పొడి



చెత్త వేరు చేయించి స్వచ్ఛ వాహనములకు అందించేలా వారికి అవగాహన కల్పించి 100% తడి పొడి చెత్తగా వేరు చేసి డంపింగ్ యార్డు లోన డిఆర్ సిసి సెంటర్ కంపోస్ట్ యార్డుకు తరలించుటకు మరియు పట్టణమును పరిశు భ్రముగా ఉంచి పర్యావరణ రహిత వాతావరణమును ఏర్పాటు చేయుటకు కోరినారు. పారిశుధ్య కార్మికులకు చీపుర్లు, చేతి పనిముట్లు, యూనిఫార్మ్ సకాలంలో అందేవిధంగా ఏర్పాట్లు చేస్తూ, పారిశుధ్య పనులు చేయు వాహనాలను మానిటరింగ్ చేయుటకు ఒక టెక్నీషియన్ ను ఏర్పాటు చేసి వారి ద్వారా అన్ని వాహనాలను సమయానుకూలముగా నిర్వహించుటకు కోరినారు. పట్టణములో పారిశుద్ధ్యమునకు సంబందించిన ఫిర్యాదులు వచ్చినచో వెంట వెంటనే చర్యలు తెసుకోనుటకు తెలిపినారు. ఇట్టి దానిలో నిర్లక్ష్యము వహించిన యెడల సంబందితులపై చర్యలు తీసుకోవడము జరుగుతుందనీ అన్నారు. ఈ సమావేశములో కమిషనర్ బి.నరేష్, డిప్యూటి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ జె. రాజేశ్వర్, సానిటరీ ఇన్స్పెక్టర్ సి.హెచ్. బాల యెల్లం, ఇంచార్జి సానిటరీ ఇన్స్ పెక్టర్లు, ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ మరియు జవాన్లు పాల్గొన్నారు.

## నవరసాలు పండించిన సత్యనారాయణ

### ఎన్టీఆర్‌తో కలసి ఎన్నో సినిమాల్లో అద్భుత నటన

సీనియర్ నటుడు కైకాల సత్యనారాయణ తన 60ఏళ్ళ సినీ కెరీర్‌లో 777 సినిమాల్లో నటించారు. ఎన్నో వైవిధ్యమైన పాత్రలు పోషించారు. ఆయన పోషించని పాత్ర లేదు. అందుకే నవరసనటనా సార్వభౌముడిగా పేరు సంపాదించారు. ఇకపోతే ఆయన ఎక్కువగా సీనియర్ ఎన్టీఆర్‌తో వెండితెరను పంచుకున్నారు. మొదటి సినిమా 'సిపాయి కూతురు' తర్వాత కైకాలకు అవకాశాలు క్యూ కట్టాయి. ఇక రెండవ సినిమా 'కనక దుర్గ పూజా మహిమ' చేస్తున్నప్పుడే కైకాల.. సీనియర్ ఎన్‌టీఆర్ కంట పడ్డాడు. అచ్చం తనకు మల్లే దేహం ఉండటంతో ఎన్టీఆర్ తను నటిస్తున్న 'సహస్ర శిరచ్ఛేద అపూర్వ చింతామణి'లో కైకాలకు ఒక పాత్రనిచ్చారు. ఈ సినిమాలో కైకాల యువరాజు పాత్రలో నటించాడు. ఆయన నటనకు ముగ్ధుడైన సీనియర్ ఎన్టీఆర్.. తను డూప్‌గా నటించిన ప్రతీ సినిమాలో కైకాలనే పెట్టుకున్నారు. ఎన్టీఆర్‌తో కలిసి కైకాలా 101 చిత్రాల్లో నటించారు. ఓ నటుడు, ఓ క్యారెక్టర్ ఆర్టిస్ట్ కలిసి నటించిన అత్యధిక చిత్రాల రికార్డు దక్షిణాదిన వీరిదేనేమో. ఎన్టీఆర్ నటించలేని ఎన్నో సన్నివేశాలలో కైకాల నటించేవాడు. ఫైట్ సీన్‌లలో, పతాక సన్నివేశాల్లో నేరుగా సత్యనారాయణెళి ఎన్టీఆర్‌గా నటించిన సందర్భాలు ఉన్నాయి. తన కోసం ఇంత కష్టపడుతున్న సత్యనారాయణ.. నటుడిగానూ నిరూపించుకోవాలని ఎన్టీఆర్ తాపత్రయ పడేవారట. అలా ఎన్నో పౌరాణిక చిత్రాల్లో తన పాత్ర తర్వాత అంత ప్రాధాన్యం ఉన్న పాత్రలను సత్యనారాయణకు ఎన్టీఆర్ ఇప్పించేవారట. ఇక యమగోల సినిమాతో తొలిసారి యముడి వేషం కట్టిన కైకాల సత్యనారాయణను చూసి యముడంటే ఇలానే ఉండాలని ఎన్టీఆర్ అన్నారట. ఈ సినిమా అప్పట్లో పెద్ద సంచలనమే సృష్టించింది. తెలుగు దేశం పార్టీ వ్యవస్థాపక సభ్యుడిగా కైకాల.. ఎన్టీఆర్‌కు తోడుగా నిలిచాడు. కైకాలను ఎన్టీఆర్ ప్రత్యక్ష రాజకీయాల్లోకి ఎన్ని సార్లు ఆహ్వానించిన.. ఆయన పెద్దగా ఆసక్తి చూపించలేదు. ఆ తర్వాత కొన్ని ఏళ్ళకు చంద్రబాబు ఆహ్వానం మేరకు.. కైకాల 1996లో మచిలీపట్నం ఎంపీగా గెలిచి లోక్ సభకు వెళ్లారు .



## తమ్ముడూ అంటూ సంబోధించే వారు

### కైకాల మృతిపై చిరంజీవి ఎమోషనల్ పోస్ట్

నవరస నటసార్వ భౌముడు కైకాల సత్యనారాయణ మరణంతో టాలీవుడ్‌లో విషాద ఛాయలు అలుముకున్నాయి. ఆయన మరణం పట్ల పలువురు సినీ ప్రముఖులు సంతాపం ప్రకటిస్తున్నారు. తాజాగా మెగాస్టార్ చిరంజీవి కూడా సోషల్ మీడియా వేదికగా కైకాల సత్యనారాయణ మరణం పై ఎమోషనల్ అయ్యాడు. కైకాలతో చిరంజీవికి ఉన్న అనుబంధం గురించి అందరికీ తెలిసిందే. కైకాలతో తాను పంచుకున్న మధుర క్షణాల గురించి గతంలో చిరంజీవి సోషల్ మీడియా ద్వారా వెల్లడించారు. కైకాల ప్రతీ పుట్టినరోజు నాడు చిరంజీవి, సురేఖ దంపతులు ఆయన ఇంటికెళ్లి కేక్ కట్ చేయిస్తూ ఉంటారు. ఇక ఇప్పుడు ఆయన లేరనే వార్త చిరంజీవి తట్టుకోలేకపోతున్నాడు. కైకాలతో ఉన్న అనుబంధాన్ని గుర్తు చేసుకుంటూ ఓ భావోద్వేగ పూరితమైన లేఖను సోషల్ మీడియాలో పోస్ట్ చేశాడు. 'తెలుగు సినీ కళామతల్లి ముద్దుబిడ్డ, నవరస నటనా సార్వభౌముడు శ్రీ కైకాల సత్యన్నారాయణ గారు మృతి చెందడం నన్ను కలచివేస్తోంది. శ్రీ కైకాల సత్యన్నారాయణ గారు తెలుగు సినీ రంగానికే కాదు.. భారత సినీ రంగానికి గర్వకారణమైన అత్యంత ప్రతిభావంతుడైన నటులు. శ్రీ సత్యన్నారాయణ గారు పోషించినటువంటి వైవిధ్యమైన పాత్రలు బహూశా భారతదేశంలో వేరొక నటుడు పోషించి ఉండరు. శ్రీ కైకాల సత్యన్నారాయణ గారితో కలిసి నేను ఎన్నో చిత్రాల్లో నటించాను. ఆ సందర్భంగా ఆయన నటనా వైదుష్యాన్ని, వ్యక్తిత్వాన్ని దగ్గర నుండి పరిశీలించే అవకాశం నాకు కలిగింది. గొప్ప స్పాంటేనియిటీ ఉన్న అరుదైన నటులు ఆయన. డైలాగ్ డెలివరీలో ఆయనది ప్రత్యేక పంథా. స్వచ్ఛమైన స్ఫటికం లాంటి మనిషి నిష్కల్మషమైన మనసున్న మనిషి. ఎటువంటి అరమరికలు లేకుండా ఉన్నది ఉన్నట్లు మాట్లాడే స్వభావం కలవారు. నన్ను 'తమ్ముడూ' అంటూ తోడబుట్టినవాడిలా ఆదరించారు. మా మధ్య అనుబంధం, ఆత్మీయత అంతకంతకూ బలపడుతూ వచ్చాయి. ఆయనతో నాకు ఎన్నో మధురమైన జ్ఞాపకాలు ఉన్నాయి. ఆనందకరమైన సంఘట నలు ఎన్నో ఉన్నాయి. నటన, రుచికరమైన భోజనం రెండూ శ్రీ కైకాల సత్యన్నారాయణ గారికి ప్రాణం. నా శ్రీమతి సురేఖ చేతివంటను ఎంతో ఇష్టపడేవారు. క్రిందటేడాది, ఈ యేడాది ఆయన జన్మదినం సందర్భంగా ఆయన స్వగృ హానికి వెళ్లి శుభాకాంక్షలు తెలియజేయడం నాకు మిగిలిన సంతృప్తి. ఆ సందర్భంగా సత్యన్నారాయణ గారు సురేఖతో 'అమ్మా ఉప్పు చేప వండి పంపించు' అని అన్నప్పుడు 'మీరు త్వరగా కోలుకోండి.. ఉప్పు చేపతో మంచి భోజనం చేద్దాం' అని అన్నాము. ఆ క్షణాన ఆయన చిన్న పిల్లాడిలా ఎంతో సంతోష పడిపోయారు. శ్రీ కైకాల సత్యన్నారాయణ గొప్ప సినీ సంపదను అందరికీ అందించి వెళ్లిపోయారు. ఆయనకు ఆత్మకు శాంతి కలగాలని భగవంతుణ్ణి కోరుకుంటూ.. ఆయన కుటుంబ సభ్యులకు నా ప్రగాఢ సానుభూతిని, సంతాపాన్ని తెలియజేస్తున్నాను' అంటూ చిరంజీవి ఎమోషనల్ పోస్ట్ వేశాడు.



## జంజీర్ ప్రాణ్ పాత్రకు ప్రాణం పోసిన సత్యనారాయణ

స్నేహమేరా జీవితం.. స్నేహమేరా శాశ్వతం.. ఈ పాట వినని సినీ అభిమాని ఉండరు. సీనియర్ ఎన్టీఆర్ నటించిన నిప్పులాంటి మనిషి చిత్రంలోనిది ఈ సాంగ్. స్నేహితుల మధ్య ఉండే బంధాన్ని గొప్పగా చెప్పిన చిత్రం అది. అయితే ఆ ఫిల్మ్‌లో కైకాల సత్యనారాయణ కీలక పాత్ర పోషించాడు. ఎన్టీఆర్‌కు మిత్రుడిగా చేశాడు. ఇక స్నేహమేరా జీవితం.. స్నేహమేరా శాశ్వతం సాంగ్ ఆ సినిమాకే హైలైటె?. ఆ పాటలో కైకాల నటనా కౌశలం మరో అద్భుతం. స్నేహ గీతానికి సత్యనారాయణ తన డ్యాన్స్ శైలితో వన్నెతెచ్చారు. టాలీవుడ్‌లో ఆ నాటి రోజుల్లో ఇదో చార్ట్‌బస్టర్. అమితాబ్ నటించిన హిందీ సూపర్‌హిట్ ఫిల్మ్ జంజీర్ ఆధారంగా నిప్పులాంటి మనిషి సినిమాను తీశారు. నిజానికి అమితాబ్ నటించిన చాలా చిత్రాలను సీనియర్ ఎన్టీఆర్ రీమేక్ చేశారు. కానీ ఈ ఫిల్మ్‌లో ఉన్న స్నేహమేరా జీవితం సాంగ్ ఎవర్‌గ్రీన్. ఎంతో ఉత్సాహాన్ని నింపే ఈ సాంగ్‌లో సత్యనారాయణ తన యాక్టింగ్‌తో విమర్శలను కూడా ఆకట్టుకున్నారు. సీనారే అందించిన అద్భుత సాహిత్యాన్ని.. తన హావభావాలతో కైకాల స్క్రీన్ ముందు ప్రదర్శించిన తీరు అనిర్వచనీయం. పఠాన్ గెటప్‌లో సత్యనారాయణ .. ఓరిజనల్ సాంగ్‌కు తీసిపోని రీతిలో నటించారు. జంజీర్‌లో ఈ పాత్రను మెగా విలన్ ప్రాణ్ పోషించాడు. ప్రాణ్‌కు ధీటైన రీతిలో.. నిజానికి అంతకన్నా మెరుగై రీతిలో కైకాల నటించారు. ఆ ఖవాలీ సాంగ్ వీడియోను మీరూ ఎంజాయ్ చేయండి..






## క్రేజీ లవ్ స్టోరీ 18 పేజెస్

### కార్తికేయ హీరో నిఖిల్

అడ్వెంచరస్ మూవీ 'కార్తికేయ2'తో ప్యాన్ ఇండియా హిట్ అందుకున్న నిఖిల్.. '18 పేజెస్' లాంటి పూర్తిస్థాయి ప్రేమకథా చిత్రంతో ప్రేక్షకుల ముందుకొస్తున్నాడు. పల్నాటి సూర్య ప్రతాప్ దర్శకత్వంలో బన్నీ వాసు నిర్మించిన ఈ చిత్రం రిలీజ్ అవుతోన్న సందర్భంగా నిఖిల్ అనేక విషయాలు పంచుకున్నారు. 18 పేజెస్ లాంటి వెరైటీ సినిమాలో నటించడం కెరీర్‌లో ఇదే ఫస్ట్ టైమ్. ఇదొక క్రేజీ లవ్‌స్టోరీ. లవ్‌తో పాటు థ్రిల్, ఫ్యామిలీ ఎమోషన్స్ కూడా ఉంటాయి. అమ్మాయిలను ఎలా రెస్పెక్ట్ చేయాలో యూత్‌కి మంచి మెసేజ్ కూడా ఇచ్చారు. కథ సింపుల్‌గా ఉన్నా, ట్విస్టులు చాలా డిఫరెంట్‌గా ఉంటాయి. క్లైమాక్స్ ఎవరూ గెస్ చేయని విధంగా ఉంటుంది. సుకుమార్ గారి కథలో నటించడం హ్యాపీ. ఆయన మార్క్ కచ్చితంగా కనిపిస్తుంది. నందిని పాత్రలో అనుపమ బెస్ట్ ఇచ్చింది. మేమిద్దరం బెస్ట్ పెయిర్‌గా పేరు తెచ్చుకుంటాం. ఆమెతో వర్క్ చేయడం హ్యాపీగా ఉంటుంది. 'కార్తికేయ2' సక్సెస్ తర్వాత కొన్ని సీన్స్ ఇంప్రవైజ్ చేయడానికి రీ షూట్ చేశాం. ఇతర భాషల్లో డబ్బింగ్‌కి ఎ÷-లాన్ చేయలేదు. తెలుగులో మాత్రమే రిలీజ్ చేస్తున్నాం. యూత్, ఫ్యామిలీ ఆడియెన్స్ టా÷-గ్గ÷ట్‌గా వస్తున్నాం. సినిమాపై ఫుల్ కాన్ఫిడెంట్‌గా ఉన్నా. ఇక కొత్త సినిమాల సెలెక్షన్‌లో ఆచితూచి అడుగులేస్తున్నా. ప్రస్తుతం 'స్పై' అనే ప్యాన్ ఇండియా చిత్రంలో నటిస్తున్నాను. 'కార్తికేయ3' వచ్చే ఏడాది చివర్లో మొదలవుతుంది.



## కైకాల మృతికి సినీ ప్రముఖుల సంతాపం

### అజాత శత్రువుగా అభివర్ణించిన దర్శకేంద్రుడు

గతకొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న సీనియర్ నటుడు కైకాల సత్యనారాయణ కన్నుమూశారు. ఆయన శుక్రవారం ఉదయం హైదరాబాద్ ఫిలింనగర్‌లోని తన నివాసంలో తుదిశ్వాస విడిచారు. ఈనేపథ్యంలో ఆయన పార్థివ దేహానికి పలువురు ప్రముఖులు నివాళులర్పించారు. దర్శకేంద్రుడు కే రాఘవేంద్రరావు, నటులు మాదాల రంగారావు, బెనర్జీ




పుష్పాంజలి ఘటించారు. నటులు బాలకృష్ణ, నందమూరి కల్యాణ్‌రామ్, నిర్మాత అల్లు అరవింద్ సంతాపం తెలిపారు. కైకాలతో తమకున్న అనుబంధాన్ని గుర్తుచేసుకున్నారు. ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆహార్యం, అభినయం, ఆంగికాల కలబోత.. కైకాల నటన అని సీనియర్ హీరో బాలకృష్ణ అన్నారు. బహుముఖ ప్రజ్ఞాశాలి కైకాల మృతి చిత్రపరిశ్రమకు తీరని లోటన్నారు. ఎన్టీఆర్‌తో కలిసి పలు చిత్రాల్లో ఆయన అభినయం ఎన్నటికీ మరువలేమని తెలిపారు. ఆయన కుటుంబ సభ్యులకు సానుభూతి వ్యక్తంచేశారు. కైకాల మృతి సినీరంగానికి తీరని లోటని ఏపీ మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. ఎన్టీఆర్, సత్యనారాయణ మధ్య అన్నదమ్ముల అనుబంధం ఉండేదని చెప్పారు. ల్గ÷కాల సత్యనారాణ మృతి సినీ పరిశ్రమకు తీరని లోటని ప్రముఖ దర్శకుడు రాఘవేంద్ర రావు అన్నారు. ఆయన నటించిన పాత్రలు లేవన్నారు. భావోద్వేగ పాత్రల్లో నటిస్తే కన్నీళ్లు తెప్పించేవారని గుర్తుచేసుకున్నారు. ఏనాడూ వివాదాల జోలికి వెళ్లకుండా అందరితో స్నేహంగా ఉండేవారని చెప్పారు. ఆయన అజాత శత్రువని కొనియాడారు. సత్యనారాయణ అకాల మరణవార్త తనను కలచివేసిందని హీరో రామ్‌చరణ్ అన్నారు. సినీ పరిశ్రమకు ఆయన అందించిన సేవలు ఎప్పటికీ గుర్తుండిపోతాయని చెప్పారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని కోరుకుంటున్నానని వెల్లడించారు. తెలుగు సినీ పరిశ్రమలో తాను అభిమానించే నటుల్లో ఒకరు కైకాల సత్యనారాయణ అని హీరో నాని అన్నారు. ఆయన మరణం తన హృదయాన్ని ముక్కలు చేసిందన్నారు. మన ఇంట్లో మనషిలా అందరితో కలిసిపోయేవారని చెప్పారు. సినిమాల్లో ఆయన నటన అద్భుతమన్నారు. ఆయన కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.



## రవితేజ ధమాకా విడుదల

రవితేజ... ఇప్పుడు 'ధమాకా'తో వస్తున్నాడు. త్రినాథరావు నక్కిన దర్శకత్వంలో పీపుల్ మీడియా ఫ్యాక్టరీ, రాజా ది గ్రేట్ తర్వాత చేస్తున్న కంప్లీట్ అవుట్ అండ్ అవుట్ ఎంటర్ టైనర్ ఇదని రవితేజ అన్నారు. ప్రేక్షకులు బాగా ఎంజాయ్ చేస్తారు. ప్రసన్న కుమార్ కథతో పాటు డైలాగ్స్ అద్భుతంగా రాశాడు. త్రినాథరావుతో వర్క్ చేయడం అందరికీ కంఫర్ట్‌బుల్‌గా వుంటుంది. ప్రసన్న, త్రినాథరావు కాంబో చక్కగా కుదిరింది. వాళ్ళ కాంబినేషన్‌లో వచ్చిన అన్ని సినిమాలు వర్కవుట్ అయ్యాయి. శ్రీలీలలో గ్లామర్, యాక్టింగ్ టాలెంట్‌తోపాటు డ్యాన్స్, వాయిస్, ఎనర్జీ లాంటివన్నీ వున్నాయి. పైగా తెలుగు చక్కగా మాట్లాడుతుంది. తక్కువ టైమ్‌లో స్టార్ హీరోయిన్ అవుతుంది. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ నిర్మాతలు పాజిటివ్‌గా వుంటారు. వ్యక్తిగతంగా కూడా నాకు చాలా ఇష్టం. అలాంటి వారికి విజయాలు వస్తే చాలా మందికి ఉపాధి కలుగుతుంది. వారితో ఎన్నిసార్లయినా పని చేస్తాను. భీమ్స్ సిసిరోలియో 'ధమాకా' ఆల్బమ్‌ను ఇరగదీశాడు. తను చాలా మంచి ట్యూన్ మేకర్ కూడా. పాటలకు ఇప్పటికే మంచి రెస్పాన్స్ వచ్చింది.గ÷నైల్‌గా ఇది 'రౌడీ అల్లుడు' లాంటి ఎంటర్‌టైనర్. 'వాల్తేరు వీరయ్య'లో పవర్‌ఫుల్ క్యారెక్టర్ చేస్తున్నా. చిరంజీవి గారంటే నాకు చాలా ఇష్టం. అన్నయ్యతో సినిమా చేయడం గొప్ప అనుభవం. కథ, క్యారెక్టర్ అద్భుతంగా కుదిరాయి. ప్రస్తుతం 'టైగర్ నాగేశ్వర రావు' చేస్తున్నా . నిర్మాతగా మా బ్యానర్ లో వచ్చే సినిమాలు గురించి త్వరలో చెబుతా. నేను జీవితంలో ప్రతి క్షణాన్ని ఎంజాయ్ చేస్తాను. షూటింగ్ అంటే పండగ నాకు. నాకు ఏ రోజూ బోర్ కొట్టదు. బోర్ అనే పదం నా డిక్షనరీ లో లేదు.



PRINTED AND PUBLISHED BY V.NARSINGAM, ON BEHALF OF CH.V. PRABHAKAR RAO AND PRINTED AT SRI SHARADHA OFFSET PRINTERS. H.NO.9-14/8/3, BUGGARAM VILLAGE AND MANDAL, BUGGARAM GRAMAPANCHAYATH- 505454, JAGTIAL DISTRICT, TELANGANA STATE.. PUBLISHED AT 6-6-206,PADMA NAGAR, JAGTIAL - 505327, JAGTIAL DISTRICT, TELANGANA STATE.
EDITOR : CH V. PRABHAKAR RAO, RNI T.C. TELTEL/2021/81092.
PHONE : 9391533339 EMAIL: prajamantalu@gmail.com